# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 86 | బుధవారం 26-03-2025 | పేజీలు : 12 | వెల-6


## వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్



గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు

వంశీ బెయిల్ పిటిషన్ పై నేడు సీఐడీ కోర్టులో వాదనలు

తీర్పు ఎల్లుండికి వాయిదా వేసిన న్యాయస్థానం

2లో

## పదవులు రాకుంటే అసంతృప్తి సహజమే



తానూ అసంతృప్తితోనే ఉన్నానన్న జీవన్ రెడ్డి

మంత్రివర్గ విస్తరణకు అధిష్టా'నం పచ్చజెండా

ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డి వ్యాఖ్యలకు పాధాన్యత

2లో

## ట్యాంక్‌బండ్ నీరా కేఫ్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



పర్యాటక శాఖ నుంచి రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు బదిలీ సీఎంకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, టీపీసీసీ కల్లుగీత విభాగం అధ్యక్షుడు నాగరాజు గౌడ్ థ్యాంక్స్

2లో







# మాట ఇచ్చినట్టే మంచి పాలన

- విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం: సీఎం
- ఏప్రిల్ తొలి వారంలో మెగా డీఎస్సీ
- 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం
- ఉద్యోగులకు గత ప్రభుత్వ బకాయి రూ.7,230 కోట్లు చెల్లించాం
- ప్రతి అధికారీ బాధ్యతగా, గౌరవభావంతో పథకాలు అందించాలి
- వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్..15 వృద్ధితోనే స్వరా?ంధ్ర-2047
- తాగునీటి సమస్య తలెత్తరాదు.. 20 వేల కి.మీ. గుంతల పూడ్చివేత
- గంజాయి, రౌడీయిజం కట్టడికి ఎస్పీలతో సమన్వయం
- కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

2లో

ధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలోపెట్టి, పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తొమ్మిది నెలలుగా మంచి పాలన అందిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల అవుతుందని తెలిపారు. మంగళవారం సచివాలయంలో జరిగిన మూడో విడత కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. “గత ప్రభుత్వం విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లింది. జరిగిన నష్టాన్ని అధిగమించి రాష్ట్రం అభివ ృద్ధి చెందేలా, ప్రజలకు సంక్షేమం అందించేలా చిత్తశుద్ధితో పనిచేయండి.” అని కలెక్టర్లకు ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో ప్రజల కోసం, జిల్లా కోసం ఏం చేయాలనేది కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలని నిర్దేశించారు. “ప్రజలపై మీ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. మీ పనితీరుతో వచ్చే ఫలితాలు వారిపై శాశ్వత ముద్ర వేస్తాయి.” అని కలెక్టర్లను ఉద్దేశించి సీఎం అన్నారు. 26 జిల్లాల కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని తెలిపారు. అన్నిశాఖల తీరుతెన్నులను ఈ సదస్సు తొలిరోజు ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే..

### ప్రతి పనినీ సమీక్షిస్తున్నాం

“సంక్షేమ ఫలాలు సక్రమంగా ప్రజలకు అందాలి. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమమూ చివరిస్థాయి వరకు చేరాలి. ప్రతి అధికారీ బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజలే ఫస్ట్ విధానంతో ముందుకెళ్లాలి. మీరు చేసే ప్రతిపనినీ సమీక్షిస్తున్నాం. పౌరులకు అందించే 22

## ఐటీ, అడ్వాన్స్డ్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధికి

# సిస్కోతో ఒప్పందం

- మంత్రి నారా లోకేశ్ సమక్షంలో సిస్కో-ఏపీఎస్ఎస్ డీసీ ఎంఓయూ
- ఈ ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ
- విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ వంటి రంగాలలో కోర్సులు



రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య (డిగ్రీ, ఇంజనీరింగ్), వ ృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటీ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటీ సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తుంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివ ృద్ధి, వ ృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఈ ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివ ృద్ధికి సిస్కో శిక్షణ అందించనుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో %చీవీూాఘ్మి% పోర్టల్ ద్వారా స్వీయ-అభ్యసన, బోధకుల నేత ృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది. విద్యార్థులకు ఆయా సంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాలను డిజైన్ చేస్తారు. మారుతున్న సాంకేతికలకు అనుగుణంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివ ృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి.



# అవినీతికి 'సహకారం'

2లో

## గోకవరం పీఏసీఎస్‌లో రూ.కోటి గోల్‌మాల్

- రైతులు చెల్లించిన రుణాలు హాంఫట్
- పేర్ని నాని ముఖ్య అనుచరుడు, ఓ సీఈవో అక్రమాలు
- రైతుల ఆగ్రహం.. 51 విచారణ జరపాలని డిమాండ్
- విషయం బయటపెట్టిన సూపర్‌వైజర్‌పై దాడికి యత్నం
- చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు
- విచారణ జరపకుండా పోలీసుల జాప్యం

# ఉగాదికి కొత్త మంత్రులు!

- పండుగ రోజు ప్రమాణ స్వీకారం!.. నలుగురు లేదా ఐదుగురికి అవకాశం
- ఎస్సీ, బీసీ, రెడ్డి, మైనారిటీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి క్యాబినెట్ విస్తరణలో చోటు
- రాజగోపాల్‌రెడ్డికి స్థానంపై తర్జన భర్జన
- బీసీల్లో తెరపైకి మున్నూరుకాపు సామాజికవర్గం
- ఎస్సీల్లో వివేక్ వెంకటస్వామికే అవకాశం
- మైనారిటీల్లో ఎమ్మెల్సీ ఆమెర్ అలీఖాన్‌కు చాన్స్!
- ఒకట్రెండు రోజుల్లో స్పష్టత ఇవ్వనున్న అధిష్టా'నం
- నాకు చాన్స్ వస్తుందనుకుంటున్నా: రాజగోపాల్



2లో

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం దగ్గర పడింది. ఉగాది పండుగ రోజున.. కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విస్తరణలోనూ పూర్తిస్థాయి మంత్రిమండలి ఏర్పడే అవకాశం లేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం క్యాబినెట్‌లో ముఖ్యమంత్రి సహా 12 మంది ఉన్న విషయం తెలిసిందే. పూర్తిస్థాయి క్యాబినెట్లోకి మరో ఆరుగురిని తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. అయితే సామాజిక, ఇతర అంశాలను

# మాట ఇచ్చినట్టే మంచి పాలన

సేవల పై అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ ప్రభుత్వం మా కోసమే పని చేస్తోందన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలి.”

అభివృద్ధి, సంక్షేమంతోనే సంతోషం

“16,347 టీచర్ పోస్టుల భర్తీ ఫైలుపైనే మొదటి సంతకం చేశాం. ఏప్రిల్ మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పగడ్బందీగా నిర్వహించాలి. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియామకాలు పూర్తవ్వాలి. గతంలో రాష్ట్రంలో 1.5 లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. స్వరా?ంధ్ర 2047 డాక్యుమెంట్‌లో 10 సూత్రాలు రూపొందించాం. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయం వరకు ప్రణాళికలు ఉండాల్సిందే. ప్రజలు సంతోషంగా ఉండాలంటే సంక్షేమ కార్యక్రమాల అమలు తప్పనిసరి. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలంటే తగినంత ఆదాయం రావాలి. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తే స్థిరంగా కొనసాగవు. గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేసింది. ఈ అప్పులు తీర్చాలి, వడ్డీలు కట్టాలి. రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చడానికి ఏర్పాటుచేసిన 204 అన్నా క్యాంటీన్లను కలెక్టర్లు సందర్శించాలి. పోలవరాన్ని కేంద్ర సహకారంతో గాడినపెట్టాం. 2027 నాటికి పూర్తిచేస్తాం. రాజధాని అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. ప్రపంచలోనే బెస్ట్‌మోడల్‌గా అభివృద్ధి చేస్తున్నాం. నక్కపల్లి స్టీల్‌ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్ చేపట్టాలి. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం అమరావతితో ప్రారంభమైంది. రూ.861 కోట్లతో 20,000 కిలోమీటర్ల మేర గుంతలు పూడ్చివేస్తున్నాం. 95 శాతం పనులు పూర్తయ్యాయి. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుచేసుకునే వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తాయి. రాష్ట్రంలో 20 లక్షల సోలార్ రూఫ్‌టాపల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతి అసెంబ్లీ నియోకవర్గంలోనూ పదివేల రూఫ్‌టాప్ సోలార్ ప్యానళ్లు ఏర్పాటుచేయాలి. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేశాం. రూ.4,000 కోట్లతో 40వేల పనులను పల్లె పండగ కింద ప్రారంభించాం. మే నెలలో తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15,000 అందిస్తాం. పీ4లో భాగంగా అట్టడుగున ఉన్న పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయనున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకొచ్చేందుకు వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే నినాదాన్ని ముందుకు తీసుకొచ్చాం.

3.అదనంగా లక్ష ఎకరాల్లో అరకు కాఫీ సాగు

గిరిజన సంక్షేమంలో భాగంగా అరకు కాఫీని ప్రోత్సహించాలి. ఐదేళ్లలో అదనంగా లక్ష ఎకరాల్లో సాగు చేపట్టాలి.

**తాగునీరు లేదనే మాట రానీయొద్దు..**

“ఈ వేసవి కాలంలో వడదెబ్బ తగిలి ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదు. ఎక్కడా తాగునీరు లేదనే మాట రాకూడదు. వేసవి పూర్తయ్యే వరకు జిల్లాల్లో తాత్కాలిక కాల్‌సెంటర్లు ఏర్పాటు చేయాలి. మంచినీటి సమస్య ఎక్కడ తలెత్తినా రియల్‌టైంలో పర్యవేక్షించి పరిష్కరించాలి. చలివేంద్రాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలి. అవసరమైన చోట ఓఆర్ఎస్ ప్యాకెట్లను, మజ్జిగ ప్యాకెట్లను సరఫరా చేయాలి. రాష్ట్రంలోని అన్ని చెక్‌డ్యామ్‌లకు మరమ్మతులు పూర్తి చేసుకోవాలి. ఉపాధి నిధులు సక్రమంగా వినియోగించుకుని పనులు చేయాలి. ప్రజలకు సాధ్యమైనంత ఎక్కువ పని దినాలు కల్పించాలి. అటవీశాఖ కూడా ఉపాధి పథకాన్ని వినియోగించుకోవాలి.”

**308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం**

“విజన్ అమల్లో రాజకీయ ఒత్తిళ్లు తలెత్తకుండా జిల్లాలకు స్థానికేతర అధికారులను ప్లానింగ్ బోర్డు చైర్మన్లుగా నియమించాం. జీఎస్డీపీ పెరుగుదల ద్వారా జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. వచ్చే ఏడాదికి 15% తగ్గకుండా జీఎస్డీపీ సాధించేలా కలెక్టర్లు కృషిచేయాలి. వృద్ధిరేటు ఒక శాతం పెరిగితే రూ.15,000 కోట్ల ఆదాయం వస్తుంది. స్వరా?ంధ్ర విజన్‌లో రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలనేది మన సంకల్పం.”

**జనాభాను పెంచాలి..** “ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల్లో రూ.7,230 కోట్లను 9 నెలల్లో చెల్లించాం. ఉద్యోగులకు అలవెన్సులు చెల్లించకుండా గత ప్రభుత్వం రూ.20,637 కోట్లు బకాయిలు పెట్టింది. పీ4 కార్యక్రమంలో అధికారులు భాగస్వామ్యం కావాలి. వడ్డెర సామాజికవర్గానికి క్వారీలు ఇవ్వాలని సంకల్పించాజ. చేనేతలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రాష్ట్రంలో జనాభా పెరగాల్సిన అవసరముంది. రాష్ట్రంలో ప్రస్తుతం 1.5 శాతం జననాల రేటు ఉంది. దానిని పెంచాలి. 77 శాతం పెట్టుబడులు ప్రైవేటు రంగం నుంచి రాబోతున్నాయి. వాటి ద్వారా సంపద సృష్టించడమే కాకుండా, సంక్షేమాన్ని కూడా చేపట్టబోతున్నాం.” అని తెలిపారు. కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం.టి.కృష?బాబు, మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, ఆర్థిక శాఖల ముఖ్యకార్యదర్శులు సురేశ్‌కుమార్, శశిభూషణ్‌కుమార్, పీయూష్‌కుమార్, మైనార్టీ సంక్షేమం శాఖ కార్యదర్శి హర్షవర్ధన్, మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శి సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

**వ్యాధులతో జాగ్రత్త..**

“సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరమైన నిధులను మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధం. మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేయాలి. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.50 లక్షల బోర్లను ముందుగానే ఫ్లష్ అవుట్ చేయించాలి. మంత్రుల కమిటీ నాణ్యమైన ఆహార సరఫరాపైనా దృష్టి సారించాలి.”

**డెయిరీ-డ్వాక్రా అనుసంధానం** “మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ఉత్పత్తులు రావాలి. రాబోయే 5 ఏళ్లలో గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాలు సాధించేలా ముందుకెళ్తున్నాం. పర్యాటకంలో 20 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా పెట్టుకున్నాం. స్వయం సహాయక బృందాలను పాడి పరిశ్రమకు అనుసంధానం చేయాలి. డెయిరీ-డ్వాక్రా అనుసంధానంతో ఉత్తమ ఫలితాలుంటాయి. డెయిరీల్లో పాల సేకరణ బాధ్యతలను స్వయం సహాయక బృందాలకు అప్పగించాలి. వేసవిలో గ్రాసానికి ఇబ్బంది లేకుండా ఎండు గడ్డి, పచ్చి గడ్డి లభ్యతలో లోటు ఉంటే ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించాలి. పశు పోషణపై ఆసక్తి ఉన్న బీపీఎల్ కుటుంబానికి 2 ఆవులు లేదా గేదెలు రాయితీపై అందించాలి.”

**థర్డ్ పార్టీతో ఆడిట్..** “ఈ ఏడాది జూన్ 15 నుంచి ఈ నెల 19వరకు రాష్ట్రంలో మొత్తం 8.26 లక్షల ఫిర్యాదులు రాగా, ఇప్పటి వరకు 7.22 లక్షల ఫిర్యాదులు పరిష్కరించాం. ఫిర్యాదులను కేవలం రొటీన్ విధానంలో పరిష్కరించడం కాకుండా ఆ సమస్య శాశ్వతంగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి. ఎక్కువ ఫిర్యాదులు వచ్చే శాఖలు మరింత దృష్టిపెట్టి పనిచేయాలి. సమస్యల పరిష్కారంపై థర్డ్‌పార్టీతో ఆడిట్ చేయించాలి. రాష్ట్రంలో వక్ఫ్ భూములు, ఆస్తుల ద్వారా ముస్లింలకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలి. హజ్ యాత్రికులకు వచ్చే ఏడాది నుంచి గన్నవరంలోనే ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం.

**మహిళలకు పింక్ టాయిలెట్** బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు పింక్ టాయిలెట్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్లను మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శి సూర్యకుమారి కోరారు. బహిరంగ ప్రదేశాల్లో బేబీ ఫీడింగ్, చైల్డ్ కేర్ రూమ్‌ల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలను సాక్షం అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలన్నారు. జీఎస్టీపై సమీక్షలు చేసి బకాయిలు వసూలు చేయాలి. పన్ను ఎగవేతదారుల పట్ల కఠినంగా ఉండాలి. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేస్తాం. మున్సిపల్ శాఖలో ఫిర్యాదులు రాకుండా ఉన్నప్పుడే బాగా పనిచేసినట్లు భావిస్తాం. శాంతి భద్రతల విషయంలో రాజీపడొద్దు. గంజాయి సరఫరా చేసే, రౌడీయిజం చేసేవారి పట్ల ఉక్కుపాదం మోపండి. శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్పీలతో కలెక్టర్లు కలిసి పనిచేయాలి.

# అవినీతికి ‘సహకారం’

మూడెకరాల భూమి రైతు పేరున ఉంటే చాలు.. కేడీసీసీ బ్యాంకుకు అనుబంధంగా ఉన్న పీఏసీఎస్‌లలో లాంగ్‌టర్మ్‌గా రూ.25 లక్షల వరకు రుణం ఇస్తారు. మచిలీపట్నం మండలం గోకవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్)లో అధికశాతం మంది రైతులు రొయ్యలు, పండుగప్ప చేపల సాగు, వ్యవసాయం చేస్తుండటంతో ఇలాగే లాంగ్‌టర్మ్ రుణాలు తీసుకున్నారు. రుణం కోసం దరఖాస్తు చేసుకుంటే, సంబంధిత పొలం పత్రాల పరిశీలన, రిజిస్ట్రార్ కార్యాలయంలో మార్టిగేజ్ చేసే పనులను పీఏసీఎస్ సీఈవో భాస్కర్ చూసుకునేవాడు. అతనిపై ఉన్న నమ్మకంతో రైతులు రుణాలు తీసుకుని, సకాలంలో చెల్లించేసేవారు. కాగా, గోకవరం పీఏసీఎస్ అధ్యక్షుడు వైసీపీకి చెందిన వ్యక్తి. ఇతను మాజీమంత్రి పేర్ని నానీకి ముఖ్య అనుచరుడు. కేడీసీసీబీ పాలకవర్గంలోనూ దీర్ఘకాలం డైరెక్టర్‌గా కొనసాగాడు. కేడీసీసీబీ ప్రధాన కార్యాలయంలోని అధికారులతో తనకున్న పరిచయాలను ఆసరాగా చేసుకుని సీఈవోతో కలిసి కోటి రూపాయలకు పైగా నగదును పక్కదారి పట్టించాడని రైతులు ఆరోపిస్తున్నారు.

**బయటపడింది ఇలా..** గోకవరం పీఏసీఎస్‌లో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రుణాలు చెల్లించేశారు. తిరిగి రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా, గతంలో తీసుకున్న రుణాలు చెల్లించారా, లేదా అనే విషయంపై బ్యాంకు అధికారులు స్టేట్‌మెంట్లను తీశారు. రైతులు రుణాలు చెల్లించనట్టుగా చూపడంతో ఇదే విషయాన్ని బ్యాంకు అధికారులు రైతులకు తెలియజేశారు. అవాక్కయిన రైతులు రుణాలు చెల్లించిన సమయంలో తమకు ఇచ్చిన రసీదులను చూపారు. దీంతో బ్యాంకు అధికారులు పదిమందికి పైగా రైతులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిని ప్రారంభించారు. దీంతో పీఏసీఎస్‌లో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూశాయి. పీఏసీఎస్ అధ్యక్షుడు, సీఈవో తమను నిలువునా మోసం చేసిన విషయం తెలుసుకున్న రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమాలపై 51 విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పీఏసీఎస్ సీఈవోకు, అధ్యక్షుడికి వివిధ రకాల వ్యాపారాలు ఉన్నాయని, రైతుల నుంచి రుణాల చెల్లింపుల రూపంలో వసూలు చేసిన నగదును తమ వ్యాపారాల్లో పెట్టుబడులుగా పెట్టి ఉంటారని ఆరోపిస్తున్నారు. పీఏసీఎస్‌లో నగ దు దారి మళ్లిన విషయం బయటపడటంతో సంబంధిత సీఈవో అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చేరాడు. వైసీపీకి చెందిన వ్యక్తి ఈ పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిగా, కేడీసీసీబీ పాలకవర్గం డైరెక్టర్‌గా ఐదేళ్లు పనిచేశాడు. కేడీసీసీబీ ద్వారా రుణాల మంజూరులో కమీషన్‌ను తీసుకోవడంతో పాటు తాను ప్రాతినిధ్యం వహించిన గోకవరం పీఏసీఎస్‌లో అక్రమాలకు పాల్పడటంలో ఈ వైసీపీ నాయకుడు తనదైనశైలిలో వ్యవహరించేవాడనే ఆరోపణలు ఉన్నాయి.

**పీఏసీఎస్ సూపర్‌వైజర్‌పై దాడి** గోకవరం పీఏసీఎస్‌లో జరిగిన అక్రమాలు వెలుగులోకి రావడంతో ఈ వ్యవహారం మొత్తాన్ని ఇక్కడ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న జడా ప్రభాకరరావు బయటపెట్టాడనే కారణంతో అతనిపై రెండు రోజులక్రితం గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు దాడిచేశారు. ఈ నెల 23న విధులు ముగించుకుని ఇంటికి వస్తున్న సమయంలో చిలకలపూడి గోడౌన్స్ సమీపంలో కాపుకాసిన ఇద్దరు వ్యక్తులు అతని కళ్లలో రసాయనాలు చల్లారు. అనంతరం దాడి చేయబోగా, అతను తప్పించుకున్నాడు. ఈ ఘటనపై బాధితుడు చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు ఈ సంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిలకలపూడి పోలీస్‌స్టేషన్ సీఐ నబీ తెలిపారు. గోకవరం పీఏసీఎస్‌లో జరిగిన అక్రమాలపై తమకు ఇంకా ఫిర్యాదు అందలేదని, ఫిర్యాదు అందిన వెంటనే విచారణ చేస్తామని కేడీసీసీబీ సీఈవో శ్యామ్ మనోహర్ తెలిపారు.

# ఉగాదికి కొత్త మంత్రులు!

పరిగణనలోకి తీసుకున్న పార్టీ అధిష్ఠానం.. ఈ విస్తరణలో ఒకటి, లేదా రెండు బెర్తులను పెండింగ్‌లో పెట్టనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. క్యాబినెట్ విస్తరణలో ఎవరికి అవకాశం దక్కనుందనే విషయంపై అధిష్ఠానం ఒకటి, రెండు రోజుల్లో స్పష్టత ఇవ్వనుంది. ఉగాది వరకు మంచి రోజులు లేవని, ఈ నేపథ్యంలో ఉగాది రోజు కొత్త మంత్రులు ప్రమాణం చేయనున్నారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆ రోజు కుదరని పక్షంలో.. తర్వాతి రోజు ప్రమాణ స్వీకారం ఉంటుందని చెబుతున్నాయి. కాగా, మంత్రివర్గ విస్తరణలో ఓసీ(రెడ్డి), బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు ఒక్కో బెర్తును కేటాయించాలని సోమవారం ఢిల్లీలో అధిష్ఠానంతో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జరిపిన చర్చల్లో ప్రాథమికంగా అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఎస్సీకి సంబంధించి మాల సామాజికవర్గానికి చెందిన గడ్డం వివేక్ వెంకటస్వామి పేరే దాదాపు ఖరారైనట్లు చెబుతున్నారు. అయితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్‌సాగర్‌రావు మంత్రివర్గంలో చోటు కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వివేక్ వెంకటస్వామికి చోటు కల్పిస్తే ఎదురయ్యే పరిణామాలనూ అంచనా వేస్తున్నారు. బీసీల నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వాకిటి శ్రీహరి పేరు ఖరారైనట్లేనని ఇప్పటిదాకా ప్రచారంలో ఉంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. రాష్ట్ర క్యాబినెట్లో ముదిరాజ్ సామాజిక వర్గానికి చోటు కల్పిస్తానంటూ సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆ హామీ నేపథ్యంలో.. ఆ సామాజిక వర్గానికి చెందిన ఏకైక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి క్యాబినెట్లో చోటు గ్యారెంటీ అన్న ప్రచారం జరిగింది. అయితే మొదటి నుంచీ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న మున్నూరుకాపు సామాజికవర్గాన్ని దగ్గర చేసుకునేందుకు.. ఆ సామాజిక వర్గానికి చెందిన ఆది శ్రీనివాసను మంత్రివర్గంలోకి తీసుకోవాలన్న చర్చ సోమవారం నాటి సమావేశంలో జరిగినట్లు తెలుస్తోంది. అప్పుడు వాకిటి శ్రీహరికి క్యాబినెట్ హోదాతో విప్ బాధ్యతలు ఇవ్వాలన్న దానిపై చర్చించారు. ఈ రెండు అంశాలూ ప్రస్తుతం అధిష్ఠానం పరిశీలనలో ఉన్నట్లు చెబుతున్నారు. ఇక ముస్లిం సామాజిక వర్గానికి సంబంధించి మంత్రివర్గంలోకి తీసుకోవడానికి ఎమ్మెల్సీ ఆమెర్ అలీఖాన్ ఒక్కరే చట్టసభల్లో అందుబాటులో ఉన్నారు. ఈ వర్గం నుంచి ఆయనకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. ఇదికాకుండా.. ముస్లింల నుంచి పార్టీ సీనియర్ నేత ఎవరినైనా క్యాబినెట్‌లోకి తీసుకుని, ఆ తర్వాత ఎమ్మెల్సీని చేసే అంశాన్నీ పరిశీలించినట్లు సమాచారం.

**రాజగోపాల్‌రెడ్డిపై తర్జన భర్జన!** రెడ్డి సామాజికవర్గం నుంచి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన సుదర్శన్‌రెడ్డి పేరు దాదాపు ఖరారైనట్లు చెబుతున్నారు. ఆయనను మంత్రివర్గంలోకి తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మొదటి నుంచీ పట్టుదలతో ఉన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడమూ ఆయనకు కలిసివస్తోంది. అయితే రెడ్డి సామాజికవర్గం నుంచే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా తీవ్రంగా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఎన్నికల ముందు అధిష్ఠానం ఇచ్చిన హామీ మేరకు తనను మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఒత్తిడి తెస్తున్నారు. కానీ, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అదే సామాజికవర్గం నుంచి ఇప్పటికే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రులుగా ఉన్నారు. పైగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. రాజగోపాల్‌రెడ్డికి స్వయానా సోదరుడు. ఈ నేపథ్యంలో రాజగోపాల్‌రెడ్డికి క్యాబినెట్లో అవకాశం కల్పిస్తే ఒకే జిల్లాలో, ఒకే సామాజికవర్గం నుంచి ముగ్గురు మంత్రులకు అవకాశం ఇచ్చినట్లవుతుంది. అలాగే ఒక కుటుంబం నుంచీ ఇద్దరికి చోటు దక్కినట్లవుతుంది. ఈ నేపథ్యంలో రాజగోపాల్‌రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకుంటే జరగబోయే పరిణామాలనూ అధిష్ఠానం అంచనా వేస్తున్నట్లు చెబుతున్నారు. ఒకవేళ రాజగోపాల్‌రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని అధిష్ఠానం భావిస్తే.. ఉగాది రోజున ఐదుగురు నేతలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తారని అంటున్నారు. సమీకరణాలు కుదరకపోతే ఆ బెర్తును పెండింగ్‌లో పెట్టి నలుగురికి అవకాశం ఇస్తుందంటున్నారు. కాగా, లంబాడా సామాజిక వర్గం నుంచి మంత్రివర్గంలో చోటు ఆశిస్తున్న బాలునాయక్‌కు డిప్యూటీ స్పీకర్ పదవి దక్కనున్నట్లు తెలుస్తోంది. ఇక ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మంత్రివర్గంలో చోటు కోసం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తమ వంతు ప్రయత్నాలు చేసుకున్నారు. వీరిలో ఒకరికి ప్రభుత్వ చీఫ్ విప్ పదవి దక్కనున్నట్లు చెబుతున్నారు.

**నాకు మంత్రి పదవి వస్తుందనే అనుకుంటున్నా: రాజగోపాల్‌రెడ్డి** క్యాబినెట్ విస్తరణపై ఢిల్లీలో సోమవారం చర్చ సీరియస్‌గానే జరిగినట్లుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తనకు మంత్రి పదవి వస్తుందనే అనుకుంటున్నానని చెప్పారు. అయితే ఇప్పటివరకైతే ఢిల్లీ నుంచి తనకు ఫోన్ రాలేదన్నారు. హోం మంత్రిత్వ శాఖ అంటే తనకు ఇష్టమని, కెపాసిటీని బట్టి మంత్రుల ఎంపిక జరగాలని వ్యాఖ్యానించారు. అయినా.. ఏ పదవి వచ్చినా సమర్థంగా నిర్వహిస్తానని, ప్రజల పక్షాన నిలబడతానని చెప్పారు. అసెంబ్లీ లాబీల్లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

## టీజీఎస్ఆర్టీసీ శుభవార్త: మీ ఇంటికే భద్రాద్రి రాములోరి కల్యాణ తలంబ్రాలు డెలివరీ

భక్తులకు శుభవార్త! పవిత్ర భద్రాద్రి సీతారాముల కల్యాణం తలంబ్రాలను మీ ఇంటికే పంపించేందుకు తెలంగాణ ఆర్టీసీ సిద్ధమైంది. ఏప్రిల్ 6వ తేదీన భద్రాద్రిలో రాములవారి కల్యాణం వైభవంగా జరగనుంది. గత ఏడాది కూడా భక్తులకు తలంబ్రాలను ఇంటికి చేరవేసింది. దేవాదాయ శాఖ సహకారంతో స్వామివారి కల్యాణ తలంబ్రాలను ఈసారి కూడా భక్తుల ఇళ్ల వద్దకు చేర్చే కార్యక్రమానికి టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టింది.

శ్రీ సీతారాముల వారి కల్యాణం తలంబ్రాలు కావాలసిన భక్తులు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ. 151 చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలి. కల్యాణం అనంతరం తలంబ్రాలను భక్తులకు ఇంటికి పంపిస్తారు. ఆర్టీసీ లాజిస్టిక్స్ వెబ్‌సైట్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. కాల్ సెంటర్ నెంబర్లు 040-69440069, 040-69440000 లను సంప్రదిస్తే టీజీఎస్ఆర్టీసీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు ఆర్డర్లను స్వీకరిస్తారని ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు.

# వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్

గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడికి సంబంధించిన కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై సీఐడీ కోర్టులో వాదనలు ముగిశాయి. ఈ కేసులో తీర్పును ఈ నెల 27వ తేదీకి రిజర్వ్ చేస్తున్నట్లు న్యాయస్థానం తెలిపింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడికి సంబంధించిన కేసులో వంశీ బెయిల్ కోసం సీఐడీ కోర్టును ఆశ్రయించారు. అయితే, వంశీకి బెయిల్ ఇవ్వొద్దని, ఒకవేళ బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని సీఐడీ తరపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు, సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపు కేసులో వల్లభనేని వంశీ రిమాండ్ ముగియడంతో ఆయనను జైలు అధికారులు ఇవాళ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఏప్రిల్ 8 వరకు రిమాండ్ పొడిగించింది.

# పదవులు రాకుంటే అసంతృప్తి సహజమే

పదవులు రాకుంటే ఎవరికైనా అసంతృప్తి కలగడం సహజమేనని, ప్రస్తుతం తాను కూడా అసంతృప్తితోనే ఉన్నానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానం ఆమోదం తెలిపిందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నిన్న పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కే.సీ. వేణుగోపాల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణతో పాటు తాజా రాజకీయ అంశాలపై చర్చించారు.

# ట్యాంక్‌బండ్ నీరా కేఫ్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

ట్యాంక్‌బండ్ పీపుల్స్ ప్లాజాలో నెలకొల్పిన నీరా కేఫ్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కీలక నిర?యం తీసుకుంది. నీరా కేఫ్‌ను కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు అప్పగిస్తూ జీఓ జారీ చేసింది. ప్రభుత్వం ఎక్సైజ్, పర్యాటక శాఖలతో సంప్రదింపులు జరిపిన తర్వాత నీరా కేఫ్‌ను పర్యాటక శాఖ నుంచి రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు బదిలీ చేసింది. దీంతో ఈ నిర?యం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, టీపీసీసీ కల్లుగీత విభాగం అధ్యక్షుడు నాగరాజు గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉంటే... సుమారు రూ.12 కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో నీరా కేఫ్‌ను కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈత మొద్దులు, తాటిమొద్దులపై కూర్చోడానికి వీలుగా సీట్లను డిజైన్ చేశారు. వాటిపై కూర్చుని ముచ్చట్లు చెప్పుకుంటూ నీరా తాగడానికి ఇక్కడికి జనాలు వస్తుంటారు. ఇక్కడి ఫుడ్ స్టాల్‌లో తెలంగాణ వంటకాలను సైతం వడ్డిస్తారు. గీతకార్మికుల అస్తిత్వానికి ప్రతీకగా ఈ నీరాకేఫ్ ఉంది. ఇతర పానీయాలతో పోల్చితే నీరా ఆరోగ్యానికి ఎంతో మంచిదనేది వైద్య నిపుణుల మాట.

# రూ.50 వేల యూనిట్‌కు పూర్తి రాయితీ

హైదరాబాద్, మార్చి 25 ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకానికి మరో ముందడుగు పడింది. లబ్ధిదారుల అర్హతలు, వయో పరిమితి, వార్షికాదాయ పరిమితి, యూనిట్లకు ఇచ్చే రాయితీలు, దరఖాస్తు ప్రక్రియ, ఎంపిక విధానం వంటి అంశాలపై మార్గదర్శకాలను పేర్కొంటూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులను జారీ చేసింది. రూ.50 వేలలోపు యూనిట్‌కు 100% రాయితీ ఇవ్వనున్నట్లు స్పష్టం చేసింది. మిగతా యూనిట్లకు కూడా 70% నుంచి 90% వరకు రాయితీలను ప్రకటించింది. అంతేకాదు.. రాయితీ మొత్తం పోను.. మిగతాదాన్ని లబ్ధిదారుడి వాటాగా కాకుండా.. బ్యాంకు రుణంగా అందజేయనున్నట్లు వెల్లడించింది. రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటికే ప్రత్యేక పోర్టల్ (జ్టిట:/్ట/జౌఛఝుఝుటు?శే.ఛిజజ.జౌరి.జ్నీ?/) ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తుండగా.. ఈ ప్రక్రియ ఏప్రిల్ 5 వర కు కొనసాగుతుందని, అదే నెల 6 నుంచి మే 20 వరకు దరఖాస్తుల పరిశీలన ఉంటుందని వివరించింది. ఎంపికైన లబ్ధిదారులకు తెలంగాణ ఆవిరావ్ వారోత్సవాల్లో భాగంగా జూన్ 2 నుంచి మంజూరు పత్రాలను అందజేయనున్నట్లు పేర్కొంది. ఐదు లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపింది.

**రాయితీలు ఇలా..** యూనిట్ విలువను బట్టి రాయితీ మారుతుంది. రాయితీపోను మిగతా మొత్తాన్ని బ్యాంకు రుణం ద్వారా అందజేస్తారు. లబ్ధిదారుడి వాటా ఉండదు యూనిట్ విలువ రూ.50 వేలలోపు ఉంటే.. ప్రభుత్వం 100% రాయితీ ఇస్తుంది రూ.50,001 నుంచి రూ.లక్ష వరకు ఉండే యూనిట్‌కు 90% రాయితీ ఉంటుంది రూ.1,00,001-రూ.2లక్షలకు 80%రాయితీ ఇస్తారు

రూ. 2 లక్షలకు పైన విలువ చేసే యూనిట్‌కు 70% రాయితీ లభిస్తుంది

అర్హులు వీరే..

ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్ల సభ్యు లు, మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ ఫెడరేషన్లు, ఈబీసీ వర్గాల వారు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారుల వ యసు 21 నుంచి 55 ఏళ్లలోపు ఉండాలి. వ్యవసాయ అనుబంధ రంగాల్లో యూనిట్లు ఏర్పాటు చేసుకునే వారికి గరిష్ఠ వయోపరిమితి 60 సంవత్సరాలు. దరఖాస్తుదారులకు రేషన్‌కార్డు తప్పనిసరి. ఒకవేళ రేషన్ కార్డు లేకుంటే.. ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి. వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకుండా ఉండాలి. ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. తెలంగాణ ఏర్పాటైన తర్వాత జారీ అయిన కుల ధ్రువీకరణ పత్రాలనే పరిగణనలోకి తీసుకుంటారు. దరఖాస్తు సమయంలో పాస్‌పోర్టు సైజు ఫొటోను అప్‌లోడ్ చేయాలి. రవాణా రంగానికి సంబంధించిన యూనిట్‌ను ఏర్పాటు చేసేవారికి డ్రైవింగ్ లైసెన్సు, వ్యవసాయ అనుబంధ యూనిట్లకు పట్టాదార్ పాస్‌పుస్తకం తప్పనిసరి. ది వ్యాంగులు సదరం సర్టిఫికెట్‌ను సమర్పించాలి.

**వీరికి ప్రాధాన్యత..** మహిళలు, ఒంటరి మహిళలు, వితంతువులకు మొత్తం లక్ష్యంలో 25% ప్రాధాన్యత ఉంటుంది. తెలంగాణ ఉద్యమంలో, ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో పాలుపంచుకున్న వారికి ఈ పథకంలో ప్రాధాన్యతనిస్తారు. కుటుంబానికి ఒకరికి మాత్రమే లబ్ధి చేకూరుస్తారు. అంటే.. ఐదేళ్ల వరకు ఆ కుటుంబానికి చెందిన ఇతరులు ఈ పథకానికి అనర్హులు.

**వచ్చేనెల 5 వరకు దరఖాస్తులు** ఈ పథకానికి ఈనెల 17 నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. వచ్చేనెల 5వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. ఓబీఎంఎంఎస్ పోర్టల్‌లోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు సమయంలో అనుమానులు ఉంటే.. నివృత్తి చేయడానికి హెల్ప్‌డెస్క్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తారు. దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని, అర్హత పత్రాలతోపాటు హార్డ్ కాపీని సంబంధిత అధికారులకు అందజేయాలి. గ్రామీణ ప్రాంతాల లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయంలో, పట్టణ ప్రాంతాల వారు పురపాలక సంఘాల్లో, నగరాల్లో ఉండేవారు నగరపాలక సంస్థ జోనల్ కార్యాలయాల్లో దరఖాస్తు కాపీలను సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు గడు వు ముగిసిన తర్వాతి రోజు నుంచే.. అంటే ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 20 వరకు నెలన్నరపాటు మండల స్థాయిలో దరఖాస్తులను పరిశీలిస్తారు. ఒకే గ్రామంలో బహుళ స్వయం ఉపాధి పథకాలకు అవకాశం ఉండదు. అర్హతకు సంబంధించిన స్క్రూటినీ పూర్తయ్యాక.. ఎంపిక చేసిన దరఖాస్తులను జిల్లా స్థాయి పరిశీలనకు పంపుతారు. మే 21 నుంచి 31 వరకు జిల్లా స్థాయిలో పరిశీల ఉంటుంది. ఆ తర్వా త ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను జిల్లా ఇన్‌చార్జి మంత్రికి పంపుతారు. మంత్రి ఆమోదం పొంది న దరఖాస్తులను ఈ పథకంలో లబ్ధికి ఎంపిక చేస్తా రు. తెలంగాణ ఆవిరావ్ వారోత్సవాల సందర్భంగా జూన్ 2 నుంచి 9వ తేదీ వరకు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తారు. లబ్ధిదారులకు వారు ఎంపిక చేసుకున్న స్వయం ఉపాధిలో వారం నుంచి పక్షం రోజుల పాటు శిక్షణనిస్తారు. రాయితీ విడుదల అయిన 16 రోజుల్లో లబ్ధిదారుడు బ్యాంకు ఖాతాను తెరవాల్సి ఉంటుంది.

**జిల్లా, మండల స్థాయి కమిటీలు..**

జిల్లా స్థాయి కమిటీకి కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కన్వీనర్‌గా డీఆర్డీయే పీడీ ఉంటారు. సభ్యులుగా.. అదనపు కలెక్టర్, పరిశ్రమల శాఖ జీఎం, ఎస్సీ/బీసీ కార్పొరేషన్‌ల ఈడీ, జిల్లా మైనార్టీ సంక్షే మ అధికారి, దివ్యాంగుల శాఖ ఏడీ, డబ్ల్యూ అండ్ సీడీ శాఖ పీడీ, గిరిజన సంక్షేమ శాఖ డీటీడీవో, ఎల్‌డీఎంలు ఉంటారు. మండల స్థాయిలో ఎంపీడీవో/పురపాలక కమిషనర్, మునిసిపల్ కార్పొరేషన్‌లో జోనల్ స్థాయి అధికారి కన్వీనర్‌గా ఉంటారు. జిల్లా కలెక్టర్ నామినేట్ చేసిన మండల ప్రత్యేక అధికారి, ఆ ప్రాంతంలోని బ్యాంక్ మేనేజర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీల నుంచి ఒక ప్రతినిధి, డీఆర్‌డీఏ నుంచి ఒక సభ్యుడు ఈ కమిటీలో ఉంటారు. ఈ పథకంలో తమ వర్గానికి కూడా అవకాశం ఇచ్చినందుకు ఈబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు.

# అక్రమాలపై అధికారులకు ఫిర్యాదు చేస్తే సంఘాల పట్ల నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదు

## వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ హరినారాయణపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి విద్యార్థి యువజన ప్రజాసంఘాల డిమాండ్

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 25** ప్రొద్దుటూరు పట్టణం శ్రీరాముల పేట ప్రెస్ క్లాబ్ నందు విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది . ఈ సందరరేగా విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు గడ్డం నరసింహులు,ఓబులేష్ కత్తి, జగన్,ప్రతాప్ రెడ్డి లు మాట్లాడుతూ నిన్నటి దినం వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ అయినా హరి నారాయణ గారు విద్యార్థి యువజన ప్రజా సంఘ నాయకుల పట్ల ఆరోపణలు చేయడం జరిగింది అందుకు ఈ ప్రెస్ మీట్ ద్వారా ఆయన చేసిన అవినీతి అక్రమాలపై%ఎజబ% యూనివర్సిటీ అధికారులను యూజీసీ న్యూఢిల్లీ అధికారులను బురిడీ కొట్టించి దొంగ పత్రాలతో న్యాక్ తెచ్చుకోవడం జరిగింది అటానమస్ ఇంకా రాలేదు అటానమస్ రావడానికి రెండు ఎకరాల స్థలం, పక్కా బిల్డింగు,కనీస సదుపాయాలు ఫైర్ సేఫ్టీ శానిటేషన్, పీహెచ్డీ చేసిన లెక్చరర్ల రోస్టర్ విధానం, ప్లే గ్రౌండ్ ల్యాబ్ సౌకర్యాలు కలిగి ఉండాలని అయితే నామ ఎరుకలయ్య ఆశ్రమానికి సంబంధించిన బాడుగ రూములు అయినా ఐదు డోర్ నెంబర్లతో ఆయన యూనివర్సిటీలో అఫిలియేషన్ కొరకు ప్రొద్దుటూరు సబ్ రిజిస్టర్ వారి సంతకాలను ఫోర్జరీ చేసి 99 సంవత్సరాలకు లీజు అగ్రిమెంట్ రాసుకుంటే ఇది గ్రహించిన సబ్ రిజిస్టర్ గారు ప్రొద్దుటూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో హరి నారాయణ పై 420 సెక్షన్ కింద మరియు ఏడు సెక్షన్ల కింద 2018లో కేసు నమోదు చేయడం జరిగింది 2024వ సంవత్సరంలో మే నెలలో చాలామంది విద్యార్థులకు ఫీజులు చెల్లించలేదని ఉద్దేశంతో సర్టిఫికెట్లు ఇవ్వకుండా కోర్సు అయిపోయిన విద్యార్థులను ఇబ్బందులు పెట్టి ఉంటే హ్యూమన్ రైట్స్ కు సంబంధించిన కొంతమంది నాయకులు స్థానిక తాసిల్దార్ గారి నుండి ఆ సర్టిఫికెట్లను ఇప్పించడం జరిగింది . ఇలా అనేక విధాలుగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తూ ఆయన ఆస్తులను పెంచుకోవడానికి అనేక ప్రయత్నాలు చేయడం జరిగింది అలాగే గాంధీ రోడ్ లోని మోర్ ఎదురుగా పెద్ద హోర్డింగ్ అటానమస్ పేరుతో ఎటువంటి పర్మిషన్లు గానీ లేకున్నా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని యుజిసి వారిని వైవియూ యూనివర్సిటీ అధికారులను ప్రభుత్వ అధికారులను మోసం చేసి ఈనాడు వెంకటేశ్వర కాలేజ్ ని నడపడం జరుగుతోంది ఈ సంఘటనపై దేవాదాయశాఖ అధికారులకు ప్రభుత్వ అధికారులకు జిల్లా కలెక్టర్ గారికి జిల్లా ఎస్పీ గారికి ప్రొద్దుటూరు తాసిల్దార్ గారికి విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదులు చేస్తే అది తెలుసుకొని విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులమైన మాపై నిరాధార ఆరోపణలు చేస్తూ ఎస్పీ గారి పేరు చెప్పి ఒక లెటర్ తయారు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి మీపై కేసులు కట్టిస్తానని చులకన స్వభావంతో మాట్లాడడం చిల్లర పనులు అంటూ విలేకరుల సమావేశంలో మమ్మల్ని దూషించడం చాలా దుర్మార్గమైన చర్య దీనిపై మేము విద్యార్థి యువజన ప్రజా సంఘాలు గా ఖండిస్తున్నాం తక్షణమే హరి నారాయణ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి ప్రభుత్వాన్ని మోసం చేసినందుకు యూజీసీని మోసం చేసినందుకు ఆయనపై తగిన కేసులు నమోదు చేయాలని పోలీసు ఉన్నతాధికాలని కోరుతున్నాము అతని ద్వారా విద్యార్థి యువజన ప్రజాసంఘాల మైన మాకు ప్రాణహాని ఉందని తక్షణమే ఆయనను అరెస్ట్ చేయాలని విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని అధిక ఫీజులు రాబట్టకుండా చూడాలని అటానమస్ పేరుతో ప్రజలను తప్పుడు దారి పట్టిస్తున్న ఆయనపై చర్యలు తీసుకోవాలని ఈ సందరరేగా ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను జిల్లా అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు బయన్న శీను బెనర్జీ దాసు తదితరులు పాల్గొన్నారు




# థియేటర్ యజమాని మల్లికార్జున గౌడ్ ని సన్మానించిన వి ఎచ్ పి నాయకులు

**డోన్, పల్లె వెలుగు మార్చి 25** చత్రపతి శివాజీ కుమారుడు శంబాజీ మహారాజ్ జీవిత కథతో రూపొందించిన చావా సినిమాను డోన్ ప్రజలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఉచిత ప్రదర్శన చేస్తున్న పట్టణంలోని రాజా థియేటర్ యాజమాన్యం మల్లికార్జున గౌడ్ కి క ృతజ్ఞతలు తెలిపి అనంతరం వారిని సన్మానించిన వి ఎచ్ పి హిందూ నాయకులు.

ఈ సందరరేగా వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ పాలనా అనంతరం హిందువులపై జరుగుతున్న దుశ్చర్యలు, దాడులను కట్టడి చేసి స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాటం ప్రజలకు తెలియాలనే వుద్దేశ్యంతో నిర్మించిన చావా సినిమాను మూడు రోజులపాటు ఉచితంగా ప్రదర్శిస్తున్న థియేటర్ యాజమాన్యానికి క ృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి నాయకులు ఈశ్వరయ్య, ఆర్మీ రామయ్య, హేమసుందర్ రెడ్డి,వడ్డే మహారాజ్, కే సి మద్దిలేటి, దామోదర్ నాయుడు, అవుకు వెంకటేశ్వర్లు టైలర్ నాగార్జున చలపతి, ఆరబోలు వీరేస్, పోల వెంకటేశ్వర్లు,హరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# (ట్రైన్ ) లో అనంతపురం జిల్లా యువతీ పై ఒక కామాంధుడు అత్యాచారయత్నం... నిందితుడి కోసం గాలింపు

**అనంతపురం మార్చ్ 25 క్రైమ్ న్యూస్ పల్లె వెలుగు** ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసిన మనుషుల్లో మార్పులు రావడం లేదు. చట్టాల పట్ల అవగాహన లేకపోవడంమా? లేక భయం లేకపోవడంమా? అసలు విషయానికి వస్తే హైదరాబాద్ లోని కొంపల్లిలో లో ఎంఎంటిఎస్ ట్రైన్ మహిళా కోచ్ లో ఒంటరిగా ఉన్న అనంతపురం జిల్లా యువతిపై ఓ యువకుడు (కామాంధుడు) అత్యాచారానికి పాల్పడటం జరిగింది. అయితే ఘటనలో నిందితుడు కోసం పోలీసులు ప్రత్యేక బ ృందాలతో గాలిస్తున్నారు. నుంచి మేడ్చల్ వరకు అన్ని రైల్వే స్టేషన్లోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.



# అంత్యక్రియలు నిర్వహించిన ద్రోణాచలం సేవా సమితి అంత్యక్రియల లో పాల్గొన్న రూరల్ ఎస్సై మమత

డోన్ మండలం ఉడుముల పాడు గ్రామం దగ్గర ఒక మతిస్థిమితం లేని యాచకుడు చనిపోయాడు. డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో చనిపోయిన వ్యక్తికి పోస్టుమార్టం నిర్వహించి డోన్ రూరల్ పోలీసులు అతనికి బంధుమిత్రులు ఎవరూ లేరు, అంత్యక్రియలు మీరు నిర్వహించండి అని ద్రోణాచలం సేవా సమితిని కోరగా స్పందించిన సేవా సైనికులు అతని మ ృతదేహాన్ని తీసుకొని హిందూ సాంప్రదాయ పద్ధతిలో హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు చేశారు. ఈ కార్యక్రమానికి ఐన ఖర్చును వైసీపీ నాయకులు మల్యాల శ్రీనివాసరెడ్డి భరించారు. వైకుంఠ రథాన్ని రోటరీ క్లబ్ రాజయ్య గౌడ్ ఉచితంగా సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ద్రోణాచలం సేవా సైనికులు షాదీఖానా రాజా,తాహేర్, సయ్యద్ వలి మరియు డోన్ టౌన్ రూరల్ యస్.ఐ. మమత, ఏ.యస్.ఐ. గోపాల్, రజాక్, లు పాల్గొన్నారు.



# రైతు సేవ కేంద్రాల ద్వారా దాన్యాలను కొనుగోలు ,సబ్సిడీ ద్వారా రైతుకు పనిముట్లు పంపిణీ. పొలం పిలుస్తుంది కార్యక్రమల పై అవగాహన..

## మండల వ్యవసాయ అధికారి హేమ సుందర రెడ్డి.

**గడివేముల పల్లె వెలుగు** నంద్యాల జిల్లా గడివేముల మండలం ఓండుట్ల మరియు పై బోగుల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం రైతు సేవా కేంద్రాలను కొనుగోలు కేంద్రాలుగా గుర్తించడం జరిగింది. ప్రతి ఒక్క రైతుకు వివిధ పంటల పైన కనీస మద్దతు దరల గురించి అవగాహన కల్పించడం జరిగింది. కనీస మద్దతు ధరలు ఒక్క క్వింటాలుకు పప్పు శనగ 5400, కందులు 7550, మినుములు 7440 కు ప్రభుత్వము కొనుగోలు చేస్తుంది. కాబట్టి రైతు సోదరులు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి %జహీూజూజూ% లో కొనుగోలు రిజిస్ట్రేషన్ చేపించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ఉపయోగాలైన పంటల బీమా, మద్దతు ధరపై దాన్యం కొనుగోలు , యాంత్రికరణ, ఎరువుల సబ్సిడీ , పిఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ వంటి ప్రభుత్వ పథకాలు అన్నిటికీ అర్హులు అవుతారు. గడివేముల మండలం మొత్తానికి పీఎం కిసాన్ అర్హత గల రైతులు 6265 మంది ఉండగా ఇంకా ఇప్పటివరకు 1356 మంది పీఎం కిసాన్ రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య లో నమోదు కావలసినవారు మిగిలి ఉన్నారు. మార్చి 31 వ తారీకు చివరి తేదీ కాబట్టి మిగిలిపోయిన రైతు సోదరులందరూ ఆర్ఎస్కే లలో నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. యాంత్రికరణ లో మండలానికి 9.2 లక్షల సబ్సిడీతో తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ పనిముట్లు ,బ్యాటరీ స్ప్రేయర్లు రావడం జరిగింది. కావలసిన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి తెలియజేయడం జరిగింది.




# తన ఐదు తరాల పిల్లలను చూసిన షావుకారుజానకి

**మంత్రాలయం మార్చి25 పల్లె వెలుగు (ప్రతినిధి)** డిసెంబర్, 1931వ సంవత్స రంలో షావుకారు జానకి జన్మించారు. అంటే ఇప్పుడామె వయసు 93 సంవత్సరాలు. షావుకారు జానకి కూతురు యజ్ఞప్రభ. యజ్ఞప్రభ కూతురు వైష?వి. వైష?వి కూతురు అదితి. అదితి కూతురు మేఘన. ఒకటి రెండు తరాలను చూడటమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో షావుకారు జానకి ఇన్ని తరాలను చూడటం నిజంగా గొప్ప విషయం. ఇలాంటివి చాలా అరుదు కూడా. 5తరాల పిల్లలతో టైమ్ స్పెండ్ చేసే అవకాశం రావడం అద ృష్టంగా భావిస్తున్నారు జానకి. జానకి కూతురు యజ్ఞప్రభ సామాజిక సేవా రంగంలో ఉన్నారు.యానిమల్ వెలేఠర్ యాక్టివిస్టుగా ఆమె సేవ చేస్తున్నారు. యజ్ఞప్రభ కూతురు అంటే జానకి మనవరాలు వైష?వి అమ్మమ్మ అడుగుజాడల్లో నడిచి సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. తెలుగు,తమిళం,మళయాలం, కన్నడ సినిమాల్లోహీరోయిన్గా కూడా చేసింది.శుభసంకల్పం. పరువు ప్రతిష్ట. అత్తింటిలో అద్దె మొగుడు. ప్రేమవంటి సినిమాల్లో నటించింది. వైష?వికి అదితి, మేఘన ఇద్దరు కుమార్తెలు. వై దిస్ కొలవెరి కొలవెరి అనే మ్యూజిక్తో ఊపు ఊపిన మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ వైష?వికి సోదరుడు. రజనీకాంత్ భార్య లత స్వయాన వీరికి మేనత్త.



# బైక్ దొంగల అరెస్టు. 1,3టౌన్ పోలీస్ లను జిల్లా యాస్పీ నుండి అభినందనలు:

## ఏ. ఎస్ . పీ. రమణ మూర్తి

**అనంతపురం (క్రైమ్ న్యూస్) మార్చ్ 25 పల్లె వెలుగు** అనంతపురంలోని 1 టౌన్, 3టౌన్ పరిధిలోని టూ వీలర్స్ వాహనాలను దొంగలించిన ముఠాను పట్టుకున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ రమణమూర్తి తెలిపారు. కదిరి పట్టణానికి చెందిన నలుగురిని వివరించారు. ?16 లక్షల విలువచేసే 18 టూ వీలర్స్ ను స్వాధీనం చేసుకొని చేసుకొని నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. బైక్ దొంగలు పట్టుకున్న 1%ఁ%3టౌన్ పోలీసులను జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు.



# ఆత్మ రక్షణ పై ఆడపిల్లలకు అవగాహన కార్యక్రమము

**గుంతకల్లు అనంతపురం జిల్లా మార్చి 25 పల్లె వెలుగు** గుంతకల్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏపీ పోలీస్ యాప్ గురించి విద్యార్థులకు ముఖ్యంగా ఆడపిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టూటూన్ సీఐ మస్తాన్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో బాలికలు తమను తాము ఎలా రక్షించుకోవాలో వివరించారు. మహిళా భద్రతకు చేరువ అయినటువంటి (శక్తి యాప్) గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మధ్యకాలంలో ఆడపిల్లల మీద అత్యాచారాలు ఎక్కువ అయ్యాయి. వీటిని నివారించాలంటే శక్తి యాప్ ను సద్వినియోగం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# ప్రొద్దుటూరు మున్సిపల్ 25 వార్డ్ కౌన్సిలర్ షేక్ మహెనూర్ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 25** కౌన్సిలర్ తో పాటు మైనారిటీ నాయకులు నూరి మరియు 25 వార్డ్ లోని వైసీపీ కార్యకర్తలు 100 మంది తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి ,తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ,తెదేపా పట్టణ అధ్యక్షుడు %జు.ఎ% సుధాకర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీబుల్లా గారు,మున్సిపల్ కౌన్సిలర్స్ మహమ్మద్ గౌస్,కమాల్ బాషా,వంగనూరు మురళీధర్ రెడ్డి,జిలాని బాషా నాయకులు ఖలందర్,చల్లా రాజగోపాల్ యాదవ్,కామిశెట్టి బాబు,మీగడ చంద్ర,వద్ది బాలుడు,చింతకుంట కుతుబుద్దీన్,మోతుకూరు బాల,పోసా భాస్కర్,పల్లా సురేష్,సోమా బాలయ్య,టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి,చౌటపల్లె లక్ష్మి రెడ్డి,ఘంటసాల వెంకటేశ్వర్లు,అమీర్ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు





# పేపర్ లీకేజి వ్యవహారం పై సమగ్ర విచారణ జరిపి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి డివైఎఫ్ఐ

**కడప పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 25** జిల్లా లో వల్లూరు,వేంపల్లె లో పదవ తరగతి పరీక్షల మ్యాథ్స్ పేపర్ లీకేజి వ్యవహారం పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులలో అపోహలు తొలగించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని %ఙఖీ×% జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ తెలిపారు.మంగళవారం నాడు కడప లో %ఙఖీ×% ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయంలో జిల్లా విద్యా శాఖాధికారి షంశుద్దీన్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందరరేగా శివకుమార్ మాట్లాడుతూ జిల్లా లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైనప్పటి నుండి అనేక అనుమానాల మధ్య పరీక్షల నిర్వహణ జరిగాయని అన్నారు.ప్రధానంగా ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు కొంత మంది జిల్లా లో అన్ని పరీక్షా సెంటర్లలో అని ఇన్విజిలెటర్లు,ఎగ్జామినర్ చీఫ్ లను ప్రలోభాలకు గురి చేసిచేస్తున్నారని అనేక రూపాలలో ప్రజలు,పత్రికల ఆరోపణలు వస్తున్నాయి అని అన్నారు.ప్రైవేటు స్కూల్స్ మేలు కోసమే వల్లూరు,వేంపల్లె లో పేపర్ లీకేజి సంఘటనకు ప్రధాన కారణం అన్నారు.వీరి స్వార్థ ప్రయోజనాల కోసం వేల మంది విద్యార్థుల భవిష్యత్ ను అంధకారంలోకి నెట్టుతున్నారు అన్నారు.కేవలం వేంపల్లి,వల్లూరు లోనే కాదని ముద్దనూరు, కమలాపురం, ప్రొద్దుటూరు,పెండ్లిమర్రి ఏరియాలలో కూడా ఇన్విజిలాటర్లు,స్క్వాడ్స్,ఎగ్జామినర్ చిఫ్ లు అనేక అనుమానాలకు ప్రేరేపించేవిధంగా సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు.స్థానిక మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగానే ఇవన్నీ సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు.భవిష్యత్ లో పేపర్ లీకేజీల సంఘటనలు పునరావ ృతం కాకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి విద్యార్థులలో,తల్లిదండ్రులలో అపోహలు తొలగించాలని పేపర్ లీకేజి భాద్యుల పై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి కఠినంగా చర్యలు తీసుకోవాలని %ఙఖీ×% గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో నగర నాయకులు సురేష్ పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం తోనే ఆరోగ్యం



**- రైతులు పత్తి వ్యవసాయంపై ముగ్గు చూపలి**

**-జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళీకృష్ణ**

**కొత్తపల్లి-పల్లె వెలుగు :** ప్రకృతి వ్యవసాయం తోనే ఆరోగ్యం పదిలం ఉంటుందని రసాయనిక ఎరువులను తగ్గించి వల్ల వాతావరణ కాలుష్యం తగ్గుతుందని, అలాగే రైతులందరూ పత్తి వ్యవసాయంపై ముగ్గు చూపాలని జిల్లా వ్యవసాయ అధికారి వై వి మురళీక ృష? అన్నారు మంగళవారం మండలంలోని పాలెం చెరువు గ్రామం నందు నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మసమ్మ అధ్యక్షతన మండల వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళీక ృష? , మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు ఆత్మకూరు బి ఆంజనేయ మరియు ప్రక ృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జి నరేంద్ర రెడ్డి జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రైతులంతా ప్రక ృతి వ్యవసాయం పై మొగ్గు చూపాలని అన్నారు అలాగే రైతులంతా పంట మార్పిడి పద్ధతిని అవలంబించాలని రైతులకు సూచించారు. మినుములు మరియు సెనగలు మద్దతు ధరపై లభించాలంటే సంబంధిత రైతు సేవ కేంద్రం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. నీటి వసతి ఉన్నా రైతులు వేసవిలో పొలం ఖాళీగా ఉంచకుండా పప్పు జాతి పంటలు వేసుకోవడం వల్ల నేలకోత తగ్గడంతో పాటు



భూమిలో భూసారం పెరుగుతుందని అన్నారు ప్రక ృతి వ్యవసాయం ద్వారా సాగు చేసే పొలాలను పరిశీలించారు అనంతరం ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది విత్తన గుళికలను తయారు చేసే విధానాన్ని చేసి చూపించారు మరియు పక్కనే ఉన్న పొలంలో వెదజల్లారు కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి చందన, ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవ కేంద్ర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి బుగ్గన.



**బేతంచెర్ల మార్చి పల్లె వెలుగు ).** బేతంచెర్ల మండల పరిధిలోని సీతారామాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ చిట్టే వేణుగోపాల్ రెడ్డి తమ్ముడు, చిట్టే భూపాల్ రెడ్డి %ు% వెంకటేశ్వరమ్మ దంపతుల కుమారుడు తిరుపతి రెడ్డి %ు% హరిత రెడ్డి కి వివాహం అయిన సందరరేగా, వారి ఇంటి దగ్గరికి వెళ్లి నూతన వధూవరులను మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర రెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీక ృష?, ఎంపీటీసీ కొత్తపల్లి మునేశ్వర రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రుద్రవరం నారాయణ,మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, సర్పంచులు కోడె వెంకటేశ్వర్లు, ఎద్దులన్న, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు,వైఎస్ఆర్సిపి నాయకులు, బుగ్గన కుమార్ రెడ్డి,పిక్కిలి మనోహర్ నాయుడు, రమణారెడ్డి, జయప్రకాష్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి,గూని నాగేశ్వరరావు, చిరంజీవి, రంగనాయకులు, నడ్డి శ్రీనివాసులు, గజ్జి మురళి, చిరంజీవి, .బేతంచర్ల మండల వైయస్సార్ సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# మా అరకు కాఫీ భలే రుచి

**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**ఢిల్లీ. మార్చి 25 . పల్లె వెలుగు** మా అరకు కాఫీ భలే రుచి, వాసన, చిక్కధనమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం భారత పార్లమెంట్ భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్స్‌ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తోటి టీడీపీ ఎంపీ లతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ అరకు ప్రాంతానికి ప్రత్యేకమైన ఈ కాఫీ అదుతేమైన రంగు, రుచి, చిక్కదనతో పాటు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఆదివాసీ రైతుల క ృషితో తయారైన ఈ కాఫీ గింజలు దేశ, ప్రపంచం వ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేశారు.




## టిడ్కో గృహాలను అర్హులైన లబ్ధిదారులకు పంచకపోతే పేద ప్రజలను సమీకరించి ఆక్రమణ చేస్తాం

**-సిపిఎం నేతల హెచ్చరిక**



**నంద్యాల ప్రతినిధి. మార్చి 25 . పల్లె వెలుగు** :రాష్ట్రవ్యాప్తంగా మార్చి 8 నుండి 17 వరకు ప్రజా సమస్యలను సుఖనందుకు ప్రజా చైతన్య యాత్ర నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నంద్యాల పట్టణంలో 13 నుండి 18వ తేదీ వరకు ప్రజా చైతన్య యాత్ర నిర్వహించడం జరిగింది ఈ చైతన్య యాత్రలో వచ్చిన సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లినందుకు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సా కి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి కి సమస్యలను వివరించి జరిగే కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై చర్చించి చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ హాజరవ్వగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసురత్నం,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పీ నరసింహ , కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం,సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కమిటీ సభ్యులు మౌలాలి, జైలాన్, శివ ,వీరితో పాటు టిడ్ కో గ ృహాలలో నివసించే ప్రజలు వైయస్సార్ నగర్, నందమూరి నగర్, బయటిపేట ప్రాంతాల ప్రజలు పాల్గొనడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ లు మాట్లాడుతూ టిడ్కో గ ృహాలలో నివసిస్తున్న ప్రజలకు కనీస మౌలిక వసతులైన త్రాగునీరు, డ్రైనేజి కాలువలు, చెత్త తొలగింపు, పిల్లల కోసం అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ ఎంపీపీ స్కూల్, వీధిలైట్లను, రేషన్ సరుకుల పంపిణీ వాహనాన్ని, అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలి. ఆశా వర్కర్ ను నియమించాలని, అదేవిధంగా రాత్రిపూట దొంగలు తాకిడి ఎక్కువైందని వాటికి అడ్డుకట్ట వేసేందుకు గేటు ఏర్పాటు చేసి సెక్యూరిటీ గార్డును నియమించాలని, అదేవిధంగా పట్టణంలోని బైటిపేట ప్రాంతంలో నిలిచిపోయిన వరద రక్షణ గోడ పనులను పూర్తి చేయాలని అక్కడ నెలకొల్పుతున్న డంప్ యార్డ్ దుర్గంధం వలన ప్రజలు బయట తిరగలేక ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యాల పాలవుతున్నారు. కావున అక్కడ డంపు యార్డును ఎత్తివేయాలని, అదేవిధంగా వైయస్సార్ నగర్, నందమూరి నగర్ లో కాలువలు, రోడ్లు వేయకపోవడం వలన ఇళ్లలో నుండి వచ్చే మురికి నీరు రోడ్లపై ఉండడంతో రోడ్డుపైన వెళ్లే ప్రజలు ముక్కున వేలేసుకొని పోతున్నారు. కాలువలు వేసి ప్రజలను ఇబ్బందుల నుండి కాపాడాలి. పట్టణంలోని ప్రధాన సెంటర్లలో వేసవి తాపం నుండి ప్రజలను కాపాడేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి.అదేవిధంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఉండే చోట చలువ పందిళ్లను వేయాలని పై సమస్యలను వెంటనే పరిష్కారం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని, ఇప్పటికైనా నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ అదే విధంగా అర్హులైన లబ్ధిదారులందరికీ టిడ్ కో గ ృహాలను పంచి ఇవ్వాలని లేకుంటే టిడ్ కో గ ృహాల ను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను, లబ్ధిదారులను సమీకరించి ఆక్రమణ చేస్తామని హెచ్చరించారు.

## నంద్యాలలో ఘనంగా గ్రామీణ వైద్యుల జిల్లా మహాసభ





**నంద్యాల ప్రతినిధి. మార్చి 25 . పల్లె వెలుగు ):**నంద్యాలలోని వివేకానంద ఆడిటోరియంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రొక్కం నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా మహాసభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తెలకపల్లి రాధాక ృష?య్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దస్తగిరి పర్ల, కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు,రఘునాథ్,నాగరాజు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు, కోశాధికారి నాగ సురేంద్ర, రాష్ట్ర నాయకులు నాగేశ్వరావు ,యాకుబ్, పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై సంఘం పొందుపరిచిన నియమ నిబంధనల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ మిమ్మల్ని నమ్మి వచ్చిన ప్రజలకు సరియైన చవకైన ప్రాథమిక వైద్యం మాత్రమే పరిధి మేరకు అందించాలని అనునిత్యం ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా మీ సేవలు ఉండాలని సూచించారు.రాష్ట్ర అధ్యక్షుడు రాధాక ృష?య్య జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సంఘ నియమ నిబంధనలకు లోబడి ప్రాథమిక వైద్యం అందజేస్తూ సంఘ సభ్యత్వం తీసుకున్న వారికి మాత్రమే సంఘం నుంచి సహకారం అందిస్తామని అలాగే ప్రతి సభ్యుడు ప్రతినెల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే విజ్ఞాన తరగతులకు హాజరై గ్రామీణ ప్రజలకు చేయదగిన చేయకూడని వైద్య విజ్ఞానంపై శిక్షణ పొందాలని తెలిపారు.పల్లెల్లో పట్టణ మురికివాడల్లో నిబంధనలకు లోబడి ప్రాథమిక వైద్యం అందజేస్తున్న గ్రామీణ వైద్యులే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు మెడికల్ షాపులలో పనిచేసేవారు ఆసుపత్రులలో పనిచేసేవారు నాటు మందుల వారు లాడ్జిలలో మందులు ఇచ్చేవారు మొలలు చికిత్స చేసేవారు కనీస విద్యార్హత లేని వారు ఏ సంఘంలో సభ్యులుగా లేనివారు ప్రభుత్వ శిక్షణకు ఎంపిక కాని వారు ఎలాంటి అర్హత లేని వారు ఎంతోమంది మా పరిధికు రాకుండా తప్పుడు వైద్యం చేస్తున్న వారందరినీ ఆర్ఎంపీలు గా మీడియా సమాజము ప్రచారం చేయడము చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా సంఘంలో సభ్యులుగా చేరే గ్రామీణ వైద్యులు పాటించవలసిన నియమ నిబంధనలకు సంబంధించిన కరపత్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేతుల మీదుగా ఆవిష్కరించి అందరికీ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహానంది అమర్, గడివేముల క ృష?య్య, బనగానపల్లె సైపుల్ల, పేరు సోముల మూర్తి, డోన్ వెంకటేశ్వర్లు, బాలసుబ్బయ్య నందికొట్కూరు నాగరాజు, బండి ఆత్మకూరు షరీఫ్, శ్రీనివాసులు వెలుగోడు నాగశేషులు, ఆళ్లగడ్డ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు చింతలయ్య, నాగేష్ చాగలమర్రి మాలిక్, ఎర్రగుంట్ల మద్దిలేటి తదితరులతోపాటు సుమారు జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 400కు పైగా గ్రామీణ వైద్యులు హాజరయ్యారు.

## ఓండుట్ల మరియు పై బోగుల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**పల్లె వెలుగు గడివేముల** ఈరోజు ఓండుట్ల మరియు పై బోగుల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ప్రభుత్వం రైతు సేవా కేంద్రాలను కొనుగోలు కేంద్రాలుగా గుర్తించడం జరిగింది. ప్రతి ఒక్క రైతుకు వివిధ పంటల పైన కనీస మద్దతు దరల గురించి అవగాహన కల్పించడం జరిగింది. కనీస మద్దతు ధరలు ఒక్క క్వింటాలుకు పప్పు శనగ 5400, కందులు 7550, మినుములు 7440 కు ప్రభుత్వము కొనుగోలు చేస్తుంది. కాబట్టి రైతు సోదరులు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి %జహీూజూజూ% లో కొనుగోలు రిజిస్ట్రేషన్ చేపించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ఉపయోగాలైన పంటల బీమా, మద్దతు ధరపై దాన్యం కొనుగోలు , యాంత్రికరణ, ఎరువుల సబ్సిడీ , పిఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ వంటి ప్రభుత్వ పథకాలు అన్నిటికీ అర్హులు అవుతారు. గడివేముల మండలం మొత్తానికి పీఎం కిసాన్ అర్హత గల రైతులు 6265 మంది ఉండగా ఇంకా ఇప్పటివరకు 1356 మంది పీఎం కిసాన్ రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య లో నమోదు కావలసినవారు మిగిలి ఉన్నారు. మార్చి 31 వ తారీకు చివరి తేదీ కాబట్టి మిగిలిపోయిన రైతు సోదరులందరూ ఆర్ఎస్కే లలో నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. యాంత్రికరణ లో మండలానికి 9.2 లక్షల సబ్సిడీతో తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ పనిముట్లు , బ్యాటరీ స్ప్రేయర్లు రావడం జరిగింది. కావలసిన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలియజేయడం జరిగింది.

## అటు ఎండ - ఇటు కొబ్బరి బోండాలు

**ఉపశమనం కలిగిస్తున్న కొబ్బరినీళ్లు**



**డోన్, పల్లె వెలుగు మార్చి 25** వేసవిలో కొబ్బరి నీళ్లు కాస్త ఉపశమనం కలిగిస్తున్నాయి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో చాలామంది ఆరోగ్యాన్ని కాపాడుకునే నిమిత్తం కొబ్బరి బొండాలను ఆశ్రయిస్తున్నారు. ఎండ తీవ్రత ఉషో?గ్రతల అధికం వీలైనంత వరకు ఎండలకు తిరగకుండా ఇంటిలోనే ఉండి పోవడం శ్రేయస్కరం అని అధికారులు సలహా ఇస్తున్నారు. ఎన్నడు లేని విధంగా ఎండలు బగ్గుమానడం ప్రజలకు కలవరపాటుకు గురి చేస్తుంది. ఈ పరిణామ క్రమంలో ఉదయం పది గంటల నుండి ఎండకు తిరగకుండా ఇంటిలో లేదా చెట్ల కింద లేదా చల్లని వాతావరణం లో ఉండిపోవడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లలో ఉండే సరైన యాంటీ ఆక్సిడెంట్ స్థాయిలు శరీరంలోని కిడ్నీ, కాలేయం పనితీరును నియంత్రిస్తోంది. తరువాత శరీరంలోని టాక్సిన్లను ఆక్సిడెంట్ల డీ హైడ్రీ టింగ్ ఫార్ములా కలయిక సహజ శరీర పనితీరును మెరుగుపరుస్తుంది. అందుకే వేసవిలో కొబ్బరి నీళ్లు తాగమని వైద్యులు సలహా ఇస్తున్నారు. సాధారణంగా వేసవిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం సహజం.

# కర్నూలు అర్బన్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు అర్బన్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస రెడ్డి అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని, అతనిపై చర్యలు తీసుకోవాలని రాయలసీమ యువజన పోరాట సమితి నాయకులు డిమాండ్. సమితి అధ్యక్షుడు వి.వి. నాయుడు**



**కర్నూలు పల్లె వెలుగు ......** శ్రీనివాస రెడ్డికి ఉద్యోగం పొందడంలో అక్రమ ప్రమోషన్లు లభించాయని, ఆయన సాంకేతిక అర్హతలు లేకుండా ఉన్నత హొదాలకు ఎదిగారని తెలిపారు. శ్రీనివాస రెడ్డి మొదట తన చిన్నాయన తలారి ఉద్యోగం చేస్తుండగా, ఆరోగ్య సమస్యల కారణంగా ఆరు నెలల సెలవు తీసుకున్నారు. ఆ సమయంలో చిన్నాయన నామినీతో నేరుగా %ఎ=వా% ఉద్యోగం పొందారని ఆరోపించారు. అసలు ఆయన పెట్రోలు బంకులో పంపు బాయ్ గా పని చేసేవారని, ప్రభుత్వ విధుల్లోకి వచ్చిన తర్వాత కల్లూరు, బి.తాండ్రపాడు, సల్కాపురం, తడకనపల్లె వంటి తదితర గ్రామాల్లో %ఎ=వా%గా పనిచేస్తూ అనేక అక్రమాలకు పాల్పడి కోట్ల రూపాయల ఆస్తులు కూడబెట్టుకున్నారని పేర్కొన్నారు. అతను లక్షరీ కార్లలలో తిరుగుతూ రెవెన్యూ డిపార్ట్మెంట్ ను శాశిస్తున్నారన్నారు. అలాగే, కొందరి సహకారంతో %ఎ=వా% నుండి సీనియర్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొందారని, అందులో రెండు సంవత్సరాలలోపు కంప్యూటర్ టెస్ట్ పాసు కాకుంటే తిరిగి %ఎ=వా% గా రివర్సన్ రావాల్సి ఉంది కానీ అతను %జూు% టెస్ట్ రెండు సంవత్సరాల తర్వాత పాస్ అయినట్లు అతనికి ఉండే బలంతో అలాగే సాగిస్తున్నారన్నారు. కర్నూలు అర్బన్ మండలంలో ఎలక్షన్ డ్యూటీకోసం ఉన్న అతనిని మొన్నటి వరకు అదే మండలంలో %=×% పదవిని నిర్వహించడానికి అర్హత లేకపోయినా కొందరు ఉన్నతాధికారుల సహాయంతో విధులు కొనసాగించారని పేర్కొన్నారు. పేరుకే ఎలక్షన్ డ్యూటీ కానీ కొందరి ఉన్నత అధికారులకు రియల్టర్ లకు లావాదేవీలు మధ్యవర్థిగా వహిస్తారని అన్నారు. శ్రీనివాస రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో కూడా పెట్టుబడులు పెట్టి, బినామీలతో అక్రమ లావాదేవీలు చేస్తున్నారన్నారు వారు ఆరోపించారు. ముఖ్యంగా %ణ=జ%, గ్లోబల్, ఇతర వంటి రియల్ ఎస్టేట్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి, ప్రభుత్వ భూములలో వెంచర్లకు, ఇతర రికార్డుల అవసరాలకు,ల్యాండ్ కన్వర్షన్ అక్రమాలకు సహకరిస్తున్నారని వెల్లడించారు. అదే విధంగా విద్యార్థి నాయకులు వి.భరత్ కుమార్ మాట్లాడుతూ కర్నూలు అర్బన్, కల్లూరు, మరియు కర్నూలు మండలాల్లో ఆయన ద్వారా ఎక్కువగా ల్యాండ్ కన్వర్షన్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు లావాదేవీలు జరుపుకుంటున్నారని, %=ఞా% స్థాయిలో కూడా సహకారం అందుతోందని పేర్కొన్నారు. నాలుగు మండలాల్లో ల్యాండ్ కన్వర్షన్ కావాలంటే ఇతన్నీ సంప్రదించాలి అన్నారు

**సంక్షిప్తంగా సమితి డిమాండ్లు:**

1. శ్రీనివాస రెడ్డిపై ప్రత్యేక విచారణ (స్పెషల్ ఎంక్వయిరీ కమిటీ) జరపాలి. 2. లిఆయన కూడబెట్టిన అక్రమ ఆస్తులను గుర్తించి జప్తు చేయాలి.లి 3. లిసదరు ఉన్నతాధికారులు ఇతని అక్రమాలకు ఎంతవరకు సహకరించారో విచారించాలి.లి 4. లిలిఆయన ఫోన్ కాల్స్ మరియు సంబంధాలను పరిశీలించి, ఎవరితో సంబంధం ఉందో విచారణ చేయాలి. 5. అర్హతలేని ఈ వ్యక్తిని సీనియర్ అసిస్టెంట్ పదవి నుండి తొలగించాలి. తక్షణమే చర్యలకు ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ మరియు దర్యాప్తు సంస్థలు స్పందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో రాయలసీమ యువజన పోరాట సమితి నాయకులు రామిరెడ్డి, హరిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించండి : కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి

**నీటి నిలువ సమర్థ్యాన్ని పెంచే చర్యలు**

**ప్రజలకు మేలు చేసే విధంగా పనిచేయాలి**

**మొదటి విడత పనులు పూర్తయ్యేలా చర్యలు**

పల్లె వెలుగు మార్చి 25 డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో, ఎంపీడీవో,నేషనల్ హైవే అథారిటీస్, ఇరిగేషన్, ఫారెస్ట్, రెవిన్యూ , మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యుత్, మొదలగు మూడు మండలల శాఖలకు సంబంధిత ఇంజినీర్లు, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. వేసవికాలం ద ృష్ట్యా ప్రాజెక్టుల పురోగతి, సమస్యలు, మరియు భవిష్యత్తు కార్యాచరణపై సుదీరంగా చర్చించారు.సమావేశంలో ప్రధానంగా డోన్ నియోజకవర్గంలో నేషనల్ హైవే రహదారి విస్తరణ, కాలువల మరమ్మతులు, భూసేకరణ సమస్యలు, అటవీ భూముల పరిరక్షణ, సాగునీటి ప్రాజెక్టులు, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలు వంటి కీలక అంశాలను సమీక్షించారు. స్థానిక రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.



అధికారులతో మాట్లాడుతూ, “ప్రజల సంక్షేమం మా ప్రధాన లక్ష్యం. ఈ ప్రాజెక్టుల ద్వారా రోడ్డు సౌకర్యం, సాగునీటి వసతులు, అటవీ పరిరక్షణ, భూసేకరణ సమస్యల పరిష్కారం జరగాలి. అన్ని శాఖలు సమన్వయం చేసుకుని ప్రజలకు మేలు చేసే విధంగా పని చేయాలి” అని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ సమీక్ష సమావేశం ద్వారా ప్రస్తుత సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు, వాటికి త్వరితగతిన పరిష్కారం కనుగొనే మార్గదర్శనం సిద్ధమైంది. అధికారులకు ప్రత్యేక సూచనలు ఇచ్చి, పని ప్రగతిని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఇదే నెలాఖరుకు మొదటి విడత పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు అందజేశారు.

# భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ఆశయాలు కొనసాగిస్తాం.



**వారి స్ఫూర్తితో పోరాటాలు కొనసాగిద్దాం.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్.**

కర్నూలు పల్లె వెలుగు....స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ యువ కిశోరాలు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ కొనసాగిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. శరత్ కుమార్ అన్నారు. మంగళవారం రాయలసీమ యూనివర్సిటీ నందు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ 94 వ వర్ధంతి సందరరేగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి ఆర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.నరసింహులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శరత్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో నాటి బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన వారి పోరాటం ఎనలేనిది అన్నారు. భారతీయులకు సంపూర? స్వేచ్ఛాహేయులు కావాలని, దేశవ్యాప్తంగా నిరసనలు వెలువెత్తుతున్న బ్రిటిష్ అధికారులు స్పందించడం లేదని తలచి, నాడు బ్రిటిష్ వాళ్ళు జరిపిన జలియన్ వాలా బాగ్ దురాగతాన్ని రోజు తలుచుకుంటూ భారతీయుల రక్తంతో తడిచిన మట్టిని తీసుకెళ్లి, రోజు స్మరించుకుంటూ, బ్రిటిషర్ల భారతం పట్టాలని భగత్ సింగ్ వారి సహచర బ ృందం బ్రిటిష్ పార్లమెంటు భవనంపై బాంబుల దాడులు కురిపించి, బ్రిటిషర్ల చెవులకు పట్టిన చిల్లులను వదిలించారని అన్నారు. అనంతరం ఆయనను ఖైదీగా బంధించి, ఉరితీసారని, ఉరి తీసే సమయంలో కూడా భారతదేశాన్ని స్మరిస్తూ ఉరితాడును వర?మాలగా స్వీకరించి, ఉరికంబాన్ని ముద్దాడి, ‘ఇంక్విలాబ్ జిందాబాద్’ అనే నినాదాలు ఇచ్చి, భారతదేశ యువతను ఉగ్రూతలుగించిన గొప్ప పోరాట యోధులు భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ లని కొనియాడారు. నేడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం భగత్ సింగ్ మరియు స్వాతంత్ర సమరయోధుల చరిత్రలను వక్రీకరిస్తుందని మండిపడ్డారు. దేశ స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్న వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తూ, బ్రిటీష్ పరాయి పాలకులకు తొత్తులుగా వ్యవహరించిన వారిని దేశభక్తులుగా పేర్కొంటున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ లను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు సురేష్, ఈశ్వర్, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ నమోదు తప్పనిసరి

## -జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్

నంద్యాల ప్రతినిధి. మార్చి 25 పల్లె వెలుగు ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాల కమీషనర్ వారి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా కలెక్టర్ పౌర సరఫరాలు వారు జిల్లాలోని ఇప్పటివరకు ఈకేవైసీ చేయించుకోని రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ నమోదు తప్పనిసరిగా చేయిం చుకోవాలని, లేనిచో ఈకేవైసీ చేయించుకొని కార్డుదారులకు సంభందించిన యూనిట్స్ తొలగించడబడతాయ ని నంద్యాల జాయింట్ కలెక్టర్ సి. విష?చరణ్ తెలిపారు.తరువాత కొత్త రేషన్ కార్డులు కానీ లేదా ఉన్న రేషన్ కార్డు లో కానీ తొలగించిన సభ్యులను చేర్చడము వీలుపడదు అని తెలియ చేయడమైనది. ఈకేవైసీ నమోదు తప్పనిసరి. ఈ నెల 31వ తేది లోపు గడువు విధించబడింది.నంద్యాల జిల్లాలోని 15,77,936 రేషన్ కార్డుదారులకు ఇప్పటివరకు 14,04,647 (89.02%) మంది ఈకేవైసీ చేయించుకున్నారు. ఇంకా 1,73,289 మంది కార్డుదారులు ఈకేవైసీకి చేయించుకోలేదు. కావున కార్డుదారులందరూ తప్పనిసరిగా మీ గ్రామ, వార్డు సచివాలయాల మొబైల్ యాప్, మరియు రేషన్ షాపులోని ఈ-పాస్ పరికరాల ద్వారా ఈకేవైసీని అప్డేట్ చేయించుకోవాలని తెలియజేయడమైనది. 5 సంవత్సరాల లోపు పిల్లలు మినహా మిగిలిన లబ్దిదారులందరి ఈకేవైసి పూర్తి చేయించుకోవాలి. పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేసే నిత్యావసర సరుకుల పంపిణీలో పారదర్శకత కోసం జాతీయ సమాచార సంస్థ ఆధ్వర్యంలో సాఫ్ట్వేర్ సమీకరిస్తున్నారు.కలెక్టర్ (పౌర సరఫరాలు) వారు ఇప్పటి వరకు రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ లేకున్న సరకులు ఇచ్చేవారు. ఇకపై అలా కుదరదని వారంతా వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలని లబ్దిదారులందరికి కలెక్టర్ (పౌర సరఫరాలు) వారు తెలియ చేయడమైనది. ఇప్పటికీ ఈకేవైసీ పెండింగ్ ఉన్నవారి వివరాలు తహశీల్దార్లు, పౌరసరఫరాల తహశీల్దార్లు, చౌక దుకాణ పు డీలర్లు అందరికీ మరియు ఆయా పంచాయితీలకు సమాచారం అందించారు. ఈకేవైసీ పెండింగ్ ఉన్న వారందరూ ఈ నెల 31వ తేదీ లోపు మీ రేషన్ షాపు నందు ఈకేవైసీ నమోదు చేసుకోవాలని తెలియుచేయడమైనది.ఈ అవకాశంను ఈకేవైసీ పెండింగ్ వున్న లబ్దిదారులందరు ఉపయోగించు కోవాలని తెలియజేస్తున్నాము, తహశీల్దార్లు, సి ఎస్ టి డి లు మరియు చౌక దుకాణ డీలర్లు అందరికి ఈకేవైసీని త్వరితగతిన పూర్తి చెయ్యాలని నంద్యాల జిల్లా సంయుక్త కలెక్టర్ వారు పై ప్రకటనలో తెలిపారు.



# రుణాలు పొందిన మహిళలు ఆర్థికాభివృద్ధి చెంది మరికొందరికి ఆదర్శంగా నిలవాలి








## -మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి

నంద్యాల ప్రతినిధి. మార్చి 25 . పల్లె వెలుగు):శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వారా రుణాలను పొందిన మహిళలు ఆర్థికాభివ ృద్ధి చెంది మరి కొందరికి ఆదర్శంగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక శిల్పా సేవాసమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై 145 నుండి మహిళలకు 22 లక్షల65వేల రూపాయల విలువగల చెక్ లను వారి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం క ృషా?పురం సర్పంచ్ కోటిరెడ్డి,బ్యాంక్ డైరెక్టర్ పూరి?మ, మేనేజర్ హరిలీల పాల్గొన్నారు.ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ.... శిల్పా సేవాసమితి ద్వారా అనేక సేవాకార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. మహిళలకు ఉచితంగా టైలరింగ్ లో శిక్షణ, కుట్టుమిషన్ల పంపిణీ, మెహిందీ వంటి వాటిలో శిక్షణ అందించడం జరిగిందన్నారు. మహిళలు స్వంతకాళ్లపై, స్వశక్తితో నిలబడి కుటుంబానికి సహకారంగా ఉంటున్నారని ఇది తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలను చేపట్టేందుకు క ృషిచేస్తామన్నారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ కేవలం మహిళలచే నడుపబడుతున్న సంస్థ అని ప్రతి మహిళ ఆర్థికంగా అభివ ృద్ధి సాధించాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రుణాలు పొందిన మహిళలు రుణాలను తిరిగి సకాలంలో చెల్లించి మరింత నుంది మహిళలకు ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిల్పా సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి







నంద్యాల ప్రతినిధి. మార్చి 25 .పల్లె వెలుగు :రామక ృష? డిగ్రీ కళాశాల నందు మంగళవారం అటల్ ఇంకు బేషన్ అనంతపూర్ లో నిర్వహించిన ఇన్నోవేటివ్ బిజినెస్ ఐడియా లలో స్థానిక శ్రీ రామక ృష? విద్యా సంస్థల విధ్యార్థులు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు అని వారు విజయం సాధించినందుకు వారికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రా యూనివ్సిటీ మాజీ ఉపకులతి ఆచార్య గొల్లపాలి నాగేశ్వరరావు, జిల్లా పరిశ్రమల శాఖ డైరెక్టర్ జవహర్ బాబు విచ్చేశారు, రామక ృష? విద్యా సంస్థల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి , డైరెక్టర్ జి .హేమంత్ రెడ్డి అధ్యాపకులు పల్లె సాదిక్ శ్రావణి , ఇంతియాజ్ అహ్మద్ అలాగే విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. మొదటగా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ ఇందుకు సహకరించిన కళాశాల చైర్మెన్, డైరెక్టర్, అధ్యాపకులకు క ృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ అటల్ ఇన్ కుబేషన్ ద్వారా వారికి కలిగిన అనుభవాలు మరియు ప్రయాణం తెలియజేశారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి.రామక ృష? రెడ్డి మాట్లాడుతూ ముందుగా అటల్ ఇంకువేషన్ ద్వారా విజయం సాధించిన మీతో టీం మరియు ఎయిర్ ఎక్స్ప్రెస్ టీమ్ కి అభినందనలు తెలిపారు, వారు ఇందులో ఎంతో ఆసక్తిగా అన్ని విషయాలు తెలుసుకుంటూ ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు, వారిని ఇలాగే మనం ప్రోత్సహించే వారు ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోగలరు, అలాగే వీరు మాత్రమే కాకుండా కళాశాలలోని ఇతర విద్యార్థులు కూడా ఇటువంటి వాటికి ముందుకు రావాలని ,మీ ప్రతిభను చూపించాలని తెలియజేశారు.

# తేనెటీగల పెంపకంపై ఏడు రోజుల శిక్షణ




కొత్తపల్లి- పల్లె వెలుగు : నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ మరియు నేషనల్ హనీ బీ బోర్డ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కొత్తపల్లి మండలంలోని పాలెం చెరువు గ్రామంలో తేనెటీగల పెంపకంపై ఏడు రోజుల శిక్షణ కార్యక్రమన్ని ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎం.జాన్సన్ గారు అలాగే డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ మురళీక ృష? అలాగే ఏపీ డి,ఐ టి డి ఏ నాయక్ ,సర్పంచ్ మసమ్మ మరియు జడ్పిటిసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో 25 మంది పాలెంచెరువు గ్రామస్తులకు ఏడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శాస్త్ర పద్ధతిలో తేనెటీగల పెంపకం మరియు శాస్త్ర పద్ధతిలో తేనెను తయారు చేసుకునే విధానము రైతులకు ఈ ఏడు రోజుల పాటు వివరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాలెం చెరువు గ్రామ రైతులు అలాగే వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె అశోక్ కుమార్,డాక్టర్ కె మోహన్ మోహన్ విష?వర్ధన్, డాక్టర్ ఎం శివరామక ృష? మరియు సిబ్బంది పాల్గొన్నారు



# ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



బేతంచెర్ల మార్చి 25 పల్లె వెలుగు ). బేతంచర్ల పట్టణంలోని సాయి కంప్యూటర్స్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ నిర్వహిస్తున్నట్లు అధినేత దస్తగిరి ఒక పట్టణంలో తెలియజేశారు. ఉచిత కంప్యూటర్ శిక్షణలోఎం. ఎస్ ఆఫీస్ డీటీపీ తల్ల్య ఫోటోషాప్ం జావా తెలుగు,హింది , ఇంగ్లీష్ టైపింగ్ ఫుల్ స్టాక్ డెవలపర్ కోర్సులు అందిస్తున్నామని, పేద మధ్యతరగతి నిరుద్యోగ యువతీ, యువకులు పదవ తరగతి చదివిన నిరుద్యోగులు ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. దరఖాస్తు చేసుకోవడానికి వారి యొక్క ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, పదవ తరగతి మార్కు లిస్టు, ఫోటోతోబేతంచెర్ల పట్టణంలోని పాత బస్టాండ్, పాత రెడ్డి హోటల్ ఎదురుగా, పాత భాస్కర్ బంకు పక్కన, బేతంచర్ల, నందుగల సాయి కంప్యూటర్స్ ట్రైనింగ్ సెంటర్ కార్యాలయంలో మార్చి 28 తేదీలోగా అందజేయాలన్నారు. మిగతా వివరాలకు 9603437726 నంబర్ నా సంప్రదించాలని తెలియజేశారు.

# భూముల రి సర్వే పై రైతులతో సమావేశం




దొర్నిపాడు మార్చి 25 పల్లె వెలుగు దొర్నిపాడు మండలంలో నీ ఆయా గ్రామాలలోగతంలో భూముల రీ సర్వే నిర్వహించడం జరిగిందన్నారుగ రీ సర్వే జరగని గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపడుతున్నట్లు మండల తహసీల్దార్ సుభద్ర తెలిపారు. మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో చేపట్టబోయే రీ సర్వేపై మంగళవారం దొర్నిపాడు లోని కోట ఎరుకలయ్య ఆశ్రమ ఆవరణలో రైతులతో సమావేశం నిర్వహించినట్లు ఆమె తెలిపారు ఈ సందరరేగాఆమె మాట్లాడుతూ రీసర్వే లో భాగంగా రెవెన్యూ శాఖ అధికారులు, ఫీల్డ్ సర్వేకు వచ్చినప్పుడు రైతులు అధికారులతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సమక్షంలో సర్వే నంబర్ల వారీగా గట్లను, పొలం విస్తీరా?న్ని కొలవడం జరుగుతుందని తహసిల్దార్ సుభద్ర వివరించారు. ఈ సమావేశంలో వీఆర్వోలు, సర్వేర్లు రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు

# మస్జీదులో చోరి





కొత్తపల్లి- పల్లె వెలుగు: మండల పరిధిలోని ఓ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి ఓ మస్జీదులో గుర్తుతెలియ వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెలితే మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో మస్జీదులో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తాళంచెవిని పగలగొట్టి చోరికి తెగబడ్డారు. రంజాన్ మాసం కావడంతో ముస్లింలు రాత్రి 10 గంటల వరకు ప్రార్థనలు చేసుకుంన్నారు. ఆతర్వాతా అందరూ ఎవరి ఇళ్లకు వారు వెల్లిపోయారు. తెల్లవారి చూస్తే మస్జీదులో ఇన్వర్టర్కి అమర్చిన రూ.13 వేలు విలువచేసే బ్యాటరీ, ఒక గ్యాస్ సిలిండ్ను దొంగలించు వెల్లారని స్థానికులు తెలిపారు. మంగళవారం ఉదయం కొత్తపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కాగా మస్జీదు ఆవరణలో దుండగుడి పాదముద్రలు ఉన్నాయని, తాళం ఒక్కచోట, బ్యాటరీకి చెందిన వస్తువు ఒకచోట వేసినట్లు పోలీసులు గుర్తించారు.





# పన్ను బకాయిదారులకు కమిషనర్ లేఖ

**పన్ను బకాయిలపై 50% శాతం మాఫీ సద్వినియోగపరచుకోండి**

**సచివాలయ సిబ్బందితో వాట్సాప్ ద్వారా చేరవేత**

**ప్రయోజనాలు పొందుతూ ఇంకా జాప్యాన్ని అంగీకరించలేం**

**చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు సమయం ఆసన్నమైంది**

కర్నూలు పల్లె వెలుగు. నగరంలో ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుములను రాబట్టేందుకు వినూత్న కార్యక్రమాలతో ముందుకెళ్తున్న కర్నూలు నగరపాలక సంస్థ మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన చేసిన జీవో 46 ఉత్తర్వుల మేరకు ఆస్తి పన్ను బకాయిలపై 50% వడ్డీ మాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వినూత్నంగా బకాయిదారులకు సచివాలయ సిబ్బందితో వాట్సాప్ ద్వారా లేఖ పంపారు. కొన్నేళ్లుగా బకాయిలు చెల్లించాలని వివిధ రూపాల్లో కోరుతున్నప్పటికీ, కొంతమంది బకాయిదారులు మొండిగా వివరించడం అంగీకరించలేమని కమిషనర్ లేఖలో పేర్కొన్నారు. చెత్త సేకరణ, వ్యర్థాల తొలగింపు, పూడికతీత పనులు, రహదారుల పరిశుభ్రత, శునకాల బెడద నియంత్రణ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, రహదారుల నిర్వహణ, ఉద్యానవనాల నిర్వహణ, మురుగు కాలువల నిర్మాణాల అవసరం పౌరులకు ఎంతుందో, వీటి కోసం నిధులు సమకూర్చుకోవడం కూడా అంతే అవసరమని స్పష్టం చేశారు. మొండి బకాయిదారులపై తమకున్న విచక్షణ అధికారము ఉపయోగించి చట్ట ప్రకారంగా మరింత కఠిన చర్యలు తీసుకునేందుకు సమయం ఆసన్నమైందన్నారు. తాగునీటి సరఫరా నిలిపివేయడం, షాపులు సీజ్ చేయడం వంటివి తప్పదని హెచ్చరించారు. ప్రయోజనాలు పొందుతూ పన్నులు చెల్లింపునకు జాప్యం చేయడం తగదని, సత్వరమే తమ పన్నులను చెల్లించాలని కమిషనర్ బకాయిదారులకు హితవు పలికారు.



## ప్రత్యేక కౌంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

**నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు**



కర్నూలు పల్లె వెలుగు ... నగరంలోని శివారు ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం కోసం పన్నులు చెల్లింపునకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు సూచించారు. మంగళవారం ఆయన మద్దూర్ నగర్ 62వ సచివాలయంలోని ప్రత్యేక కౌంటరును పరిశీలించారు. ఈ సందరరేగా మేనేజర్ మాట్లాడుతూ.. నగరంలోని దూరప్రాంతాల ప్రజలు పన్నులు చెల్లించేందుకు వ్యయ ప్రయాసాలతో నగరపాలక కార్యాలయానికి రావాల్సిన పనిలేకుండా, మూడు ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మద్దూర్ నగర్ 62వ సచివాలయం, కల్లూరు 85వ సచివాలయం, బాలాజీ నగర్ 104వ సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, ఉదయం 7 నుండి రాత్రి వరకు 7 వరకు ఇవి పనిచేస్తాయన్నారు. ఈ నెల 31వ తేదీతో ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని, కావున ప్రజలు సత్వరమే పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్...




**మీ భద్రత మా భాధ్యత... మీ రక్షణే మా ధ్యేయం.**

**కర్నూలు శక్తి టీం పోలీసుల భరోసా.**

కర్నూలు పల్లె వెలుగు........అత్యవసర సమయంలో మహిళలు శక్తి %బూూ% యాప్ వినియోగించుకోవాలని, ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం కర్నూలు మహిళా పియస్ డిఎస్పీ శ్రీనివాసాచారి పర్యవేక్షణలో మహిళా పియస్ సిఐ విజయలక్ష్మీ ఆధ్వర్యంలోకర్నూలు , సుంకేశుల రోడ్డులోని సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల విద్యార్థినులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ప్రతీ మహిళ శక్తి యాప్‌ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న వారి మొబైల్ కంట్రోల్ రూమ్‌కి కనెక్ట్ అవుతుందన్నారు. ప్రమాదంలో కానీ అత్యవసర సమాయాల్లో మొబైల్ ను 5 సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుందన్నారు.

దగ్గర్లోని పోలీసులు 5 నిమిషాల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని వెల్లడించారు.

అంతేకాకుండా ఈ యాప్ లో ఇంట్లో నుంచే ఫిర్యాదు చేయవచ్చన్నారు.మహిళల భద్రతకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు.శక్తి టీం యొక్క పనితీరు, శక్తి %బూూ% యాప్ యొక్క ఉపయోగాలు, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్, డయల్ 112, 181, చైల్డ్ లైన్ 1098 , కర్నూలు పోలీసు వాట్సప్ 7777877700, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెం 1930 యొక్క ఉపయోగాలు , ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలు, సోషల్ మీడియా ప్రభావం, చదువుకు ఉన్న ప్రాముఖ్యత, మొదలైన విషయాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ పియస్ సిఐ విజయలక్ష్మీ, శక్తి టీమ్ సిబ్బంది, కర్నూలు సెయింట్ జోసఫ్ కళాశాల ప్రిన్సిపల్ %ణతీ%. శాంత గారు, లెక్చరర్లు పల్లవి, సునీత విద్యార్థినులు సుమారు 300మంది పాల్గొన్నారు.

## కంది,మినుము,శనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు..

**వ్యవసాయ యాంత్రీకరణ సద్వినియోగం చేసుకోండి..ఏఓ ..**






పల్లె వెలుగు వెలుగోడు: మండలం మోత్కూరు మాధవరం గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. శనగ, కందులు మినుములు(అపరాలు) కొనుగోలు కేంద్రాలు ప్రతి రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఏపీ మార్కెఫెడ్ మరియు నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో నిర్దేశిత నాణ్యత ప్రమాణాలు గల దిగుబడులు, సిఎం యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతు కూడా తమకు కేటాయించిన తేది ప్రకారం కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చి తమ పంటను విక్రయించు కోవచ్చున్నారు. క్వింటా ప్రభుత్వం మద్దతు ధర శనగ రూ. 5,650/-, కందులు రూ.7500/- మరియు మినుములు రూ.7,400/- కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. వ్యవసాయ యాంత్రికరణ క్రింద 50% సబ్సిడీతో రోటవేటర్ తైవాన్ స్ప్రేయర్లు, బ్యాటరీస్ ప్రేయర్లు, టీల్లర్లు విత్తన గొర్రు పలు వ్యవసాయ పనిముట్లు రైతులకు అందిస్తున్నట్లు ఏవో తెలిపారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు కోరారు. మోత్కూరు మెకానిక్ డాక్టర్ కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పశు బీమా కొరకు ప్రీమియం 400తో అకాల మరణం వలన 30 వేల రూపాయలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి నాగలింగం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కృష? స్వామి నాగేంద్ర పలువురు రైతులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయ సాధన కోసం పోరాడుదాం

**భగత్ సింగ్ జీవిత చరిత్ర పై సదస్సు**

**భగత్ సింగ్ 94వ వర్ధంతి సభ**

**పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్**

కర్నూలు పల్లె వెలుగు........భగత్ సింగ్, రాజుగుర్, సుఖదేవుల స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్ పిలుపునిచ్చారు.

కర్నూలు నగరంలో భగత్ సింగ్ జీవిత చరిత్రపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు జిల్లా ఉపాధ్యక్షుడు రమణ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా విచ్చేసిన ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్, పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల చరిత్ర నేడు పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని అన్నారు. ఆయన చరిత్రను నేడు యువత ఆదర్శం తీసుకోవాలని అన్నారు. భారత విప్లవానికి పునాది వేశారు. నవ యువకుడు, ఊరుకోలేత్తే ఉత్తేజుడు ఢిల్లీ పూర్వ వీధుల్లో ఎర్ర కాగితాలను వెదజల్లి, బ్రిటిష్ పార్లమెంటులో పొగ బాంబులు విసిరిన ధైర్యశాలని కొనియాడారు. సమ సమాజ స్థాపకుడు షాహిద్ భగత్ సింగ్ సరిగ్గా ఇదే రోజు 1931 రాత్రి 7 గంటలకు బ్రిటిష్ ప్రభుత్వం ముగ్గురు విప్లవ వీరులను ఉరితీసిందని అన్నారు. భారతదేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కుల, మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా జాతీయోద్యమ వీరులైన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత పోరాడి, కుల మతోన్మాద నుండి దేశాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. నాడు భారతదేశాన్ని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరిట దోచుకుంటే ,నేడు భారత పాలకులైన బిజెపి ప్రభుత్వ సహకారంతో ఆదాని, అంబానీ ,టాటా ,బిర్లా లాంటి అనేక బహుళ జాతి కంపెనీలు దేశ ఆర్థిక వ్యవస్థను దోచుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 11 సంవత్సరాల మోడీ పాలనలో భారత రాజ్యాంగ లక్ష్యాలు, పౌరుల ప్రజాస్వామిక హక్కులు,ప్రభుత్వ రంగ సంస్థలు, దేశ లౌకిక వ్యవస్థ పెను ప్రమాదంలో పడ్డాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. భావి భారత పౌరులైన విద్యార్థుల మెదళ్లలో కుల,మత విష బీజాలు నాటేందుకు, విద్యారంగాన్ని పూర్తిగా కాసాయికరణ చేయడానికి నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకువచ్చారని అన్నారు. దేశంలోని విద్యార్థి, యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో, విశ్వవిద్యాలయాల్లో నాణ్యత ప్రమాణాలు పెంపొందించి, పరిశోధనలకు కావలసిన మౌలిక వసతులు కల్పించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. భారత



విద్యార్థి నిరుద్యోగులపై ట్రంప్ దురహంకారానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. యూజీసీ ముసాయిధను రద్దు చేయాలని ఈ సందరరేగా డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలను తొత్తులుగా మారిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సందరరేగా అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ నగర అధ్యక్షుడు దామోదర్, నాయకులు స్వరూప్, సాయి, రమేష్ విజయ్, కృష?, మురళి, మోహన్, బాబు, విష?, మనోజ్, వరుణ్ మొదలైన వారు పాల్గొన్నారు.

## గడివేముల మండల కేంద్రంలో అకాల వర్షం కురిసింది కొత్త బస్టాండ్ లో ఆగిన వర్షపు నీరు..

గడివేముల పల్లె వెలుగు నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల



మండలంలో ఈరోజు సాయంత్రం నాలుగు గంటల సమయంలో అకాల వర్షం కురిసింది. దీంతో మండలాల్లో ఇప్పటికే సాగులో ఉన్న పంటలపై ప్రభావం చూపిందని, కొంతమంది రైతులు పండించిన మిర్చిని రైతు పొలాలలో ఆరబెట్టడం జరిగింది అకాల వర్షం వలన రైతులు పంటలు తరవకుండా తారు పట్టలు తీసుకెళ్లి వాటిపైన వేయడం వలన కొంతమేరకు తడవకుండా ఉందని స్థానికులు తెలిపారు. ఉదయం నుంచి తీవ్రమైన ఎండలతో ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారి వర్షం కురవడంతో ప్రజలకు వేసవి నుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ వర్షాలతో ఉష?గ్రతల నుంచి కొన్ని ప్రాంతాల్లో స్వల్ప ఉపశమనం దక్కిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## నిరుద్యోగ యువతను నమ్మించి మోసగించడం లో వైకాపా టిడిపి దొందూ దొందే. తులసి రెడ్డి.



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 25 నిరుద్యోగ యువతను నమ్మించి మోసగించడం లో వైకాపా టిడిపి కూటమి పార్టీలు దొందూ దొందే అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. మంగళవారం ప్రొద్దుటూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ పాలన లో రాష్ట్రంలో నిరుద్యోగ యువత నిర్వీర్యమయిందన్నారు.ప్రత్యేక హెూదా సాధించి ఉద్యోగాల విప్లవం తీసుకొస్తామని చెప్పి చేతులు పైకెత్తడం జరిగింది.ఖాళీగా వున్న 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు భర్తీ చేస్తామని చెప్పి చేయలేదు.ప్రతి ఏటా జనవరి 1 వ తేదీన జాబ్ క్యాలెండరు విడుదల చేస్తామని నమ్మించి మోసగించడం జరిగింది.నిరుద్యోగ భృతి ఇవ్వలేదు.ప్రైవేట్ రంగం లో ఉద్యోగాలు కల్పించ లేదు.స్వయం ఉపాధి పథకాలకు స్వస్తి పలికింది.యువ శక్తిని నిర్వీర్యం చేసింది. అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లుంది టిడిపి కూటమి పాలన.తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీ కే 10 నెలలు దాటినా దిక్కు లేదు.నిరుద్యోగ భృతి క్రింద నెలకు రూ 3 వేలు ఇస్తామని సూపర్ సిక్స్ హామీల లో చేర్చి 10 నెలలు దాటినా పైసా ఇవ్వలేదు.2025 - 26 బడ్జెట్ లో కేటాయింపులు లేవు.

**కాంగ్రెస్ డిమాండ్లు.**

1.మెగా డీఎస్సీ కి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలి.

2.నిరుద్యోగ భృతి ని ఏప్రిల్ 1 వ తేదీ నుంచి అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ప్రొద్దుటూరు అసెంబ్లీకి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన షేక్ పూల నజీర్,పట్టణ మాజీ అధ్యక్షుడు జిలానీ బాషా,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఓబయ్య,జయరామ్ రెడ్డి,ఖాజా పీర్,అలీ, సమీర్,అమర్ నాథ్ రెడ్డి, నాగరాజు, ఉత్తన్న,రమణ,నాగరాజు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసిన ఆర్ఎంపీ వైద్యులు నాగేంద్ర




దొర్నిపాడు మార్చి 25 పల్లె వెలుగు నంద్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ వైద్యుల జిల్లా మహాసభకు దొర్నిపాడు మండల ఆర్,ఎం,పివైద్య లసంఘం అధ్యక్షుడు నాగేంద్ర జిల్లా వైద్యాధికారి వెంకటరమణను కలిసి పుష్పగుచ్ఛంఅందజేసినట్లు ఆయన తెలిపారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ప్రజలకు అందించాల్సిన సేవలను గురించి తెలియజేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ అదేవిధంగా రాష్ట్ర జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు రాధాకృష? , నాగేశ్వర్ రెడ్డితదితరులు హాజరైనట్లు ఆయనతెలిపారు వారు మాట్లాడుతూ సంఘంలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం కలిగి ఉండాలని అదేవిధంగా ప్రతి గ్రామీణ వైద్యులు మీ పరిధి మేరకు ప్రాథమిక వైద్యం ప్రజలకు అందించాలన్నారు సంఘం యొక్క నియమ నిబంధనలకు లోబడి పని చేయాలన్నారు కనీస విద్యార్హత లేని గ్రామీణ వైద్యులపైప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మండలాల కు చెందిన ఆర్ఎంపి వైద్యులు పాల్గొన్నారు

## పాస్టర్లకు గౌరవవేతం జి.ఒ. విడుదలపై తెలుగుదేశంపార్టీ క్రిష్టిటన్సెల్ హర్షం

కర్నూలు పల్లె వెలుగు....రాష్ట్రంలోని పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లించేందుకు సంభందించిన జి.ఓ.ను కూటమి ప్రభుత్వం విడుదల చేయడంపట్ల కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ క్రిష్టియన్సెల్ హర్షం వ్యక్తం చేసింది. ఈ రోజు రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్ మరియు క్రిష్టియన్సెల్ నాయకులు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం ఆవరణలో ప్లకార్డులు ద్వారా తమ హర్షాన్ని వ్యక్తం చేయడం జరిగినది. అనతరం వారు మీడియా, పత్రికా ప్రతినిధులతో మాట్లాడారు.

ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గౌరవ వేత్తనం 3 నెలలకు గాను 12.892 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందనీ వివరించారు. రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ. 5 వేల చొప్పున ఈ గౌరవవేతనం చెల్లించడం జరుగుతుంది. ప్రస్తుతం ప్రభుత్వం క్రిష్టియన్ మైనార్టీ సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి పనిచేస్తుందనీ, గత వై.సి.పి. ప్రభుత్వం హయాంలో క్రిష్టియన్నూ పూర్తిగా విస్మరించిందనీ ఈ సందరరేగా తెలియజేశారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి మైనార్టీశాఖా మాత్యులు,, యన్.యం.డి. ఫారూక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.వై. యన్. బాబురాజ మాట్లాడుతూ గత వై.సి.పి. ప్రభుత్వం ఎండమావుల ప్రభుత్వాన్ని కొనసాగించిందనీ, ఇచ్చిన వాగ్దానాలలో ఏ ఒక్కటి కూడా ఆచరణకు నోచుకోలేదనీ, వై.సి.పి. నేత జగన్రెడ్డి పాస్టర్లకు గౌరవవేతనం బటన్ నొక్కుతున్నట్లుగా నటిస్తూ, పాస్టర్ల నెత్తిన బండవేశారు తప్ప వారు పాస్టర్లకు చేసింది శూన్యమనీ వివరించారు. అయితే గౌ. నారా చంద్రబాబునాయుడు మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి పాస్టర్ల మనోభావాలను గౌరవిస్తూ, వారికి నిధులు విడుదల చేయడమేగాక గత మే నెల నుండి బకాయిలకు సరిపడే మొత్తాన్ని ఇచ్చారనీ, వై.సి.పి. కార్యకర్తలు చేసిన విశ ప్రచారానికి చెంపపెట్టులా సమాదానం ఇచ్చినట్లైందని అన్నారు. ఇది ఒక్క చంద్రబాబు వల్ల సాధ్యమైందనీ రుజువు చేశారు. ఇక రాష్ట్రంలో వై.పి.పి. పార్టీకి నూకలు చెల్లినట్లేననీ వారి దుకాణం మూసేసుకోవాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో క్రిష్టియన్సెల్ రాష్ట్ర కార్యదర్శి అదాము, పార్లమెంట్ అధ్యక్షులు నెహమియా, మరియు బి.ఎ.ప్రసాద్, యం. రాజు, విల్సన్బాబు,కె. వానాల సంజీవరాజు, ఆర్.పి. జయప్రకాష్, సుందర్రాజు, జోసఫ్, సి. హెచ్, విజయకుమార్, పి.ఆర్. రాజు, బి.కె. యువరాజుణ, జయ్యన్న, రమేష్ బాబు, మురళీమోహన్, జయానంద్, మొదలగు వారు పాల్గొన్నారు.



# ప్రైవేటు భూములేవీ 22ఏలో ఉండకూడదు







**పేదలకు న్యాయం చేయాలన్నదే సీఎంగారి తపన**
**22ఏ, ఫ్రీహోల్డ్ భూములపై ప్రత్యేక డ్రైవ్**
**జిల్లాల్లో ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కమిటీల ఏర్పాటు**
**భూ సమస్యలపైన కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి**
**రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి**
**అనగాని సత్యప్రసాద్**

అమరావతి పల్లె వెలుగు....రాష్ట్రంలో ప్రైవేటు భూములేవీ కూడా 22ఏలో ఉండకూడదనేదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు భూమి అనేది సెంటిమెంటుతో కూడుకున్న వ్యవహారమని, పేదలకైతే అది ఒక భరోసా, క్షేత్రస్థాయిలో ప్రజలు తమ భూములకు సంబంధించి వివాదాలు లేకుండా హాయిగా ఉండాలని చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భూ వివాదాల పరిష్కారానికి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.

సచివాలయంలో మంగళవారం ప్రారంభమైన 3వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు మేలు చేయాలనే ఒక ధృడసంకల్పంతో పనిచేస్తున్నారని, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల్లో మూడు సార్లు కలెక్టర్ల కానారేన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. సామన్యులకు, పేదలకు ఎటువంటి నష్టం కల్గకుండా క్షేత్రస్థాయిలో భూ సంబంధ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎప్పుడూ చెబుతుంటారని, క్షేత్రస్థాయిలో పేదలు తమ భూములకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ తొమ్మిది నెలల కాలంలో రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడంతో పాటు, ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టాన్ని, ఆర్ ఓ ఆర్ చట్టాలను తీసుకొచ్చామని తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్టాన్ని సవరించి అప్పీల్ అధికారాన్ని డీ ఆర్వో ల నుండి ఆర్డీవోలకు మార్చాం. దీంతో భూ యజమానులకు త్వరగా వారి అప్పీళ్లు పరిష్కారామవుతాయని తెలిపారు. ప్రైవేటు భూములు ఎట్టిపరిస్థితిలోనూ 22ఏ వివాదాల్లో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. చాలా మందికి తమ భూమి ఎందుకు 22ఏ వివాదంలో ఉందో కూడా తెలీదన్నారు. జిల్లా కలెక్టర్లు కూడా జిల్లాల్లో భూ వివాదాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో భూ వివాదాలకు సంబంధించి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, అర్జీలను అన్నిటిని పరిష్కరిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రూ.700 కోట్లు దుర్వినియోగం చేసి సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకుంటే ఇప్పుడు వాటిని తొలగిస్తున్నామన్నారు. రైతులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టాదారు పాసుపుస్తకాలను అత్యంత పారదర్శక విధానంతో అందిస్తున్నామన్నారు.

**ప్రత్యేక డ్రైవ్** రాష్ట్రంలో అన్ అబ్జెక్షనబుల్ ల్యాండ్స్ ఉన్న పేదలకు ఆ భూమిని క్రమబద్ధీకరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని, 22ఏ భూముల వివాదాల పరిష్కారంపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వీటి కోసం ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నామని, దీనికి జిల్లా కలెక్టర్లు సహకారం అందివ్వాలని కోరారు. గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే తప్పుల తడకగా సాగింది. రీ సర్వేపైన గ్రామ సభలు పెట్టాం. ఆ తర్వాత రెవెన్యూ సదస్సులు నిర్వహించాం. వీటితోపాటు పిజిఆర్ఎస్ లోనూ గ్రీవెన్స్ వస్తున్నాయి. వీటిల్లో 90 శాతం పరిష్కరించామని, వీటిని క్వాలీటీ డిస్పోజల్ చేయాలని ముఖ్యమంత్రి ఎప్పుడూ చెబుతుంటారు. కలెక్టర్లు ఆ దిశగా పని చేయాలన్నారు. రీ సర్వేను కూటమి ప్రభుత్వం చాలా పకడ్బందీగా చేస్తోంది. రోజుకు 20 ఎకరాల్లోనే చేస్తున్నాం. కొత్తగా పాసుపుస్తకం జారీ చేయడంతో పాటు, దానికి జియోట్యాగింగ్ చేస్తున్నామని తెలిపారు. జిల్లాల్లో పలు చోట్ల భూములు కోర్టు కేసుల్లో ఉన్నాయని, ఇలాంటి కేసులు కూడా త్వరితగతిన పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్లీడర్లతో సమావేశమై ఆ కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ప్రజలు తమ భూముల సమస్యలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారుల వద్దకు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించి న్యాయం చేయాలని, ఒకవేళ చేయలేకపోతే ఎందుకు చేయలేకపోతున్నామో చెప్పగలిగేలా ఒక స్పీకింగ్ నోట్ ఇచ్చే పరిస్థితికి చేరుకోవాలని కోరారు. ఎమ్మార్వో కార్యాలయాల్లో అధికారులు సిబ్బంది సిటిజన్ ఫ్రెండ్లీగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని, అయితే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఫ్రీ హోల్డ్ భూములు ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలన్నారు. వివాదాలుంటే పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదముంటుందన్నారు. దీనికోసం జిల్లాల్లో ప్రత్యేకించి ఒక రియల్ ఎస్టేట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా, రెవెన్యూ, మున్సిపాల్టీ, పంచాయతీ, పట్టణాభివృద్ధి సంస్థలు, బ్యాంకర్లు అందరూ ఈ కమిటీలో సభ్యులుగా ఉండేలా చూడాలన్నారు. ఈ కమిటీ ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి సమావేశమై ఆయా జిల్లాల్లో ప్రభుత్వ భూములకు సంబంధించి ఉన్న వివాదాలు పరిష్కరించాలని కోరారు.

# విధులకోసం అర్చకుల మధ్య ఘర్షణ

**-ప్రధాన అర్చకుడిపై మరో అర్చకుడి దాడి**
**న్యాయం చేయాలని కోరుతున్న ప్రధాన అర్చకుడు**



కొత్తపల్లి - పల్లె వెలుగు మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొలనుభారతి దేవి క్షేత్రంలో విధులకోసం ఆలయ అర్చకుల మధ్య ఘర్షణ జరిగిన ఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘర్షణలో ప్రధాన అర్చకుడి కుటుంబంపై మరో అర్చకుడి కుటుంబం కర్రలతో దాడి కందుదు గాయాలు చేశారు. వివరాల్లోకి వెలితే కొలనుభారతి క్షేత్రంలో వంశపారంపర్య ఆర్చకుడిగా శివపురం గ్రామానికి చెందిన శ్రీనివాస శర్మ విధులు నిర్వహిస్తున్నాడు. అదే క్షేత్రంలో దినసరి వేతనం కింద అదే గ్రామానికి చెందిన చక్రపాణి శర్మ పనిచేస్తున్నాడు. వీరి ఇరువురి మధ్య సోమవారం ఆలయ ఆవరణలో స్వల్ప వాగ్వివాదం జరిగింది. దీంతో చక్రపాణి శర్మ, ప్రధాన అర్చకుడైన శ్రీనివాస శర్మను తన ఇంటికి రావాలని అక్కడ పంచాయతీ పెట్టి సమస్య పరిష్కరించుకుందామని సోమవారం రాత్రి. పిలుపించుకున్నాడు. చక్రపాణి శర్మ ఇంటి వద్దకు శ్రీనివాసశర్మ తన భార్యతో కలసి వెల్లారు. అక్కడ మాట మాట పెరిగడంతో చక్రపాణి శర్మ. అతని భార్య. ప్రధాన అర్చకుడు శ్రీనివాస శర్మ, అతని భార్యపై కర్రలతో దాడిగి దిగారు. దీంతో శ్రీనివాస శర్మకు భుజం, చేతులపై కందుదు గాయాలు అయ్యాయని బాధిత అర్చకుడు వాపోతున్నాడు. చక్రపాణి శర్మను కొలనుభారతి క్షేత్రం నుంచి సస్పెండ్ చేసి తనకు న్యాయం చేయాలని శ్రీనివాస శర్మ డిమాండ్ చేశాడు. ఈ విషయమై పోలీసులను సంప్రదించామన్నారు. ఆలయ ఈఓ రామలింగారెడ్డికి కూడా వాట్సప్ ద్వారా మేసెజ్ చేశామని ఆయన స్పందించలేదన్నారు. కాగా ఆలయం అర్చకుల మధ్య కొన్ని నెలలుగా విధుల విషయంలో సమస్యలు తలెత్తుతున్న దేవాదాయశాఖ అధికాలు అటువైపు తొంగి చూడకపోవడం. శోచనీయం. జిల్లా దేవాదాయశాఖ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించకపోతే భక్తుల మనోభావాలు దెబ్బతినే పరిస్థితి నెలకొంటుందని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో ప్రవేశాల కోసం ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోండి

పాములపాడు మార్చి 25 పల్లె వెలుగు :-పాములపాడు లోని సేవా భారత వై ఆర్ డి ఎస్ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్లోని కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఇండియన్ ఆర్మీ మాజీ సైనికుడు %డి% ప్రముఖ సమాజ సేవకుడు ముడియాల.వెంకటరమణారెడ్డి కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ సమాజ సేవకుడు ఎం.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 352, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ(కేజీబీవి)లలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6,11 తరగతుల ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల(ఖాళీ సీట్ల కొరకు) మిడిల్ స్కూల్ పిల్లల బడి కోసం ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయనీ, సమగ్ర శిక్ష ఎస్పీడీ-బి.శ్రీనివాసులు(ఐఏఎస్) ఒక ప్రకటనలో తెలిపారన్నారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ మార్చి-22 నుండి ఏప్రిల్ -11 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

దరఖాస్తులు చేసుకోవడానికి ఎవరో అర్హులు అంటే ఆదివాసి, బడి మానుకోని పిల్లలు, (డ్రోపౌట్స్ (బడి మానేసిన వారు), ఎస్‌సి, ఎస్‌టిసి, బిసి, మైనారిటీ, బిఎడి. ఎడ్ బాలికలు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఆన్లైన్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్లు కోటా వర్తించవలసి ఉంటుందని తెలిపారు. మీ దరఖాస్తులు %ప్టిజాం://ఘజాన్ప్రఏజ.ఖజాఎటం.అఅ%/ లింక్ ద్వారా అప్లై చేసుకోవచ్చు అన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఉచిత విద్య బోధన, వసతి, భోజనము, మెనుతో పాటు సమగ్రంగా అందజేయబడుతుందన్నారు. మరిన్ని వివరాలకు సంబంధిత మండలాల విద్యాధికారులు (ఎంఈఓ)లను గాని, మీకు దగ్గరలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల(ఎస్ ఓ) స్పెషల్ ఆఫీసర్లను గాని సంప్రదించండి అన్నారు. లేదా రాష్ట్ర సమగ్ర శిక్ష కార్యాలయ నంబర్లకు 7075159996, 7075039990 సంప్రదించవచ్చని తెలిపారు.




# ఆంధ్రప్రదేశ్ లో కవులు కళాకారులను ప్రోత్సహించే వారేరి



**బిసి రాజారెడ్డి**
**కళలు అంతరించిపోతుండడం**
**బాధాకరం**
**అరుణ భారతి సాహితి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో**
**కళాకారులను ప్రోత్సహిస్తాం**

బనగానపల్లె మార్చి 25 పల్లె వెలుగు నేటి ఆధునిక ప్రపంచంలో కవులు కళాకారులకు ఆదరణ కరువైందని మన ఆంధ్రప్రదేశ్ లో కవులు, కళాకారులను ప్రోత్సహించిన్ అవసరం ఎంతైనా ఉందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు బిసి రాజారెడ్డి అన్నారు. ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటిలో మంగళవారం సాయంత్రం ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా శ్రీ నటరాజ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూచిపూడి నాట్య గురువు డాక్టర్ వంగిపురం నీరజాదేవి ఆధ్వర్యంలో యాగంటి ఉమామహేశ్వరుడికి నృత్య నీరాజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ.నేటి ఆధునిక యుగంలో కవులు, కళాకారులకు ఆదరణ కరువవుతుండటం బాధాకరమన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో కవులు, కళాకారులను ప్రోత్సహించేవారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రమైన తెలంగాణలో కవులు, కళాకారులను ఎంతో గౌరవిస్తూ వారికి తగిన ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. చాలామంది పాశ్చాత్య మోజులో పడి మన సంస్కృతి, సాంప్రదాయాలను మర్చిపోతున్నా రన్నారు. గతంలో ఎంతోమంది కూచిపూడి, భరతనాట్యం, కథాకళి తదితర నాట్య కళలను నేర్చుకునే వారని, ప్రస్తుతం వాటి వైపు దృష్టి సారించేవారే కరువయ్యారన్నారు. నాట్య కళను ఆదరించి కళాకారులకు తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే అరుణ భారతి సాహితి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో కవులు, కళాకారులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం కూచిపూడి నాట్య గురువు నీరజాదేవి గారికి బిసి రాజారెడ్డి మెమెంటోను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వర్ రెడ్డి, ఆలయ ఈవో చంద్రుడు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ విగ్రహం వద్ద సీసీ కెమెరా ఏర్పాటు



చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) మార్చి 25 : కుప్పం పట్టణంలోని నందమూరి తారక రామారావు విగ్రహం పరిరక్షణలో భాగంగా కుప్పం నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ జిమ్ దాము సీసీ కెమెరాలను వితరణ చేశారు. అనంతరం కుప్పం పట్టణ సీఐ శంకరయ్య, పోలీసు సిబ్బంది విగ్రహం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

## ఆరవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

కొత్తపల్లి: (నంది పత్రిక) స్థానిక కస్తూరాగాంధీ బాలికల పాఠశాలలో ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ధరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ క్రిపా?బాయి మంగళవారం తెలిపారు. రాష్ట్ర కేజీబీవీ ఎస్పీడీ ఆదేశాల మేరకు ఆరవ తరగతిలో 40 సీట్లు, ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో చేరేందుకు మొదటి సంవత్సరానికి 40 సీట్లు, ద్వితీయ సంవత్సరంలో 17 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే ఆన్లైన్ ధరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం అయిందని ఏప్రిల్ 11 వ తేది వరకు గడవు ఉందని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఆన్లైన్ సెంటర్లు, మీసేవ సెంటర్ల నందు ధరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. విద్యార్థులు తప్పనిసరిగా ఆన్లైన్ నందు ధరఖాస్తు చేసుకుంటేనే పరిగణలోకి తీసుకోబడుతున్నారని పేర్కొన్నారు.

## పోలీసు శాఖ సమస్యల పరిష్కార వేదిక కు 63 పిటిషన్లు



అనంతపురం మార్చి 25 పల్లె వెలుగు ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక కార్యక్రమ నికి వచ్చిన ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు జిల్లా ఎస్పీ జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. అనంతపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పిజిఆర్ సీ కార్యక్రమంలో 63 పిటిషన్లు వచ్చినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఎస్పీ స్వయంగా వారి సమస్యలను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించి, మరి సమస్యలను పరిష్కరించాలని పోలీసుల కు ఆదేశించారు.

## సమిష్టి కృషితో బాల్య వివాహాలను నిర్మూలిద్దాం బ్రహ్మానంద చారి



బనగానపల్లె మార్చి 25 పల్లె వెలుగు బనగానపల్లె మండలం పలుకూరు గ్రామం ప్రాథమిక పాఠశాల లో జె కె ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జేఎస్ఎన్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన బాలికల విద్య పై విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి బ్రహ్మానంద చారి మాట్లాడుతూ బాల్య వివాహల వల్ల కలుగు నష్టాలు బాలికల విద్య వల్ల కలిగే లాభాలు వయోజనులందరూ బాల్యవివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి చేయాలని వివరించారు. పాఠశాల హెచ్ఎం మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థులు చదివేలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు విద్యా విశిష్టతను వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు విశ్వ భారతి ఉపాధ్యాయుడు మధు కిషోర్ సురేష్ వెంకటేశ్వర్లు పుల్లయ్య మొదలగు వారు మాట్లాడారు అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా...



పల్లె వెలుగు వెలుగోడు : మండల పరిధిలోని వేల్పనూరు గ్రామంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన స్వగృహంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొంది ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి 58 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు 58 మందికి మంజూరైన 50 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు నియోజకవర్గంలో ఎవరికి ఆపద వచ్చిన అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 2014 బాయిలర్ బిల్లు పై పార్లమెంటులో మాట్లాడిన ఎం.పి నాగరాజు



కర్నూలు పల్లె వెలుగు.... 1923 బాయిలర్ బిల్లును రద్దు చేస్తూ దాని స్థానంలో 2024 బాయిలర్ బిల్లు ను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టింది.. ఈ సందర్భంగా బిల్లు పై జరిగిన చర్చలో కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు మాట్లాడారు... 2024 బాయిలర్ బిల్లు ప్రజల యొక్క భద్రత మరియు విలువైన వనరులను బాయిలర్స్ పేలుళ్ల ద్వారా సంభవించే విపత్తులను రక్షించడం కోసం నిర్దేశించబడిందన్నారు.. ఈ బిల్లు ద్వారా సులభతర వ్యాపారాన్ని పెంచే అవకాశం ఉందన్నారు... ఈ బిల్లు బాయిలర్లను ఉపయోగించే వారికి, ఎం.ఎస్.ఎం.ఈ తో సహా అందరికి ప్రయోజనం కలుగుతుందన్నారు...బాయిలర్ల భద్రత, బాయిలర్లను పని చేయించే వారి భద్రత ను దృష్టిలో ఉంచుకొని ప్రాణ, ఆస్తి నష్టం కలిగించే ఏడు నేరాలలో మూడు నేరాలను నేర రహితం చేయడం ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్య తరహ సంస్థలను పై నిర్వహణ భారం తగ్గిస్తుందన్నారు... కోర్టుల విధించే జరిమాన స్థానంలో కార్య నిర్వహణ జరిమానాలను ప్రవేశ పెట్టడం ద్వారా నియంత్రణ ప్రక్రియ వేగవంతం గా పెరిగి సమర్థవంతంగా ముందుకు సాగుతుందన్నారు... ఈ బిల్లు ద్వారా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర బాయిలర్స్ బోర్డు విధులు, అధికారాలను ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పొందుపరిచారన్నారు.. ప్రధాని నరేంద్ర మోదీ దేశ పారిశ్రామిక రంగం భద్రతకు తీసుకొచ్చిన 2024 బాయిలర్ బిల్లుకు తాము సంపూర?ంగా మద్దతు తెలుపుతున్నట్లు ఎం.పి నాగరాజు తెలిపారు.

# అంగన్వాడీలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమాలు

మహానంది, మార్చి 25 పల్లె వెలుగు- మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా పాఠశాల హెడ్మాస్టర్ శ్రీకాంత్ శర్మ,ఐసీడీఎస్ సూపర్వైజర్లు తోట కవిత,కోమల,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత మాట్లాడుతూ. ఈనెల 25 నుంచి 27వరకు మూడు రోజులపాటు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు విద్య, ఆరోగ్యం ప్రాముఖ్యత, అభివ ృద్ధికి తగిన బోధనా పద్ధతులు, అంగన్వాడీ కేంద్రాల్లో చేయాల్సిన కార్యక్రమాలపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.అప్పుడే పుట్టిన పిల్లలను మూడు సంవత్సరాల పిల్లలకు, నవచేతన కార్యక్రమం ద్వారా, తల్లులకు వారి పోషణ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు,ఆదార్ శీలా కార్యక్రమం ద్వారా, వారి సమగ్రత అభివ ృద్ధి కోసం, ఆట పాటలతో కూడిన విద్య, పోషణ బాల్య రంభ సంరక్షణ తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీనారాయణమ్మ,సావిత్రి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# బాట సుంకులమ్మ ఆలయంలో పూజలు



గుత్తి అనంతపురం జిల్లా( ఆధ్యాత్మిక వెలుగు ) మార్చ్ 25 పల్లె వెలుగు ఈ కాలంలో కూడా న్యాయం ధర్మంనాలుగు పాదాల మీద నడుస్తున్నాయి అంటే, అది కేవలం దేవుడు ఉన్నాడని నమ్మకం లేకపోతే స్వార్థం మోసం రాక్షసత్వం విలయతాండం చేసేవి అసలు విషయానికి వస్తే గుత్తి పట్టణ శివారులోని బాట సుంకులమ్మ అమ్మవారి దేవర మహోత్సవ పూజ భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ఓటమి నాయకులతో కలిసి టీ డీ పీ మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి, ఆశీర్వదించారు.

# భూ రీసర్వేకు రైతులు సహకరించాలి

### -డిప్యూటీ తాసిల్దార్ పెద్దన్న



కొత్తపల్లి- పల్లె వెలుగు: ప్రభుత్వం నిర్వహించే భూ రీసర్వేకు రైతులు సహకరించాలని డిప్యూటీ తహసీల్దార్ పెద్దన్న అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామ సచివాలయం వద్ద భూ రీసర్వేపై సర్పంచు మహమ్మ ఆధ్వర్యంలో గ్రామసభనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ రీసర్వే ప్రాజెక్టో భాగంగా నేటినుంచి రైతుల పొలాలకు చెందిన రీసర్వే ప్రారంభం అవుతుందన్నారు. నేటి నుంచి విలేజ్ బౌండరీలు, ప్రభుత్వ స్థలాలను గుర్తించి రీ సర్వే చేస్తామన్నారు. అదేవిధంగా ఏప్రిల్ 24 నుంచి రైతుల భూములను రీ సర్వే పనులు ప్రారంభం అవుతాయన్నారు. గ్రామానికి చెందిన 3125 ఎకరాలలో ఈ రీసర్వే పనులు జరగనున్నట్లు చెప్పారు. అనంతరం భూ రీసర్వే పై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, మండల సర్వేయర్ అనుపా, వీఆర్వో చంద్రశేఖర్, విలేజ్ సర్వేయర్ వేణు, రైతులు పాల్గొన్నారు.



# వేంకటేశ్వర కళ్యాణం కమనీయం.....రమణీయం...



చాగలమర్రి. మార్చి 25 .పల్లె వెలుగు ): నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం ముదురాళ్లపల్లె గ్రామంలో పూజారి కైవ వేంకటేశ్వర శాస్త్రి వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి నెల శ్రవణ నక్షత్రం సందర్భంగా ఆలయములో కల్యాణం అంగరంగ వైభవంగా కళ్యాణం జరుగుతుందని ఆలయ భక్తులు తెలిపారు.అనంతరం దేవాలయము చుట్టూ పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు.భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు పులి చిన్న ఓబుల్ రెడ్డి ధర్మపత్ని పద్మావతి , ఉభయదాతలు మైలారు శ్రీనివాసులు ధర్మపత్ని విజయలక్ష్మి , నందకిషోర్ , హరితాదేవి , మైలారు మురళీ ధర్మపత్ని చైతన్య లక్ష్మి , ధీరజ్ , ధనుష్ , జానపాటి సత్యేంద్ర ధర్మపత్ని లక్ష్మి , ఉదయసింహా , సాత్విక కుటుంబ సభ్యులు , గ్రామ భక్తులు , మహిళలు , పాల్గొన్నారు.

# ఈనెల 29న మండల సర్వసభ్య సమావేశం.



రుద్రవరం ప్రతినిధి మార్చి 25 పల్లె వెలుగు): ఈనెల 29వ తేదీన రుద్రవరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారంస్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ శనివారంఉదయం 10.30 నిమిషాలకు ఎంపీపీ మబ్బు బాలస్వామి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి జడ్పిటిసి, ఎంపీటీసీ లు, కో ఆప్షన్ నెంబర్, సర్పంచ లు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి వారి ప్రగతి నివేదికలతో సమావేశానికి సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

# విద్యార్థి చదువుతోపాటు నైతిక విలువలను నేర్చుకోవాలి







నంద్యాల ప్రతినిధి. మార్చి 25 . పల్లె వెలుగు ):నంద్యాల క్రాంతి నగర్ సందలి శాంతినికేతన్ సి.బి.ఎస్.ఈ విద్యాసంస్థల యందు మంగళవారం నాడు శాంతినికేతన్ స్పోర్ట్స్ మానియా 2025 కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా ఏఎస్పీ ఎన్ యుగంధర్ బాబు , శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సూర్యదేవర సుధాకర్ మరియు శాంతినికేతన్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ రమ్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి యుగంధర్ బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు మరియు సమాజం సహకారంతో కల్మషం లేని సమాజాన్ని స్థాపించాలని తెలియజేశారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు నైతిక విలువలను నేర్చుకోవాలన్నారు. ఏ విద్యార్థి కూడా సెలోన్ కు బానిసలు కాకూడదని తెలియజేశారు. అంతేకాకుండా క్రీడలు అనేవి విద్యార్థి మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని, శాంతినికేతన్ విద్యాసంస్థలు నిర్మించిన క్రీడా ప్రాంగణాన్ని వినియోగించుకొని క్రీడలను ప్రోత్సహించాలన్నారు. అపజయమే విజయానికి తొలిమెట్టుగా భావించి క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సూర్యదేవర సుధాకర్ మాట్లాడుతూ క్రీడలంటే భౌతికపరమైన ఆనందకరమైన వేదిక లాంటివి అని తెలియజేశారు. అలాంటి క్రీడలు ప్రతి విద్యార్థికి సంపూర్ణమైన సమగ్ర అభివ ృద్ధికి తోడ్పడతాయి అన్నారు. విద్యతోపాటు క్రీడలను ప్రోత్సహించడమే తమ విద్యాసంస్థల లక్ష్యం అని తెలియజేశారు. ఒక స్పోర్ట్స్ పర్సన్ జయాపజయాలను సాదరంగా ఆహ్వానించాలని, విజయానికి పొంగిపోకుండా అపజయాలకు క ృంగిపోకుండా స్థితప్రజ్ఞతను చాటాలని తెలియజేశారు. ఒకసారి అపజయానికి గురైతే నిరోత్సాహపడకుండా రెట్టించిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కష్టపడితే విజయం%% వరిస్తుందని, అలాంటి ఈ క్రీడలు మానసిక వికాసాన్ని పెంచడమే కాక ఒత్తిడిని జయించి ఆత్మహత్యలను నివారిస్తాయన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కడప స్టీల్ ప్లాంట్ ఉద్యమానికి యువతి యువకులు ముందుకు రావాలి....

### శిలాఫలకాలకే పరిమితమైన స్టీల్ ప్లాంట్..
### కడప స్టీల్ ప్లాంట్ పై చిత్తశుద్ధిలేని రాయలసీమ ముఖ్యమంత్రులు...
### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ( ఆర్ ఎస్ ఓ )

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 25 కడప ఉక్కు పరిశ్రమ శిలాఫలకాలకే పరిమితమై వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ ప్రాంతాన్ని అభివ ృద్ధి పరచడంలో అందరూ రాయలసీమ ముఖ్యమంత్రులు అయినప్పటికీ కడప స్టీల్ ప్లాంట్ పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇక్కడి ప్రాంత వాసులు ఓట్లు సీట్ల కోసమే వాడుకుంటున్నారు తప్ప అభివ ృద్ధి పరచడంలో ఏమాత్రం ముందంజలో లేరని చాలా స్పష్టంగా అర్థమవుతున్న విషయం విభజన హామీలలో భాగంగా కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత ప్రజానీకాన్ని కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తున్నారని ఎవరు ముఖ్యమంత్రి అయినా భూసేకరణ చేయడం శంకుస్థాపన చేయడం వదిలిపెట్టడం ఇటువంటి చిత్తశుద్ధి లేని ముఖ్యమంత్రులు రాయలసీమ ప్రాంతాన్ని పూర్తిగా మోసం చేస్తున్నారని ఇక్కడ ఉన్న సంస్థలను కూడా అమరావతి కి తరలిస్తు ఇక్కడి ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారని అభివ ృద్ధి చేస్తాం అన్న ప్రభుత్వాలు కడప స్టీల్ ప్లాంట్ ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారు ఇక్కడి ప్రజల పట్ల కానీ యువతి యువకుల పట్ల కానీ కరువు ప్రాంతమైన రాయలసీమ పట్ల గాని ఏ మాత్రం గౌరవం ఉన్నా కడప స్టీల్ ప్లాంట్ కి నిధులు కేటాయించి పూర్తి చేసి యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో యువతి యువకులు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టి స్టీల్ ప్లాంట్ పూర్తయ్యేంత వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ....



# మా ప్రిన్సిపల్ సార్ (వెంకటపతి )పై పెట్టిన పోలీస్ కేస్ ను కొట్టి వేయండి ఆయన నిర్దోషి : విద్యార్థినిలు



పుట్టపర్తి సత్యసాయి జిల్లా మార్చి 25 క్రైమ్ న్యూస్ పల్లె వెలుగు "మా ప్రిన్సిపాల్ సార్ మంచివాడు, మాకు తండ్రి లాంటి వాడు, ఎవరో గిట్టని వాళ్లు మా సార్ మీద దొంగ కేసు పెడితే మా సార్ ను జైల్లో పెట్టడం మంచిది పద్ధతి కాదు." ఇంకా అసలు విషయానికి వస్తే, పుట్టపర్తి పట్టణంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్ వి యల్ ఎన్ ఎస్ అమ ృతవల్లి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని తల్లిదండ్రుల తల్లిదండ్రులతో హాజరై ప్రిన్సిపాల్ వెంకటపతిపై పెట్టిన కేసును కొట్టివేయాలని , పుట్టపర్తి డి.ఎస్.పీ విజయ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రిన్సిపాల్ మాతో గాని విద్యార్థులతోగాని, ఎప్పుడు తప్పుగా ప్రవర్తించలేదని తెలిపారు.

# రహదారిని పరిశీలించిన ఆర్ బి : డి ఈ.



శిరివెళ్ల : మండల కేంద్రంలోని అమ్మవారి శాల సమీపంలో గల ప్రధాన రహదారిని ఆర్ %డ% బి డిఈ సుబ్బరాయుడు మంగళవారం పరిశీలించారు. రహదారి గుంతగా మారి రాకపోకలకు ఇబ్బందిగా తలెత్తడంతో గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ ద ృష్టికి సమస్యను తీసుకువెళ్లినట్లు టిడిపి నేతలు సుర రామ, ఉల్లి వెంకటసుబ్బయ్య, కేసీ కెనాల్ టీసీ మెంబర్ కొత్తపేట జక్రియా, తదితరులు తెలిపారు. వర్షాకాలంలో నిత్యం నీరు నిలిచి ఉండడం వల్ల వాహన రాకపోకల సమయంలో వర్షంనీరు మరియు బురద నీరు చిల్లడం అసౌకర్యంగా తలెత్తేది అని అన్నారు. గుంతగా మారిన ప్రధాన రహదారిని మరమ్మత్తులు చేసి వాహన రాకపోకలకు వర్షపు నీరు నిలబడకుండా గ్రామ ప్రజల మరియు ప్రయాణికులకు అసౌకర్యాన్ని నివారించేందుకు ఎమ్మెల్యే తగిన చర్యలు తీసుకోబోతున్నట్లు పేర్కొన్నారు.

# తుడా ప్లాట్స్ అమ్మకాలు వేగవంతం చేయండి.

### ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య



తిరుపతిచీఫ్ బ్యూరో మార్చి 26 పల్లె వెలుగు తిరుపతి నగరంలోని అన్నమయ్య కూడలి వద్ద నిర్మిస్తున్న తుడా టవర్స్ అమ్మకాలు వేగవంతం చేయాలని ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తుడా ప్లాట్స్ అమ్మకాలు తదితర అంశాలపై మంగళవారం తుడా కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడా టవర్స్ కు వేలం పాట నిర్వహించగా విశేష స్పందన లభించిందని అన్నారు. టవర్స్ నిర్మాణ పనుల్లో ఆలస్యం అవుతోందని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అందరూ పాల్గొని టవర్స్ అమ్మకాలు వేగవంతం చేయాలని అన్నారు. రానున్న ఫిబ్రవరి లోపు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఈ క ృష్ణారెడ్డి ఈఈ రవీంద్ర మరియు అధికారులు పాల్గొన్నారు.

# పన్ను చెల్లింపు పై 50 శాతం వడ్డీ మినహాయింపు

### కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 26పల్లె వెలుగు తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ఇంటిపన్నులు మరియు ఖాళీ జాగా పన్నులకు 50 శాతం వడ్డీ మినహాయింపు ఇస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీ.ఓ.నంబర్ 46 ప్రకారం తేది.25-03-2025న ఇప్పటివరకు ఉన్న బకాయిలు మార్చి 31 వ తేదీ లోపు ఒకేసారి చెల్లించిన యెడల ప్రస్తుతమున్న వడ్డీపై 50 శాతము రాయితీ ఇస్తున్నామని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని బకాయిదారులు వినియోగించుకొని తేది.31-03-2025 లోపు బకాయిలు చెల్లించి నగరాభివ ృద్ధికి తోడ్పడవలెనని కోరారు. సెలవు రోజుల్లో కూడా నగరపాలక సంస్థ నందు కౌంటర్లు పని చేస్తాయని, ప్రజలు బిల్లులు చెల్లించాలని తెలిపారు. ప్రజలు అందరూ సకాలంలో బిల్లులు చెల్లించి నగర అభివ ృద్ధికి సహకరించాలని కమిషనర్ ఆ ప్రకటనలో కోరారు.

# తొలగించిన వివో ఏ లను విధుల్లోకి తీసుకోవాలి

### సిఐటియు ధర్నా



బనగానపల్లె మార్చి 25పల్లె వెలుగు ఒక పార్టీ కి సంబంధించిన అభ్యర్థులని భావించి అన్యాయంగా విధుల నుంచి తొలగించిన గ్రామ ఐక్య సంఘ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలంటూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో బనగానపల్లె డి ఆర్ డి ఏ వెలుగు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ వెలుగు ఏపిఎం అద్దాకుల శ్రీనివాసులు వివో ఏ లకు ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారము సరైన జీతాలు చెల్లించకుండా వారిని నానాక ఇబ్బందులకు గురి చేస్తూ తనకు డబ్బులు ముట్ట చెప్పిన వారికి జీతాలు చెల్లిస్తూ గ్రామ ఐక్య సంఘం అసిస్టెంట్ లను నానా దురాశలాడుతున్నారని వాపోయారు. ఏ పార్టీకి సంబంధం లేకపోయినా దురుద్దేశపూర్వకంగా ఒక పార్టీకి సంబంధించిన వారని వివో ఏ లను తొలగించడం అన్యాయమని వాపోయారు. అయితే ఈ ఆరోపణలపై ఏపీఎం మాట్లాడుతూ తన ఉద్దేశపూర్వకంగా ఎవరిని తొలగించలేదని ఐక్య సంఘంలోని ఎంఎంఎస్ లీడర్ల సూచనల మేరకే తొలగించినట్లు తెలిపారు. ఇందులో రాజకీయ దురుద్దేశం ఏది లేదని ఆయన అన్నారు.

# మార్గదర్శి - బంగారు కుటుంబం



## ఉగాది రోజున సీఎం చేతుల మీదుగా ప్రారంభం పేదరిక రహిత ఏపీ సాధనే లక్ష్యంగా పీ4 కార్యక్రమం సంపన్నవర్గాలు నిరుపేద కుటుంబాలకు చేయూతనిచ్చేలా రూపకల్పన

### ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ కర్నూలు నంది పత్రిక బ్యూరో...

**అమరావతి:** ఉగాది పండగ రోజున మార్గదర్శి–బంగారు కుటుంబం అనే వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తెలిపారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన స్వరా?ంధ్ర విజన్ 2047 విజన్ డాక్యుమెంటులో భాగంగా పీ4 కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందతరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జీరో పావర్టీ సాధనే లక్ష్యంగో పీ4 కార్యక్రమం రూపొందించామన్నారు. సమాజంలో ఉన్నతంగా ఉన్న 10 శాతం సంపన్న వర్గాలు సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేద కుటుంబాలను ఆదుకుని వారి అభ్యున్నతికొరకు స్వచ్ఛందంగా ముందుకొచ్చేవారి కొరకు రూపొందించిన కార్యక్రమమే మార్గదర్శి–బంగారు కుటుంబం అన్నారు. పేద కుటుంబాలను ఆదుకునే వారు మార్గదర్శిగా, ఆదుకోబడిన పేద కుటుంబాన్ని బంగారు కుటుంబంగా పరిగణించడమవుతుందన్నారు. ఇప్పటికే 1.28 కుటుంబాలను సర్వే చేసి అందులో పేదరికంలో ఉన్న 30 లక్షల కుటుంబాలను గుర్తించామని, వీటిలో ఆదుకోదగ్గ కుటుంబాలను 28 లక్షల కుటుంబాలను గ్రామసభల ద్వారా



గుర్తించామన్నారు. మార్గదర్శి–బంగారు కుటుంబం అనేది ప్రభుత్వ పథకం కాదని, ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమమని, ప్రజలకు ఈ విషయంలో అవగాహన కల్పించాలన్నారు. ఉగాది రోజున ఈ బ ృహత్తర వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమం విజయవంతమయ్యేలా జిల్లా కలెక్టర్లు సహకారం అందించాలని కోరారు.

**పీ4 స్వరా?ంధ్ర సొసైటీ**

బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చేవారి కొరకు పీ4 స్వరా?ంధ్ర సొసైటీ ఏర్పాటు చేసిన ఒక పోర్టల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో ఎవరైనా సరే లాగిన్ అయి వారు ఒక కుటుంబాన్ని ఎలా ఆదుకోవాలనుకుంటున్నారో ఎలా దత్తత తీసుకోదలచుకున్నారో అందులో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సొసైటీలను రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గం, సచివాలయ స్థాయిలో కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసిన గవర్నమెంట్ ప్లీడరు (ఏజిపి) కమతం బాలగుర్రెడ్డి



**ఆళ్లగడ్డ:** (యర్రగుంట్ల)బీ మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామానికి చెందిన ఆళ్లగడ్డ సీనియర్ మరియు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు ఏజీపీగా నియమితులైన కమతం బాల గుర్రెడ్డి మంగళవారం ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ భార్గవ రామ్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులను పూలమాలవేసి, పట్టు శాలువతో ఘనంగా సన్మానించి క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందతరేగా గవర్నమెంట్ ప్లీడరు కమతం బాల గుర్రెడ్డీ మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకంతో ఏజీపి గా నియమించినందుకు తాలూకా ప్రజలకు, నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి న్యాయ స్థాన పరిధిలోని పేద ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి కోర్టు పరిధిలో సలహాలు, సూచనలు ఉచితంగా ఇస్తానని ఈ సందతరేగా తెలియజేశారు. యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామానికి చెందిన కమతం బాలగుర్రెడ్డి 20 ఏళ్లుగా న్యాయవాది వ ృత్తిలో ఉంటూ కీర్తిశేషులు కమతం చిన్న గుర్రెడ్డి 1983 నుంచి భూమా కుటుంబానికి, పార్టీకి గ్రామ ప్రజలకు ఆయన చేసిన సేవలను మండల ప్రజలకు ప్రత్యేక స్థానం ఉందని తండ్రి బాటలోనే తనయులు నడుస్తున్నారని ఈ సందతరేగా గుర్తు చేసుకున్నారు. ఏజీపీగా కమతం బాల గుర్రెడ్డీ డ్డి నియామకం సందతరేగా న్యాయవాదులు, ప్రముఖులు అభిమానులు, గ్రామ ప్రజలు, ప్రముఖులు చరవాణి, ఆయన నివాసం వద్ద పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామపంచాయితీ వేలం పాటలు.

## డి ఎల్ పి ఓ రాంబాబు ఇ వో ఆర్ డి శ్రీనివాసులు.

**సిరివెళ్ల (పల్లె వెలుగు)** గ్రామ పంచాయితీ కి 2025–2026 సంవత్సరానికి సంబంధించిన దిన మార్కెట్, సంత మార్కెట్ ,జంతువు వధశాలకు సంబంధించిన వేలం పాటలు గ్రామపంచా యితీ కార్యాలయంలో మంగళవారం 25 వ తేదీన గ్రామ సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర, ఉప సర్పంచ్ ఇంతియాజ్ మహమ్మద్, గ్రామపంచాయితీ కార్యదర్శి అశ్విని కుమార్ ఆధ్వర్యంలో వేలం పాటలను నిర్వహించారు. 2025బి2026 సంవత్సరానికి డి ఎల్ పి ఓ రాంబా బు, ఈ ఓ ఆర్ డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేలం పాటలునిర్వహించగా దినసరి మార్కెట్ రూ 6.20వేలకూ ,వారం సంత మార్కెట్ వాయిదా పడగా, కళేబరం మార్కెట్ రూ1.33వేలకూ పాటలు పాడినట్లు తెలిపారు. గత సంవత్సరం మార్కెట్ ఏడు లక్షల ఇరవై వేల రూపాయలు, వారం సంత ఎనిమిది లక్షల 65 వేలం రూపాయలు, కల్లేబరం కు 51 వేల రూపాయలు పాట ద్వారా రావడం జరిగింది అన్నారు. . ఈ కార్యక్రమంలో పాటదా రులు, సిబ్బంది ,అధికారులు తదితరులు పాల్గొన్నారు. వారం సంత మార్కెట్ వాయిదా. ఈనెల 25వ తేదీన మంగళవారం సిరివెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయం నందు వేలం పాటలు నిర్వహించగా సంత మార్కెట్ వేలంపాట నిర్వహించగా పాటదారులు ముందుకు రాకపోవడంతో వైజాగ్ వేయడం జరిగిందన్నారు. మరల ఈనెల 27వ తేదీన వేలం పాటలు నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి అశ్విని కుమార్ తెలిపారు.



# రెచ్చిపోతున్న గ్రావెల్ మట్టి మాఫియా..



## తోలుతాం ఆపండి చూద్దాం..

## అధికారులు హెచ్చరించిన ఆగని అక్రమ రవాణా.. ?

**నంద్యాల ప్రతినిధి మార్చి 25పల్లె వెలుగు –** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలకు అడ్డాగా మారిపోయింది. అడ్డూఅదుపూ లేకుండా తవ్వకాలు సాగుతున్నా పట్టించుకునే వారు లేకపోవడంతో మాఫియా మరింతగా రెచ్చిపోయి జగనన్న లే–అవుట్లే లక్ష్యంగా మట్టి/గ్రావెల్‌ను తరలించేస్తున్నారు. అంకిరెడ్డి చెరువు, సమీపంలోని వజ్రాల ఎర్ర వంక, వాగుల్లో అక్రమంగా గ్రావెల్, మోరుసు, ఎర్ర మట్టి, జెసిబి మిషన్ల ద్వారా తోటి, టాక్టర్ల ద్వారా అక్రమంగా రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు తెలిపారు. రాత్రిపూట దర్జాగా ఎటువంటి అనుమతులు లేకుండా, అక్రమంగా మట్టి తోలకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల రెవెన్యూ అధికారులు, అనుమతులు లేకుండా అక్రమంగా ఎవరైనా, జెసిబి మిషన్ల ద్వారా, తవ్వి రవాణా చేస్తే, వాటిని సీజ్ చేస్తాం అని చెప్పిన, మేం తోలుతం ఆపండి చూద్దాం, అనే రీతిలో వ్యవహరిస్తున్నట్లు, గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. నంద్యాల– గిద్దలూరు జాతీయ రహదారిపై, ట్రాక్టర్లు మట్టిలోడుతో అధిక వేగంతో వెళ్తున్నప్పుడు, ట్రాఫిక్కు అంతరాయం కలగడమే కాకుండా, ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు వాహనదారులు వాపోతున్నారు. గత మూడు నెలల క్రితం, మహానంది తహసిల్దార్ , ఎస్ ఐ, అనుమతులు లేకుండా, జెసిబి మిషన్లతో, ట్రాక్టర్లు , టిప్పర్లు ద్వారా, ఎవరైనా మట్టి తవ్వకాలు జరిపిన, రవాణా చేసిన, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, వాహనాలు సీజ్ చేస్తామని, హెచ్చరించిన, అడ్డు అదుపు లేకుండా,మట్టిని ఆక్రమంగా రవాణా చేస్తున్నారని తెలిపారు. ఎవరైనా స్థానికులు మట్టి రవాణాపై ప్రశ్నిస్తే అనుమతి ఉందంటూ, అదరగొడుతున్నారు. రాత్రి వేళల్లో టాక్టర్ల ద్వారా గ్రావెల్ మట్టి తరలింపుతో పల్లెలు ప్రశాంతత కోల్పోతున్నాయి. అడ్డుకట్ట వేసే శాఖ ఎవరిది ..? ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా పట్టించుకునే నాథుడే లేడా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయని, ప్రజలు గుసగుసలాడుతున్నారు. చూసేవారికి మట్టే అనిపిస్తుంది కానీ



అది దొంగిలించే వాడికి వేల, లక్షల రూపాయల ఆదాయం తెచ్చిపెడుతుందని, ఇంత తతంగం నడుస్తున్నా ఈ అక్రమ మట్టి రవాణా పై అసలు ఏ శాఖకు అడ్డుకట్ట వేసే అధికారం ఉందనే సందేహం కలుగుతుందని చర్చించుకుంటున్నారు. అధికారులు మానవ మనుగడను ద ృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకుంటారో లేదో తెలియాలి. ఇప్పటికైనా మండల రెవెన్యూ, పోలీస్ అధికారులు స్పందించి, ఎలాంటి అనుమతులు లేకుండా, మట్టి తవ్వకాలు జరిపిన, తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలు, రైతులు కోరుతున్నారు.



# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పోలీస్ బాస్ ఎంపికపై కసరత్తు




**పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 25** డీజీపీ ఎంపిక కోసం ఐదుగురు సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు కేంద్రానికి పంపింది ఏపీ ప్రభుత్వం..

సీనియర్ ఐపీఎస్ అధికారులైన మాదిరెడ్డి ప్రతాప్.. రాజేంద్ర నాథ్‌రెడ్డి.. హరీష్ కుమార్ గుప్తా.. కుమార్ విశ్వజిత్.. సుబ్రహ్మణ్యం పేర్లు కేంద్రానికి పంపించిన రాష్ట్ర సర్కార్.. అయితే, వీరిలో మూడు పేర్లు ఎంపిక చేసి తిరిగి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పంపనున్న కేంద్రం.. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఇంఛార్జ్ డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా కొనసాగుతున్న విషయం విదితమే.. డీజీపీ గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇంఛార్జ్‌ల నుంచి పూర్తిస్థాయి డీజీపీ నియామాకానికి మొగ్గు చూపిన రాష్ట్ర ప్రభుత్వం యూపీఎస్సీ ద్వారా డీజీపీని ఎంపిక చేసి రెండేళ్లపాటు కొనసాగించాలని భావిస్తున్నట్టుగా తెలుస్తోంది.. అయితే, అందులో మెరిట్ ఆధారంగా హరీష్ కుమార్ గుప్తా పేరు ఉంటుందని, మరో రెండేళ్లపాటు ఆయనకు పోలీస్ బాస్ అవకాశం లభిస్తుందనే ప్రచారం సాగుతోంది..

# 6 మంది మట్కా జూ దార్ల అరెస్ట్ : సీఐ వెంకటేశ్వర్లు



**గుత్తి అనంతపురం జిల్లా మార్చి 25 నంది (క్రైమ్ న్యూస్ )పల్లె వెలుగు** గుత్తి పట్టణంలో సోమవారం రాత్రి మట్క స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... కాడుతున్నారని తమకు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు చేశామన్నారు. ఆరుగురు మక్కా బీటర్లను అదుపులో తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ 37000 నగదు,ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలియజేశారు.

# కర్ణాటక గవర్నర్ పర్యటన సందర్భంగా భద్రత ఏర్పాట్ల పరిశీలన

## నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా



**శ్రీశైలం మార్చి 25 (పల్లె వెలుగు )**కరా?టక గవర్నర్ శ్రీ థావర్ చంద్ గెహ్లాట్ నంద్యాల జిల్లా శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శనం నిమిత్తం శ్రీశైలంలో పర్యటించనున్న సందతరేగా గవర్నర్ గారు పర్యటించే ప్రదేశాలను జిల్లా ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా %ఖూా% స్వయంగా సందర్శించి భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి మరియు స్పెషల్ పార్టీ పోలీసు బ ృందాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తగు సూచనలు చేశారు. అడిషనల్ ఎస్పీ చంద్రబాబు శ్రీశైలం సీఐ జి.ప్రసాదరావు తదితరులున్నారు





# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

**శ్రీశైలం మార్చి 25 పల్లె వెలుగు )**చైత్రమాసంలో పౌర?మి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున (ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం అనగా అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.



# ఆళ్లగడ్డ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా లక్ష తమలపాకులతో అర్చన..





**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 26 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ అభయాంజనేయస్వామి వారి దేవాలయంలో మంగళవారం లక్ష తమలపాకులతో అర్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు బాల నరసింహ శర్మ, ఆలయ ధర్మకర్త భూమరాజు వెంకట సుబ్బారావు, లక్ష్మీదేవి వారి కుటుంబ సభ్యులు మధు ఆధ్వర్యంలో మూలవిరాట్ విగ్రహానికి ఉదయం పంచామృత స్నానాలతో అభిషేకం, అష్టోత్తర పూజలను నిర్వహించారు. అనంతరం 108 మంది దంపతులచే విశేషంగా లక్ష తమలపాకులను స్వామివారికి సమర్పిస్తూ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు బాల నరసింహ శర్మ తేజ న్యూస్ తో మాట్లాడుతూ శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి ఆలయంలో ఫాల్గుణ మాసం సందర్భంగా శ్రీ స్వామి వారికి ఈరోజు విశేష పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. శ్రీ రామదూత అయిన ఆంజనేయ స్వామి వారి అనుగ్రహం వల్ల అన్ని గ్రహదోషాలు తొలగిపోయి సంపదలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని ప్రధాన అర్చకులు బాల నరసింహ శర్మ వివరించారు. పూజ అనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. లక్ష తమలపాకులు అర్చన సందర్భంగా హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు విశేష అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భరద్వాజ శర్మ, పూజా కైంకర్యంలో సహాయకులుగా శ్రీధర్, పరమేశ్వర రెడ్డి గురు ప్రసాద్, సుబ్బారావు, సాంబ తదితరులు పాల్గొన్నారు.రిపోర్టర్ పి. శ్రీధర్

**సెంటర్ :ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా లక్ష తమలపాకులతో అర్చన.. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ అభయాంజనేయస్వామి వారి దేవాలయంలో మంగళవారం లక్ష తమలపాకులతో అర్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు బాల నరసింహ శర్మ, ఆలయ ధర్మకర్త భూమరాజు వెంకట సుబ్బారావు, లక్ష్మీదేవి వారి కుటుంబ సభ్యులు మధు ఆధ్వర్యంలో మూలవిరాట్ విగ్రహానికి ఉదయం పంచామృత స్నానాలతో అభిషేకం, అష్టోత్తర పూజలను నిర్వహించారు. అనంతరం 108 మంది దంపతులచే విశేషంగా లక్ష తమలపాకులను స్వామివారికి సమర్పిస్తూ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు బాల నరసింహ శర్మ తేజ న్యూస్ తో మాట్లాడుతూ శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి ఆలయంలో ఫాల్గుణ మాసం సందర్భంగా శ్రీ స్వామి వారికి ఈరోజు విశేష పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. శ్రీ రామదూత అయిన ఆంజనేయ స్వామి వారి అనుగ్రహం వల అన్ని గ్రహదోషాలు తొలగిపోయి సంపదలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని ప్రధాన అర్చకులు బాల నరసింహ శర్మ వివరించారు.

పూజ అనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. లక్ష తమలపాకులు అర్చన సందర్భంగా హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు విశేష అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భరద్వాజ శర్మ, పూజా కైంకర్యంలో సహాయకులుగా శ్రీధర్, పరమేశ్వర రెడ్డి గురు ప్రసాద్, సుబ్బారావు, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ కింద 381,000 లక్షల చెక్కులను బాధితులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**మార్చి 26 పల్లె వెలుగు**

సీఎం సహాయక నిధి కింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సీఎం నారా చంద్రబాబునాయుడు

బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పంపిణీ చేశారు మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నియోజకవర్గంలోని దొర్నిపాడు మండలం దొర్నిపాడు గ్రామనికి చెందిన జేసిక కు రెండు లక్షల రూపాయలు ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన వెంకట సుబ్రహ్మణ్యం కు 60.000 వేల రూపాయలుఉయ్యాలవాడ మండలం కాకరవాడ గ్రామానికి చెందిన బి హుస్సేన్ బి కి 35000 వేల రూపాయలురుద్రవరం మండలం డి కొటాల గ్రామానికి చెందిన జి. చందన కు 26.000 వేల రూపాయలు

సిరివెళ్ల మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పి. కామేశ్వరికి 35000 వేల రూపాయలుఆళ్లగడ్డ మండలం గ్రామానికి చెందిన రామచంద్రుడు కు 25000 వేల రూపాయలుసీఎం రిలీఫ్ అండ్ టోటల్ అమౌంట్ 381000 వేల రూపాయలు తీసుకున్న భాధిత కుటుంబ సభ్యులు..సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు సీఎం నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు దొర్నిపాడు టిడిపి నాయకులు సిద్ధి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## రైతుల సమస్యలు తీర్చడానికి పొలం పిలుస్తుంది కార్యక్రమం





### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**పెంటపాడు: చీఫ్ బ్యూరో మార్చి 25, పల్లె వెలుగు.** రైతులు సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పెంటపాడు మండలం ఆకుతీగపాడు గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా వరి పొలాలు సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించడం, రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడటం, లాభసాటి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడం, తదితర అంశాలను వివరించడం జరుగుతుందని అన్నారు. అలాగే కోత దశకు వచ్చిన వరి పొలాలు 80 శాతం గింజలు గట్టిపడిన తరువాత కోత కోసి రెండు రోజులు పనలు ఆరబెట్టి 17 శాతం తేమ వచ్చినా తరువాత రైతు సేవా కేంద్రాలకు రైతులు ధాన్యమును తీసుకురావాలని అన్నారు. పి ఎం డి ఎస్ నవధాన్యాలు సాగుకు సంబంధించి పచ్చి రొట్ట పైరు విత్తనాలును 10 కేజీలు ప్యాకెట్లు రూ.700/- లు చొప్పున రైతులకు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. రబీ సాగు కోత కోయక ముందు పచ్చి రొట్ట విత్తనాలను చిమ్మాలన్నారు. తద్వారా భూమి సారవంతంమై అభివృద్ధి చెంది కార్బన్ శాతం పెరిగి పంట దిగుబడి బాగా వస్తుంది అన్నారు. ఈ సందర్భంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డికి రైతులు పలు సమస్యలను వివరించారు. చిరిగిన గోనే సంచులు ఎక్కువగా వస్తున్నయని వాటి వల్ల ఇబ్బంది కలుగుతుందని అన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులు వద్ద నుండి వచ్చే సంచులకు నంబర్లు ఇవ్వడం జరుగుతుందని, వచ్చిన సంచులకు నెంబర్లు ఇవ్వడం వలన వాటి స్థానంలో తిరిగి కొత్త సంచులను తీసుకోవటం జరుగుతుందని అన్నారు. పెంటపాడులో ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ముదునూరుపాడుగ్రామం వద్ద రైతులు కోసిన వరి పొలాలు ఎక్సెల్ పది రకం ధాన్యమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. సందర్భంగా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యమును అమ్ముకొని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని అన్ని రకముల ధాన్యమును కొనుగోలు చేయటం జరుగుతుందని రైతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఖతీబ్ కౌశల్ భానో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు పి.మురళీకృష?, ఏవో కె.పార్థసారథి, తహశీల్దార్ సీతారత్నం, ఎంపిడిఓ, ఎం ఎల్ ఓ రవి, గ్రామ సర్పంచ్ డి.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కె.వెంకట్రావు, నీటి సంఘం అధ్యక్షులు ఎం.సూర్యచంద్రరావు, బాబు, ధనరాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీ ఐ డౌన్....డౌన్...

### పోలీస్ జులుమ్ నశించాలి :టీడీపీ కార్యకర్తలు

**బుక్కరాయసముద్రం అనంతపురం జిల్లా మార్చ్ 25పల్లె వెలుగు** బుక్కరాయ పోలీస్ నందు స్థానిక సీఐ కరుణాకర్ టీడీపీ కార్యకర్తలపై చేయి చేసుకున్నాడని. ఒక సెటిల్మెంట్ విషయంలో అక్కడే ఉన్నటువంటి సుమారు 400 మంది టీడీపీకి సంబంధించిన వ్యక్తులు రోడ్డుపై,స్టేషన్ ఎదురుగా బైఠాయించి, సీఐ కరుణాకర్ ను సస్పెండ్ చేయాలని ధర్నాకు దిగారు. తప్పు లేకుండా చెయ్యి ఎలా చేసుకుంటారని ప్రశ్నించారు.



## ముఖ్యమంత్రి సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులు

**పుట్టపర్తి సత్యసాయి జిల్లా మార్చ్ 25 పల్లె వెలుగు** అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చం .ద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాంతిభద్రతల గురించి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతన్, జిల్లా ఎస్పీ వి రత్న మొదలైన వారు పాల్గొన్నారు.



## అమరావతి రాష్ట్ర సచివాలయంలో 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం.



**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 25, పల్లె వెలుగు** అమరావతి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగనున్న 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం మంగళవారం ఉదయం ప్రారంభమైంది. ఈసమావేశంలో రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్తా, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేభూమా దంపతులను కలిసిన న్యాయవాదులు





**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 26 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ సీనియర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు ప్రభుత్వ ప్లీజ్ ప్లీడర్ గా( ఏజీపీ ) గా నియమితులైన కమతం బాలగుర్రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే భూమా కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులను మర్యాదపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే నూతన ఏజీపీగా నియమితులైన కమతం బాలగుర్రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు శివరామిరెడ్డి పీపీ శివప్రసాద్, రమణయ్య,మల్లికార్జున్ రెడ్డి, షేక్ బాబా ఫక్రుద్దీన్ తేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాలలో డ్రైనేజీలు సిసి రోడ్లు పల్లెల్లో అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కె సాధ్యం,

### దళిత హరిజన వార్డులో రోడ్డు అభివృద్ధి మండల క్లస్టర్ ఇంచార్జి కాసిం వలి



**నందవరం పల్లె వెలుగు మార్చి 24** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలం మాచపురం గ్రామంలో యేసయ్య ఇంటి దగ్గర నుంచి ఆలూరు రాస్తా వరకు పనులు ప్రారంభించడం జరిగింది టీడీపీ మాజీ సర్పంచ్ ఖాసీంపల్లి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు ఎమ్మిగనూరు శాసనసభ్యులు బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు మాచపురం ఎస్సీ కాలిని యేసయ్య ఇంటి దగ్గర నుంచి హాలహరివి రాస్తా దాకా సిసి రోడ్డు డ్రైనేజీలు కోసం పదిలక్షల సాంక్షన్ అయినందుకు బి వి జయ నాగేశ్వర్ రెడ్డికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రుణపడి ఉంటామని వారు మాట్లాడారు

## బెట్టింగ్ వ్యసనానికి యువత .. విద్యార్థులు దూరంగా ఉండాలి

### డీఎస్పీ ప్రమోద్



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 26 పల్లె వెలుగు** ఐపీఎల్ ప్రారంభమైన నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్‌లకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ క్రికెట్ బెట్టింగులపై పూర్తి నిఘా ఉంచడం జరిగిందన్నారు. ముఖ్యంగా యువకులు, విద్యార్థులు బెట్టింగ్ వ్యసనానికి లోనై తమ జీవితాలు నాశనం చేసుకుంటు న్నారన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రపమత్తంగా ఉంటూ ఎప్పటి కప్పుడు పిల్లల కదలికలు గమనిస్తూ ఉండాలన్నారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు "చలివేంద్రాలు" కు సహకరించాలి

### డిఎస్పి ఉపేంద్ర కుమార్ కి వినతి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి** ఎమ్మిగనూరు తాలుకా జనసేన పార్టీ తాలుకా నాయకులు బి సి నాగరాజు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ గురువారం "గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్" పుట్టిన రోజును పురస్కరించుకుని పట్టణంలోని పలు ప్రాంతాల్లో జనసేన పార్టీ తరఫున "చలివేంద్రాలు" ఏర్పాటు చేస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎస్పీ ఉపేంద్ర కుమార్ ని, టౌన్ సీఐ శ్రీనివాసులు ని, పట్టణ మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి ని అలాగే పలువురు సామాజిక వేత్తలను, ప్రముఖ నాయకులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు, అదేవిధంగానే పవన్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని జనసైనికులు, కార్యకర్తలు, మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ పెద్ద ఎత్తున తరలి రావాలని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము



# వాహనంలో పశువులను తలుస్తున్న ముఠా అరెస్ట్



ములుగు ఎస్సై, సిహెచ్. వెంకటేశ్వరరావు

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 24 పల్లె వెలుగు**

ములుగు జిల్లా అధికారుల ఉత్తర్వుల మేరకు ఉదయం 5 గంటల సమయంలో డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద వాహన తనిఖీలు చేయుచుండగా టీఎస్ 25టి0759 నెంబర్ గల అశోక్ లేలాండ్ గూడ్స్ వెహికల్ లో 12 ఆవులు మరియు టీఎస్ 25 టీ9402 అశోక్ లేలాండ్ గూడ్స్ వెహికల్ తనిఖీ చేయగా 7 ఆవులు 7ఎద్దులు మొత్తం 14 పశువులు బంధించి ఉన్నాయి. వెహికల్స్ లో ఒక వెహికల్ లో ఇద్దరు ఒక డ్రైవర్,అట్టి పశువుల ఓనర్ ఉండగా రెండవ వెహికల్ లో ఒక డ్రైవర్ కమ్ ఓనర్ ఉండగా అట్టి ముగ్గురు వ్యక్తుల పైన మరియు రెండవ వాహనం లో ఉన్న పశువుల ఓనర్ మరియు మొదటి వెహిల్ ఓనర్ ల పైన కూడా మొత్తం 5 గురు వ్యక్తులపైన కేసు నమోదు చేసి అట్టి పశువులను గోశాలకు తరలించడం జరిగింది. పై వాహన తనిఖీలలో ములుగు ఎస్



హెచ్ ఓ. సిహెచ్ వెంకటేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ విధంగా ఎవరైనా పశువుల అక్రమ రవాణాకు పాల్పడినట్లైతే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించడం జరిగింది.

# మార్కెట్ బండి హమాలీలను కాపాడాలి.

### ఎఐసిటియు ఆధ్వర్యంలో మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శికి వినతి పత్రం అందజేత.

**కేసముద్రం, మార్చి 25పల్లె వెలుగు:** కేసముద్రం వ్యవసాయ జాతీయ మార్కెట్ లో పనిచేస్తున్న బండి హమాలీలను కాపాడాలని కోరుతూ మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ప్రత్యేక హెూదా కార్యదర్శి అమరలింగేశ్వర రావుకు ఎఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందరరేగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ వ్యాపారస్తులు రైతుల సరుకులను వేబ్రిడ్జ్ ద్వారా కొనుగోలు చేయడం మూలంగా బండి హమాలీలు నష్టపోతున్నారని, అలా కొనుగోలు చేసినా వారు మిల్లులకు, కంపెనీలకు బస్తాల తోలకం చేస్తున్న సరుకులకు సగం రూపాయలు బస్తా ఒక్కంటికి రూ.6-38పైసల చొప్పున మార్కెట్ పాలకమండలి, అధికారులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో వ్యవసాయ మార్కెట్ లోనే కొనుగోళ్లు జరపాలన్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రధానమంత్రి ఎక్సలెన్సీ అవార్డు పొందిన మార్కెట్ అని, వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన మార్కెట్ ఆదాయం నుండి కట్టాలన్నారు. లేనియెడల వీటి సాధన కొరకు దశలవారి పోరాటాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ వెంకన్న, ఆంగోత్ బిల్యా, సామ ప్రభాకర్ రెడ్డి, బానోత్ కిషన్, సామ శ్రీనివాస్ రెడ్డి, ఆంగోత్ లక్ష్మణ్, సింగిరెడ్డి కరా?కర్, సీతారాములు, ఏఐసిటియు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహన చారి, బండి హమాలీలకు మద్దతుగా హమాలి పెద్దమనుషులు వేల్పుల వెంకన్న, పయ్యావుల వెంకన్న, బానోతు ఈసు, పుల్లన్న, నామాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# ప్రాథమిక పాఠశాలలో (ఏఐ ) పాఠ్యాంశాలు



### తెలంగాణ సర్కార్ నిర్ణయం...

**హైదరాబాద్ (సెక్రటేరియట్) మార్చి 25 (న్యూస్ టుడే )**

విద్యారంగంలో తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతోంది. ఇప్పటికే అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టగా కొత్తగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయబోతోంది. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల పాఠ్యాంశాల్లో కృత్రిమ మేధస్సు ను చేర్చాలని విద్యా శాఖ నిర?యించుకుంది. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఈ పరిజ్ఞానం అమల్లోకి వస్తుంది

**ప్రాథమిక పాఠశాలల్లో ఏఐ పాఠ్యాంశాలు...**

**ఏయే క్లాసులు అంటే..** రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి రూపొందిస్తున్న కొత్త పాఠ్య ప్రణాళిక ప్రకారం మొదటి తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదివే విద్యార్థులు పాటు ఏ ఐ , డిజిటల్ రంగంలోని ప్రాథమిక అంశాలను నేర్చుకోనున్నారు. ప్రాథమిక స్థాయిలో పిల్లలకు ఆధునిక టెక్నాలజీపై అవగాహన కలిగించాలనే లక్ష్యంతో మొదటి, రెండో తరగతి విద్యార్థులకు కంప్యూటర్ విద్యను పరిచయం చేయనున్నారు. అలాగే.. నాలుగు, ఐదో తరగతి విద్యార్థులకు ఏ ఐ ప్రాథమిక అంశాలను బోధించనున్నారు.

**పైలట్ ప్రాజెక్టుగా 20 జిల్లాల ఎంపిక** ప్రస్తుతం ప్రయోగాత్మకంగా 20 జిల్లాల్లోని ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ( ఏ ఐ ) పాఠ్యాంశాన్ని ప్రవేశపెట్టాలని నిర?యించారు. కరీంనగర్, వికారాబాద్, కామారెడ్డి, జోగులాంబ గద్వాల్, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, జనగామ, మంచిర్యాల, జగిత్యాల, వరంగల్, హనుమకొండ, సిద్దిపేట, నిర్మల్, సంగారెడ్డి, ములుగు, మెదక్, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను ఎంపిక చేశారు. వీటిలోని 100 ప్రాథమిక పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధించనున్నారు.

**అన్ని ప్రాథమిక పాఠశాలలో ఏఐ పాఠ్యాంశాలు : విద్యాశాఖ కసరత్తుజి** ఈ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయడానికి ఆయా జిల్లాల కలెక్టర్లకు విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగిత రాణా దిశా నిర్దేశం చేశారు. ఎంపిక చేసిన 100 ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ల కోసం ఏప్రిల్ 3, 4 తేదీల్లో హైదరాబాద్ లోని ఎం సి ఆర్. హెచ్ ఆర్ డి ఇనిస్టిట్యూట్ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఏప్రిల్ 21, 22 తేదీల్లో తమ తమ పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏ ఐ ) ద్వారా పాఠాలు బోధించనున్నారు. అంతేకాకుండా ప్రాథమిక స్థాయిలో అక్షరాస్యత, గణిత నైపుణ్యాలను ( ఎఫ్ ఎల్ ఎన్ ) పెంచే దిశగా ( ఏఐ) ఆధారిత ఉపయోగాలను వినియోగించనున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 513 ప్రాథమిక పాఠశాలల్లో ఏ ఎక్స్ ఎల్ ( ఎఫ్ ఎల్ ఎన్ - ఏ ఐ ) ప్రోగ్రాం ను ప్రయోగాత్మకంగా ప్రారంభిస్తున్నారు. దీని ద్వారా విద్యార్థులకు వారి తరగతి ప్రకారం అభ్యాసం చేసుకునే అవకాశం లభిస్తుంది. తద్వారా వారి ప్రాథమిక అక్షరాస్యత, గణిత నైపుణ్యాలు మెరుగుపడే అవకాశముంది. ఇది ప్రాథమిక విద్యార్థులకు డిజిటల్ నేర్చుకునే భవిష్యత్తు టెక్నాలజీపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడుతుంది. ప్రభుత్వము అధునాతన టెక్నాలజీతో ముందుకు వెళ్లామని ఆలోచనతో ఉంది ప్రతి విద్యార్థికి టెక్నాలజీతో పాటు నైపుణ్యం నేర్పి భవిష్యత్ తరాలకు యువత మార్గ నిర్దేశంగా నిలవాలని ప్రపంచ దేశాలకు దీటుగా యువకులు అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం మంచి దృఢ సంకల్పంతో ముందుకు వెళు_ంది అని అన్నారు

# మత స్వేచ్చను ప్రశ్నిస్తున్న రాష్ట్ర పతి ఉత్తర్వు

### వలిగొండ విజయరాజు

**పల్లె వెలుగు జహీరాబాద్ :** దళితులు క్రైస్తవాన్ని స్వీకరిస్తే ఎస్సి రిజర్వేషన్ రద్దు చేయడాన్ని కుట్రగానే అర్థం చేసుకోవాలి, అగ్రకుల అణిచివేతకు గురైన దళితులను అక్కున చేర్చుకున్న వారు క్రైస్తవ మిషనరీలు. స్వాతంత్రానంతరం కూడా దళితుల పై వివక్ష కొనసాగుతుందని అందుకు నిదర్శనమే ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అని దళిత్ సాలిడారిటీ మూవ్ మెంట్ ( డి ఎస్ యం) వ్యవస్థాపక అధ్యక్షుడు వలిగొండ విజయరాజు అన్నారు. మంగళ వారం నాడు జహీరాబాద్ లో డి ఎస్ యం ముద్రించిన దళిత క్రైస్తవుల పై ఎందుకు ఈ వివక్ష అనే పుస్తకం పై చర్చ కార్యక్రమం నిర్వహించారు. డి ఎస్ యం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు హేమానంద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న విజయరాజు మాట్లాడుతూ మతం మారిన దళితులకు ఎస్సి రిజర్వేషన్ రద్దు చేసే రాష్ట్ర పతి ఉత్తర్వు దళిత క్రైస్తవుల పాలిట శాపంగా మారిందని ఆరోపించారు. కేవలం దళితులకు ఈ షరతు పెట్టింది ఆనాటి అగ్రకుల పాలకులు అని దానికి వ్యతిరేఖంగా దళితులు ఐక్యంగా ఉద్యమించాలి అని పిలుపు ఇచ్చారు. దళితుల మధ్య ఈ రాష్ట్రపతి ఉత్తర్వు విభజన తీసుకువచ్చి వైరుధ్యాలను కారణం అవుతుందని ఆరోపించారు. మనువాద మూకలు రాష్ట్ర పతి ఉత్తర్వును అడ్డుపెట్టుకొని దళితుల పై వివిధ రూపాలలో దాడులకు పాల్పడుతున్నారు అని తెలిపారు. దళిత్ సాలిడారిటీ మూవ్ మెంట్ మత విశ్వాసంతో సంబంధం లేకుండా ఎస్సి రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు. డి ఎస్ యం ప్రధాన కార్యదర్శి ఆర్.నర్సింహులు మాట్లాడుతూ డి ఎస్ యం లో కేవలం దళిత క్రైస్తవులే కాకుండా ఆని వర్గాల వారు ఉన్నారని అన్యాయం ఎవరికి జరిగిన మాట్లాడం జరుగుతుందని తెలిపారు. మతం తో సంబంధం లేకుండా దళితులు కలిసి మెలసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు జె. శ్రీకాంత్, జిల్లా కార్యదర్శిచిరంజీవి.ఉపాధ్యక్షుడు సి.మోహన్చింతల్ గట్టు శివరాజ్, వరాలు డాక్టర్ జాన్, రామచందర్,రత్నం ప్రకాష్ సంజీవ్,సునీల్, అశోక్, రమేష్, నర్సిములు ప్రభాకర్ మధు, పందరి, సురేష్ దాస్ .....తదితరులు పాల్గొన్నారు.




### కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సర్వ సభ్య సమావేశం ఆనంద్ బాగ్ 139 డివిజన్ పార్టీ కార్యాలయం

**మల్కాజ్గిరి పల్లె వెలుగు మార్చి 25** ఈ సమావేశంలో సవరించిన నూతన ఓటర్ లిస్ట్ ప్రకారం బూతు వారీగా ఓటర్ల ను గుర్తించే పని చేపట్టాలని పార్టీ సీనియర్ నాయకులు శ్రీ లక్ష్మీ కాంత్ రెడ్డి , కోరారు ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ స్థానిక కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు సహకారంతో డివిజన్ లో అభివృద్ధి సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అమలవుతున్నాయని ,పార్టీ కార్యకర్తలకి తను ఏ సమయంలో అయినా అందుబాటులో ఉంటానని, ఏవైనా పెండింగ్ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు .పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తకి తగిన గుర్తింపు లభిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బి బ్లాకు అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలుపరుస్తున్న వివిధ సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అండగా ఉండాలని కోరారు సీనియర్ నాయకులు బికే శ్రీనివాస్ , మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి స్థానిక కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని డివిజన్ కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, ,యాదగిరి , డివిజన్ అధ్యక్షులు ఉమేష్ సింగ్, సీనియర్ నాయకులు సత్యమూర్తి ,మాజీ కౌన్సిలర్ వెంకటేష్, బ్రహ్మయ్య. రాము, రామకృష?, నయీమ్, ములుగు శ్రీనివాస్, అరుణ్, రోజా, పద్మ, లక్ష్మీ కవిత, మోయిన్, వాజిద్, పసియుద్దీన్, లఖాన్, పోషాలు, సోమయ్య, వజీద్, బుచ్చిబాబు, హరికిషన్, బాబు సత్యనారాయణ సంపత్, నవీన్, కిషోర్ పాల్గొన్నారు.



## రైలులో యువతిపై జరిగిన దాష్టీకాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

### దుండగున్ని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎన్ హెచ్ ఆర్ సి గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రామ్మూర్తి



**సెక్రటేరియట్ (హైదారాబాద్): న్యూస్ టుడే : (మార్చి 25 )** మేడ్చల్ వైపు వెళ్లే ఎంఎంటీఎస్ మహిళల భోగిలో ఎక్కిన యువతిపై లైంగిక దాడికి యత్నించిన దుండగుడిని గుర్తించి కఠినంగా శిక్షించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైలులో ఒంటరిగా ఉన్న యువతిని చూసి గుర్తు తెలియని యువకుడు అసభ్యంగా ప్రవర్తిస్తూ బలవంతం చేసే ప్రయత్నంలో యువతి భయపడి కదులుతున్న రైలు నుంచి దూకి తీవ్ర గాయాల పాలయిందని, జి ఆర్ పి సిబ్బంది అక్కడ చేరుకొని బాధితురాలిని గాంధీ ఆసుపత్రిలో చేర్చగా అక్కడి నుండి యశోదాకు తరలించారని ఆయన తెలిపారు. బాధితురాలికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిందితుని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటన తెలంగాణ సమాజాన్ని కలచివేసిందని, రాజధానిలోనే ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు, రైల్వే యంత్రాంగాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా నిందితులపై కఠిన చర్యలు తీసుకున్నట్లయితే ఇలాంటి దారుణాలను ఆపవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అసెంబ్లీ సభలో మంత్రి సీతక్క

### విద్యాశాఖ పద్దుపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వ్యాఖ్యలపై సీతక్క ఫైర్ ...



**ములుగు జిల్లా ప్రతినిధి. మార్చి 25పల్లె వెలుగు** కేవలం ఎన్నికల కోసమే అల్పాహార స్కీమ్ ప్రారంభించారు ఎన్నికల షెడ్యూల్ కు మూడు రోజుల ముందు అల్పాహారా స్కీంను ప్రారంభించి రాజకీయ లబ్ధి పొందినందుకు ప్రయత్నించారు పిడికెడు పాఠశాలల్లో నే అల్పారా స్కీన్ లో ప్రారంభించారు ఒక రూపాయి కూడా చెల్లించలేదు మూడున్నర కోట్ల పెండింగ్ బిల్లులను మా ప్రభుత్వం వచ్చాక చెల్లించాం ఆత్మ స్తుతి పరనింద టిఆర్ఎస్ నైజం బిఆర్ఎస్ హయాంలో విద్యాశాఖ దుస్థితిని కేసీఆర్ మనవడే ప్రపంచానికి చెప్పాడు ముక్కు మూసుకుని గౌలిదొడ్డి పాఠశాలను సందర్శించి ఇలాంటి పాఠశాలలను చూడలేదని ఆవేదన వ్యక్తం చేశాడు పాఠశాలల సంఖ్యను పెంచామని గొప్పలు చెప్పుకుంటున్న టిఆర్ఎస్..పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదు

### వేసవి సెలవుల్లో పిల్లల బాధ్యత తల్లిదండ్రులు చూసుకోవాలి: రూరల్ సిఐ సర్వయ్య




**కేసముద్రం, మార్చి 25పల్లె వెలుగు:** రానున్న వేసవి సెలవుల్లో విద్యార్థులు, పిల్లలను తల్లిదండ్రులు కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని రూరల్ సిఐ సర్వయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వేసవికాలంలో పిల్లలకు సెలవుల వలన ఈతలకు వెళ్లి ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలని, ఎవరైనా చెరువులలో కరెంటు పెట్టి చేపలు పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడునని సిఐ తెలిపారు.

### సోలార్ ఫెన్సింగ్, డ్రోన్స్ ఉపయోగం, నేచురల్ ఫార్మింగ్ విధానాలపై అవగాహన.



**కేసముద్రం, మార్చి 25 పల్లె వెలుగు**కల్వల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ విద్యార్థినిలు మంగళవారం రైతులకు సోలార్ ఫెన్సింగ్, డ్రోన్స్ ఉపయోగం, నేచురల్ ఫార్మింగ్ విధానాలపై అవగాహన కల్పించారు. వాటిని ఉపయోగించి అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. రైతులకు పంటసాగు, జీవ ఎరువుల ఉపయోగం, అగ్గి తెగులు నివారణపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వాతి, సంజన, సల్మా, హిమ, ప్రియాంక, రైతులు ఆకుల సుధాకర్, చింతనూరి రమేష్, పెరటి వెంకట్రాం నర్సయ్య, గండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం.



**కేసముద్రం, మార్చి 25 పల్లె వెలుగు:**కల్వల గ్రామంలోని రెండవ వార్డులో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులను మంగళవారం గ్రామ నాయకులు ప్రారంభించారు. గ్రామ మాజీ సర్పంచ్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ క్రింద రూ.5 లక్షలతో 262 మీటర్ల నూతన సిసి రోడ్ నిర్మించనున్నట్లు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గండి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పెద్దగాని రవి, పులిగిల్ల గుట్టయ్య, గంట బాలకృష?రెడ్డి, కొట్టం అంజయ్య, తాడబోయిన శ్రీశైలం, పొడేటి దినేష్, ఓరుగంటి శ్రీనివాస్, బెస్త యాకమ్మ, కొమ్ము రమ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా వ్యవసాయ, రైతుల కమిషన్ సమీక్ష సమావేశం

**మొక్కజొన్న విత్తన పంట వైఫల్య సంఘటన మా దృష్టికి వచ్చినది. క్షేత్రస్థాయిలో మొక్కజొన్న ఆకులు, కంకులు యొక్క శాంపిల్స్ సేకరించి డిఎన్ఎ ఫింగర్ ప్రింట్ ల్యాబ్ లో టెస్టులు చేపిస్తున్నాము. తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి,**



ములుగు జిల్లా ప్రతినిధి: మార్చి 25 పల్లె వెలుగు

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివాసి గిరిజన వ్యవసాయ క్షేత్రాలలో మొక్కజోన్న విత్తన పంట వైఫల్యము పై తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి, మెంబెర్స్ రాములు నాయక్, రాం రెడ్డి, గంగాధర్, నరసింహ రెడ్డి, వెంకన్న యాదవ్ లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ నేటి వరకు ఇట్టి విషయంలో జరిగిన పురోగతిని వివరిస్తూ రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము మొక్కజొన్న విత్తన పంట వైఫల్య సంఘటన దృష్టికి వచ్చిన వెంటనే క్షేత్రస్థాయిలో మొక్కజొన్న ఆకులు, కంకులు యొక్క శాంపిల్స్ సేకరించి డిఎన్ఎ ఫింగర్ ప్రింట్ ల్యాబ్ హైదరాబాద్ కి పంపించడం జరిగిందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశానుసారము మార్చి 12, 13వ తేదీలలో సీడ్ సర్టిఫికేషన్ ఏజెన్సీకి సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వారి నివేదికను మంత్రి గారికి సమర్పించి యున్నారని, డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు దిలీప్ కుమార్ గారి అధ్యక్షతన క్షేత్రస్థాయిలో పర్యటించి మొక్కజొన్న ఉత్పాదకత ఎందుకు తగ్గిందనే కోణంలో విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించి ఉన్నారని, అదేవిధంగా జిల్లా కలెక్టర్ గారి సూచనలు ప్రకారము డిఏఓ, ఆర్డీవో లతో ఒక ప్రత్యేక కమిటీ వేసి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం అయినదని, ఈ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ విస్తీరా?ధికారి ద్వారా మొక్కజొన్న విత్తన పంట క్షేత్రాలను సందర్శించి 959 మంది రైతులు 2168 ఎకరాల విస్తీర?ంలో రైతులు నష్టపోయారని నివేదించి ఉన్నారు. తదుపరి రైతు ప్రతినిధులు మరియు కంపెనీ ప్రతినిధులు ఆర్గనైజర్ లతో ఆర్డీవో గారి ఆధ్వర్యంలో సమావేశము ఏర్పాటు చేసి కంపెనీ ప్రతినిధులు నష్టపరిహారం చెల్లించు విషయంలో ప్రాథమిక అంగీకారం దిశగా చర్యలు చేపట్టడం జరిగిందని, నష్ట పరిహారం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో విత్తన కంపెనీలు జమచేయుటకు తగిన ఆదేశాలు జారీచేయడం జరిగిందని, అదేవిధంగా ఆర్గరైజర్స్ రైతులకు అనధికారికంగా అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చిన విషయంలో మనీలెన్డింగ్ యాక్ట్ కింద వారిపై చర్యలు ప్రతిపాదించడం అయినదని, రైతుల ఆరోగ్య విషయంలో డిఎంహెచ్ఓ గారి ఆధ్వర్యంలో కమిటీ వేసి మొక్కజొన్న పంట వల్ల కలిగే ఆరోగ్య దుశ్ప్రభావాలను అంచనా వేసి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలియజేసినారు. ఇందులో భాగంగా రైతు ప్రతినిధులు మాట్లాడుతూ మొక్కజొన్న విత్తన పంట వైఫల్య నష్టపరిహారము చెల్లించాలని, అధిక వడ్డీ రుణాలను నిరోధించాలని రైతులను ఆర్గనైజర్స్ ఏవిధమైన ఇబ్బంది చేయకుండా చర్యలు తీసుకోవాలని కమిషన్ ను కోరి ఉన్నారు. ఈ సందరరేగా కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి గారు మాట్లాడుతూ అధికారులకు పలు స్వల్పకాలిక, దీరకాలిక పరిష్కార సూచనలు చేసి ఉన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతులు అధర్య పడవద్దని రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చినారు. ఈ సమావేశం లో ఐటి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, అడ్వైజర్లు దొంతి నరసింహ రెడ్డి, రామాంజనేయులు, సుచరిత, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్, హైదరాబాద్, ఆర్డీఓ వెంకటేష్, మెంబర్ సెక్రటరీ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, విత్తన ఉత్పత్తికి సంబంధించిన కంపెనీ రిప్రజెంటేటివ్స్, ఆర్గనైజర్లు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన

## మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు






మల్కాజ్గిరి పల్లె వెలుగు మార్చి 25: వినాయక నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గుడా సంతోషిమాత గుడి దగ్గర కాంగ్రెస్ నాయకుడు ధర్మేష్ యాదవ్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీ కే శ్రీనివాస్, పంజా శ్రీనివాస్ యాదవ్ బాలరాజు యాదవ్ నాగమయ్య ఆశ సంపత్ గౌడ్, సంపత్ యాదవ్ భాను ప్రకాష్ యాదవ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# యువతలో నైపుణ్యాల వెలికితీసే వేదిక యువ ఉత్సవ్

**-ఠాగూర్ హరీ సింగ్ (గిరిజన గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ ములుగు) ఏటూరునాగారం కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో ములుగు జిల్లా స్థాయి యువ ఉత్సవం**

**చింతల అన్వేష్ (ఎన్ వై కే డిప్యూటీ డైరెక్టర్**




ములుగు జిల్లా బ్యూరో : మార్చి 25పల్లె వెలుగు ములుగు జిల్లా పరిధి విద్యార్థులతో పాటుగా యువతలో ఉన్న వివిధ రకాలనైపుణ్యాలు వెలికితీసే వేదికగా నెహ్రూ యువకేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఉత్సవ్ నిలిచిందని తెలంగాణ గిరిజన గురుకులాల ములుగు రీజినల్ కోఆర్డినేటర్ ఠాగూర్ హరి సింగ్ ప్రశంసించారు. జిల్లా కేంద్రంలోని ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

కార్యక్రమ నిర్వాహకులైన నెహ్రూ యువకేంద్ర మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ, పంచప్రాణ్ అనే అంశాలతో ఏడు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. భారత ప్రభుత్వం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచే లక్ష్యంతో చేస్తున్న కృషిలో భాగంగా యువ ఉత్సవ్‌లో విద్యార్థులను భాగం చేస్తున్నట్లు వివరించారు.

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం చేపడుతున్న కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషకరం అని అన్నారు. యువ ఉత్సవ్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన సందరరేగా ములుగు రీజినల్ కోఆర్డినేటర్ ఠాగూర్ హరి సింగ్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యా సంబంధమైన అంశాలతో పాటుగా ఇతర అంశాల్లోనూ నైపుణ్యాలు కలిగి ఉండాలని సూచించారు. ఆయా నైపుణ్యాలను వెలికితీసే విధంగా నెహ్రూ యువకేంద్ర మై భారత్ యువ ఉత్సవ్ నిలిచిందని కొనియాడారు. ఏడు పోటీలలో పాల్గొన్న విజేతలకు అభినందనలు తెలిపారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని ప్రశంసించారు. యువతీ యువకులు ఇలాంటి అవకాశాలు ఉపయోగించుకోవాలని సూచించారు. , యువత చదువుతో పాటుగా పోటీ పరీక్షలు, వ్యక్తిత్వ వికాసం అంశాలపై సైతం దృష్టి పెట్టాలని కోరారు. విజేతలుగా నిలిచే విధంగా వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని ఆయన సూచించారు. శ్రీనివాస్ రెడ్డి డి సి ఓ గారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. విజేతలకు సర్టిఫికెట్ ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ఎఫ్ పి ఓ శ్రీధర్ ,సిడిపిఓ ప్రేమలత, కళాశాల ప్రిన్సిపల్ రేణుక, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ యూత్ క్లబ్ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు పునాది నుండే సంస్కృతి నేర్పాలి.

## విద్యార్థులు అంటే బానిసలు కాదు భావితరాలకు బాటలు






కేసముద్రం, మార్చి 25 పల్లె వెలుగు కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ చిల్డ్రన్స్ ఉమెన్స్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ చైర్మన్ ఎండి మోహినుద్దిన్ ఆదేశాల మేరకు యుపిఎస్ అమీనాపురం ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు పోషక ఆహారం, శుభ్రత పరిశుభ్రత పట్ల అవగాహనతో పాటు విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్, పెన్ను, పెన్సిల్, ఎరేజర్, రబ్బర్ ఎన్ హెచ్ ఆర్ సి అండ్ డబ్ల్యు ఈ వో కేసముద్రం మండల ప్రెసిడెంట్ సోమారపు శ్రీరాములు, జన్ను శ్రీనివాస్, కాసు సతీష్ టీం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ప్రెసిడెంట్ సెక్రటరీ కుమ్మరి సంపత్, విలాసారం త్రివిక్రమ్ కోశాధికారి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బెల్లంకొండ శ్రీనివాసరావు, మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ కొండపాక దేవి హాజరయ్యారు. విద్యార్థినీ విద్యార్థులకు శుభ్రత పరిశుభ్రతపై తిమ్మంపేట ఎంఎల్ హెచ్ పి డాక్టర్ ప్రత్యూష వివరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వారికి కేసముద్రం మండల ఎన్ హెచ్ ఆర్ సి అండ్ డబ్ల్యు ఈ ఓ సోమరపు శ్రీరాములును శాలువాతో సత్కరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో అమీనాపురం యుపిఎస్ ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, హన్మకొండ జిల్లా ప్రెసిడెంట్ వి. గోవర్ధన్, రాజేష్, జాయింట్ సెక్రెటరీ దొమ్మటి రవీందర్, మహిళా విభాగం దేవి తదితరులు పాల్గొన్నారు.




# హర్యానా కల్చరల్ ఈవెంట్ కార్యక్రమం నిర్వహణ




**పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రాజుపేట ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ కార్యక్రమం ఘనంగా జరిగింది**

మలుగు జిల్లా బ్యూరో : మార్చి 25పల్లె వెలుగు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు మంగపేట మండలం రాజుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు హర్యానా కల్చరల్ ఈవెంట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు హర్యానా సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వేషధారణ మరియు నృత్య ప్రదర్శనలను ఇవ్వడంవజరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ బానోత్ బాలాజీ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో ,ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ ఇన్చార్జి కొత్తపల్లి పోషన్న ,దాట్ల పద్మ,మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల చే హర్యానా వంటకాలు సంప్రదాయ వేశాధారణలతో నాట్య ప్రదర్శన చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడు తూ భారత ప్రధాన మంత్రి శ్రీమాన్ నరేంద్ర మోడీ గారు దేశం లోని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల మధ్య సంస్కృతి, సంప్రదాయాల అవగాహన మార్పిడి వంటి భిన్నత్వం లో ఏకత్వ భావన పెంపొందించే ఏకత భావాన్ని స్వర్గీయ దేశ ఉప ప్రధాని సర్దార్ వల్ల భాయ్ పటేల్ గారి జన్మదినం రోజు ఐన అక్టోబర్ 31,2015, కావున వారి 140వ జయంతి సందరరేగా ఈ కార్యక్రమం ను ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రాజుపేటలో ఏక్ భారత్,శ్రేష్ఠభారత్ హర్యానా సంస్కృతి సాంప్రదాయాలను వివిధ రకాల వేషాధారణలు, వివిధ రకాల నృత్యాలు, మరియు వివిధ రకాల వంటకాలతో ప్రదర్శన మరియు నాట్య ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులను ఉపాధ్యాయులను చిన్నారులు ఆకట్టుకోవడం జరిగింది. ఉపాధ్యాయులు కూడా ఈ సంస్కృతి సాంప్రదాయాల వేషధారణలో పాల్గొనడం జరిగింది .... ఇందులో భాగంగా అమ్మదర్య పాఠశాల కమిటీ చైర్మన్ గారు శ్రీమతి శ్రీ ఎర్రం సుమతి మేడం గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా అనే పథకాన్ని మన భారత ప్రధాని గౌరవనీయులైన శ్రీ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టారు.. ఒకటే భారతదేశం, ఉన్నతమైన భారతదేశం గా అందరూ ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగంగా పాలుపంచుకోవాలని వారు కోరారు,దేశం ఉన్నతమైన భారత దేశంగా అందరూ భారత దేశంలో ఉన్నటువంటి అభివృద్ధిలో భాగంగా పాలుపంచుకోవాలి... ఉపాధ్యాయులు కోరారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల స్టాఫ్ మెంబర్స్ దాట్ల పద్మ, చీపు రామారావు, అల్లం శ్రీనివాస్, భూక్యమహాదేవి, గుండారపు శ్రీనివాస్,బరిగల రాజయ్య, కొత్తపల్లి పోషన్న, అనుమ పావని, శివ నాగేంద్ర ప్రసాద్,వి రాజ్యలక్ష్మి,గడ్డం శ్రీనివాస్, కారం గణేష్, మద్దెల నాగమణి,, దూకుడు ప్రవీణ్ కుమార్, పాయం వీరనారాయణ,శనిగరపు జమున,, వజ్జా సుజాత,రాస మల్ల సురేందర్ పాల్గొన్నారు......

# డిజిటల్ అరెస్టుల కట్టడికి కేంద్రం చర్యలు తీసుకుంటోంది: బండి సంజయ్

డిజిటల్ అరెస్టుల పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారి ఆట కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు తీసుకున్న చర్యల్లో భాగంగా ఫిబ్రవరి 7.81 లక్షల సిమ్ కార్డులను, 83 వేల వాట్సాప్ ఖాతాలను నిలిపివేసినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లోక్‌సభలో వెల్లడించారు. నకిలీ పత్రాలతో సిమ్ కార్డులు పొంది డిజిటల్ మోసాలకు పాల్పడుతున్న వారి ఆగడాలను అరికట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని బండి సంజయ్ తెలిపారు. అంతేకాకుండా, 2,08,469 ఐఎమ్ఈఐలను కూడా ప్రభుత్వం నిలిపివేసిందని అన్నారు. ప్రతి ఫోన్‌కు కేటాయించే ప్రత్యేక సంఖ్య ఐఎమ్ఈఐ అని, డిజిటల్ అరెస్టుల కోసం వినియోగిస్తున్న 3,962 స్కైప్ ఐడీలను, 83,668 వాట్సాప్ ఖాతాలను భారత సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ గుర్తించి బ్లాక్ చేసిందని వివరించారు. 2021లో సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటైందని, దీని ద్వారా ఇప్పటివరకు 13.36 లక్షలకు పైగా ఫిర్యాదులు అందాయని, సుమారు రూ. 4,386 కోట్లు కాపాడగలిగామని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులే లక్ష్యంగా జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించామని బండి సంజయ్ తెలిపారు. డిజిటల్ నేరాలకు సంబంధించి ఫిర్యాదు చేయడానికి సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (%ట్ట్రజూం://ఏఏఏవతీఏతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ%) అందుబాటులో ఉందని, దీని ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారని, సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని అధికారులు చర్యలు చేపడతారని వివరించారు.

# బెట్టింగ్ యాప్‌ల వ్యవహారంపై స్పందించిన వీసీ సజ్జనార్

బెట్టింగ్ యాప్‌ల వ్యవహారంపై టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. బెట్టింగ్ యాప్‌ల బాధితులకు ఆయన ఒక విజ్ఞప్తి చేశారు. సమస్య ఏదైనా ఆత్మహత్య పరిష్కారం కాదని ఆయన అన్నారు. 'బలవన్మరణం వద్దు... బతికి సాధించడమే ముద్దు' అని బెట్టింగ్ యాప్‌ల బాధితులకు సూచించారు.

ఆన్‌లైన్ బెట్టింగ్ బాధితులు బలవన్మరణాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. "ఆలోచించండి.. మీరు క్షణికావేశంలో తీసుకునే నిర?యాల వల్ల మీ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంతటి క్షోభను అనుభవిస్తారో. సమస్య వచ్చినప్పుడు దాని నుంచి ఎలా బయటపడాలో అన్వేషించాలే తప్ప.. చనిపోవాలనే ఆలోచనే రాకూడదు" అని సూచించారు.

మనకు ఉన్నది ఒక్కటే జీవితమని, ఏం సాధించినా ఈ జీవితంలోనే అని పేర్కొన్నారు. జీవన ప్రయాణంలో ఒక్కసారి కిందపడితే సర్వం కోల్పోయినట్లుగా భావించవద్దని హితవు పలికారు. అమూల్యమైన జీవితాన్ని అర్ధాంతరంగా కాలదన్నుకోవద్దని విజ్ఞప్తి చేశారు. చీకటి వెలుగుల వలె నిత్యం కష్టసుఖాలు అందర్నీ వెంటాడుతూనే ఉంటాయని, కష్టకాలంలో బాధలను ఇతరులతో పంచుకోవాలని సూచించారు. తద్వారా పరిష్కార మార్గాలు వెతకాలని ఆయన అన్నారు. ఎంత కష్టం వచ్చినా ఎల్లకాలం ఉంటుందా? చనిపోయినంత మాత్రాన సమస్యలు టక్కున మాయమవుతాయా!? అని ప్రశ్నించారు.



printed and published by M.Mahesh babu on behalf of m/s mahesh publications # 13-30A, Nellveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com